www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
బుధవారం 23 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 322 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



అదిలాబాద్ జిల్లా జైనథ్ బేలా మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

- క్వింటాలు ధర 3371 క్వింటాలు ధరతో కొనుగోలు ప్రారంభం...
- ప్రతి ఎకరానికి 14 క్వింటాళ్ల కొనుగోలు అనుమతి

2 లో..

## ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

- రాష్ట్రపతిని నిర్దేశించే అధికారం సుప్రీంకులేదు
- తన వ్యాఖ్యలను సమర్థించుకున్న ఉపరాష్ట్రపతి



న్యూఢిల్లీ,ఏప్రిల్22( వెలుతురు): చట్టాలు చేయడం, సమస్యలు చర్చించడం ద్వారా పార్లమెంట్ మన ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన సంస్థ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. అన్నింటికీ పార్లమెంటును మించినది ఏదీ లేదని.. పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం 2 లో..

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

- మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు, • ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత, • సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు, • ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి



హైదరాబాద్,ఏప్రిల్22( వెలుతురు): తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 2 లో..

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

- మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

2 లో..

## ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలి



- నాలుగు మండలాల్లో 5,905 దరఖాస్తులు
- మే మొదటివారంలో మరో 28 మండలాల్లో భూభారతి పైలట్
- యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక
- ప్రతిసోమవారం బిల్లుల చెల్లింపు
- 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారి పర్యవేక్షణ
- ఎల్ ఆర్ ఎస్ గడువు పెంచబోం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 22: ప్రభుత్వ ఆలోచనలు , ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి , ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలుచేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు.

భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు 2 లో..

## సౌదీ పర్యటనకు భారత ప్రధాని మోడీ

- జెట్ ఫైటర్లతో ఘనంగా స్వాగతించిన సౌదీ



2 లో..

## సివిల్స్ తుది ఫలితాలు విడుదల

- ఫస్ట్ ర్యాంకు సాధించిన శక్తి దూబె
- పలుర్యాంకులతో ఎన్నికైన తెలుగుతేజాలు



2 లో..

## కాశ్మీర్ దాడి ఉగ్రవాదులను వదిలే ప్రసక్తి లేదు

- హోంమంత్రి అమిత్ షాకు మోడీ ఫోన్
- ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని, అమిత్ షా



న్యూఢిల్లీ,ఏప్రిల్22( వెలుతురు): జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్ర దాడిని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. సౌదీ పర్యటనలో ఉన్న ఆయన.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడారు. దాడి ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తగిన 2 లో..

## కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

- మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం
- అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం
- లగచర్ల బాధితులకున్యాయం చేయాలి
- లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం
- మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక



హైదరాబాద్,ఏప్రిల్22( వెలుతురు): కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ఆర్సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్ఆర్సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తున్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపివేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ-ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన 2 లో..

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం బలోపేతం

- ఇరు దేశాలు పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి
- రాజస్థాన్ పర్యటనలో యూఎస్ వైస్ వాన్స్ వెల్లడి



జయపుర, ఏప్రిల్22 (వెలుతురు): భారత్‌తో వాణిజ్య ఒప్పంద చర్చలకు రోడ్‌మ్యాప్ ఖరారైందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. మన బంధాన్ని బలోపేతం చేసుకోవడానికే మేం ఇక్కడకు వచ్చామని వాన్స్ స్పష్టం చేశారు. మీరు ఇలాగే చేయాలని అని పాఠాలు చెప్పడానికి మేం రాలేదని కూడా స్పష్టం చేశారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో 2 లో..

## హిందువులను హతమార్చడం యావత్ మానవాళిని కలవరపరిచింది....

*బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి*



హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 22: జమ్మూకశ్మీరులోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో ఉగ్రవాదులు 27 మంది హిందువులను హతమార్చడం యావత్ మానవాళిని కలవరపరిచిందని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. జమ్మూకశ్మీర్ లో 2 లో..

## ముగిసిన సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

- నేడు హైదరాబాద్‌కు తిరిగి రాక



హైదరాబాద్,ఏప్రిల్22( వెలుతురు): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి 2 లో..

## అంచనాలు పెంచి దోచేస్తున్నారు

- విశాఖలో అప్పనంగా భూములు కట్టబెట్టారు
- పిఎసి సమావేశంలో ప్రభుత్వంపై జగన్ ఫైర్



అమరావతి,ఏప్రిల్22( వెలుతురు): ప్రతిపనిలోనూ అంచనాలను పెంచి దోచేస్తున్నారని, కూటి ప్రభుత్వంపై వైకాపా అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు పార్టీ పొలిటికల్ అఫర్స్ కమిటీ ,పీఏసీ సమావేశంలో ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రోమన్ రాజుల కాలంలో గ్లాడియేటర్‌లను పెట్టి.. గ్యాలరీల్లో ప్రజలను పెట్టి, మనుషులను చంపుకునే పోటీలు పెట్టేవారు. వినోదం కింద రోజుకో దుర్మార్గమైన ఆటలు పెట్టి.. ప్రజలను అందులో మునిగేలా చేసేవారు. దీనివల్ల ప్రజలు తమ కష్టాలను, బాధలను వదిలేస్తారని అభిప్రాయం.. ఇప్పుడు మన పరిస్థితి అలానే ఉంది.. విశాఖలో 3వేల కోట్ల భూమిని ఊరుపేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు. లులూ గ్రూపునకు 1500-2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో 9 లో..

## హిందువులు లక్ష్యంగా ఉగ్రదాడి

- కర్నాటక టూరిస్టులపై పాశికంగా కాల్పులు
- వెళ్ళి మోడీకి చెప్పండని టెర్రరిస్టుల హెచ్చరిక



శ్రీనగర్, ఏప్రిల్22 ( వెలుతురు): జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో మంగళవారం ఉగ్రవాదులు టూరిస్టులను టార్గెట్ చేస్తూ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి 9 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా.. మూడు నెలలోపే ఆ బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం అని..రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టు-బడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం తాను మాట్లాడిన ప్రతి మాట.. అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది.. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంపై ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైంది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. పార్లమెంటే అన్నింటికీ సుప్రీం అని తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివాదంగా మారింది. నిర్ణీత గడువులోగా రాష్ట్రపతి సమ్మతి తెలపాలని తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా వక్ఫ్ చట్టం తదుపరి విచారణ వరకు వాయిదా వేసింది. ఈ నిర్ణయాలే అధికార పెద్దలకు కోపం పుట్టించింది. ఉప రాష్ట్రపతి దగ్గర నుంచి బీజేపీ నేతలంతా సుప్రీం ధర్మాసనంపై విరుచుకు పడుతున్నారు. సుప్రీంకోర్టే ఆదేశాలు ఇస్తే.. ఇక పార్లమెంట్ మూసేసుకోవడం బెటర్ అంటూ ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నేతల వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. సుప్రీంకోర్టును బీజేపీ నేతలు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు.

## అదిలాబాద్ జిల్లా జైనథ్ బేలా మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

**జైనథ్ బేలా వెలుతురు ఏప్రిల్ 22:**

అదిలాబాద్ జిల్లా జైనథ్ బేలా మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ క్వింటాలు ధర 3371 క్వింటాలు ధరతో కొనుగోలు ప్రారంభం... ప్రతి ఎకరానికి 14 క్వింటాళ్ల కొనుగోలు అనుమతి ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి జొన్నల కొనుగోలును వారు ప్రారంభించారు. రైతులు పండించిన పంటలకు మద్దతు కల్పిస్తు ప్రభుత్వాలు కొనుగోళ్లు చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ ద్వారా గత సీజన్లో 25 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోళ్లు చేశామన్నారు. జిల్లాలో పరిస్థితులను బట్టి జొన్నల కొనుగోళ్లపై పరిమితిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

**హైదరాబాద్,ఏప్రిల్22( వెలుతురు):**

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది..పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది..

## సివిల్స్ తుది ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ,ఏప్రిల్22( వెలుతురు):**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం వెయ్యికిపైగా ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీ కోసం గత ఏఢాది ఫిబ్రవరిలో యూపిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 16వ తేదీన ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన యూపిఎస్‌సి సెప్టెంబర్ 20 నుంచి 29 తేదీ వరకూ మెయిన్స్ నిర్వహించింది. మెయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారిగా పర్సనల్ ఇంటర్వ్యూలు అయ్యాయి. తుది ఫలితాను మంగళవారం విడుదల చేసింది. 1009 మంది ఇందులో ఎంపిక కాగా.. జనరల్ కేటగిరీలో 335, ఇడబ్ల్యూఎస్ 109, ఒబిసి 318, ఎస్సి కేటగిరీలో 160, ఎస్టి కేటగిరలో 87 మంది ఎంపికయ్యారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు తమ సత్తా చాటారు. దేశంలో ప్రతిష్టాత్మక సర్వీసులైన ఐఎఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సివిల్ సర్వీసులు సాధించాలని యువత కలలుకంటుంటారు. ప్రతీయేటా వేలాది మంది సివిల్స్ కోసం పోటీపడుతుంటారు. గత సంవత్సరం సివిల్స్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారికి యూపీఎస్సీ గుడ్ న్యూస్ అందించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ పరీక్షల తుది ఫలితాలను ప్రకటించింది. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్ , ఇండియన్ పోలీస్ సర్వీస్, వివిధ గ్రూప్ 'ఆ', గ్రూప్ 'ఇ' సెంట్రల్ సర్వీసెస్‌లకు నియామకాలకు మొత్తం 1,009 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఫలితాల్లో శక్తి దూబే ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఇ. సాయి శివాని 11, బన్నా వెంకటేశ్ 15, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి46, శ్రవణ్ కుమార్ రెడ్డి 62 , సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతన్ రెడ్డి 110, చెన్నం రెడ్డి శివగణేష్ రెడ్డి 119వ ర్యాంకులతో సత్తాచాటారు.

## సౌదీ పర్యటనకు భారత ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్22( వెలుతురు):**

ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది. ప్రధాని రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌ల నడుమ ఇటీ-వల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జెద్దాలో ల్యాండ్ అయ్యారు. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఈ రోజు, రేపు పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నానుని చెప్పారు. మోదీ ఆ దేశానికి వెళ్లడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇటీవల సౌదీతో మనబంధం బలోపేతం కావడంతో మోడీకి ఆదరణ పెరుగుతోంది.

# ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా కలెక్టర్లు పనిచేయాలి

మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు.

యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక

వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఆదిలాబాద్ , జగిత్యాల , నిజామాబాద్ వనపర్తి మంచిర్యాల గద్వాల మొత్తం 11 జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఆశించిన స్థాయిలో లేదని మంత్రి గారు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఎల్. ఆర్ .ఎస్. గడువు పెంచబోం ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు.

ఎల్. ఆర్ .ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈసమావేశంలో స్టాంప్స్ , రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్‌కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయేషన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు- చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటింగ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధింత ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ-సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

## కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ-, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు- కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు.రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.

## భారత్‌తో వాణిజ్య ఒప్పందం బలోపేతం

నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో అలా జరిగింది. తక్కువ వేతనాలకు కార్మికులను అందించే దేశంగా భారత్‌ను గత ప్రభుత్వాలు చూశాయి. విమర్శలు చేశాయి. మన రెండు దేశాలు శ్రామిక శక్తిని గౌరవించే భాగస్వాములని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వం ఇదే. మోదీకున్న ప్రజామోద రేటింగ్‌లు నాకు అసూయ కలిగించేలా ఉన్నాయి. ఇదే విషయాన్ని మోదీ వద్ద ప్రస్తావించాను. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌లు విధించిన తరుణంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న వాన్స్ వాణిజ్య ఒప్పందం దిశగా ప్రధాని మోదీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. వాణిజ్య చర్చలకు సంబంధించిన నిబంధనలను అమెరికా, భారత్ అధికారికంగా ఖరారు చేశాయి. ట్రంప్-మోదీ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా ఇది కీలక అడుగని నేను భావిస్తున్నాను. మన దేశాల మధ్య ఒప్పందానికి ఇది రోడ్‌మ్యాప్‌గా మారనుందని వాన్స్ అన్నారు. అమెరికాతో పాటు- భారత్ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటు-న్నారు. మన రెండు దేశాల భాగస్వామ్యం వృద్ధి చెందాలన్నదే ట్రంప్ ఆకాంక్ష. ఇక భారత శిల్పాకళా నైపుణ్యం నన్ను అబ్బురపరిచింది. భారత్.. చరిత్ర, సంప్రదాయాలతో సుసంపన్నమైంది. భవిష్యత్తు పట్ల భారత్ దార్శనికత మెచ్చుకోదగినది. అభివృద్ధి చెందేందుకు భారత్‌లో ఎన్నో అవకాశాలున్నాయి. అలాగే ఏదో సాధించాలనే తపన భారతీయుల్లో అధికం అని వాన్స్ కొనియాడారు. కాగా.. అమెరికాకు వివిధ దేశాల నుంచి వచ్చే దిగుమతులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పన్నుల మోత మోగించిన సంగతి తెలిసిందే. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చుని.. అయితే కనీసం 10శాతం సుంకం చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. భారత్ తమ ఉత్పత్తులపై 52 శాతంసుంకం విధిస్తున్నందున, తాము 26శాతం సుంకం విధిస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఆ తర్వాత ప్రతీకార సుంకాలను 90 రోజుల పాటు- వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరేందుకు తగిన సమయం లభిస్తుందని అప్పట్లో అభిప్రాయం వ్యక్తమైంది. అనుకున్నట్టుగానే ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతున్నాయి. వాన్స్ రాకతో ఇరు దేశాల మధ్య ఉన్న పొరపొచ్చాలు తొలగిపోనున్నాయని భావిస్తున్నారు.

## ముగిసిన సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

బృందం జపాన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు వచ్చాయి. ఇప్పటివరకు మొత్తం రూ.12,062 కోట్ల విలువైన పెట్టుబడులు, దాదాపు 30,500 ఉద్యోగాలు ఈ పర్యటన ద్వారా సాధ్యమయ్యాయి. మారుబెని కంపెనీ : హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ-లో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు మారుబెని కంపెనీతో ఒప్పందం కుదిరింది. ప్రారంభ పెట్టుబడి: ...1,000 కోట్లు, మొత్తం అంచనా పెట్టు-బడి: ...5,000 కోట్లు- ఉద్యోగాలు: 30,000. హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం. పెట్టు-బడి: ...10,500 కోట్లు. తోషిబా ట్రాన్స్ మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా : రుద్రారంలో విద్యుత్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఒప్పందం. పెట్టు-బడి: ...562 కోట్లు- జపాన్‌లో 500 ఉద్యోగ నియామకాలకు టామ్‌కామ్, టెర్న్, రాజ్ గ్రూప్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. జపాన్ పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. హైదరాబాద్ చేరుకున్న తర్వాత, నేరుగా సంగారెడ్డికి వెళ్లనున్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుమార్తె ఎంగేజ్‌మెంట్ కార్యక్రమంలో సీఎం హాజరుకానున్నారు.

## కాశ్మీర్ దాడి ఉగ్రవాదులను వదిలే ప్రసక్తి లేదు

చర్యలు తీసుకోవాలని సూచించిన ప్రధాని.. తక్షణమే ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షించాలని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు దుశ్చర్యకు పాల్పడ్డారు. అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చిన టూరిస్టులపై కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో ఇప్పటి వరకు భారీగా ప్రాణ నష్టం వాటిల్లింది. అలాగే, అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటనపై సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ఆరా తీశారు. దాడి గురించిన వివరాలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నుంచి అడిగి తెలుసుకున్నారు. సంఘటన స్థలాన్ని సందర్శించాల్సిందిగా అమిత్ షాకు ప్రధాని మోడీ ఆదేశించారు. ఘటనపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇక, ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ.. బైసరన్ లోయలోకి వెళ్లిన పర్యాటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని తెలిపారు. ఈ దాడికి పాల్పడిన వారిని ఎవరినీ కూడా వదిలి పెట్టమని హెచ్చరించారు. నిందితులను న్యాయస్థానం ముందు నిలబెడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ దాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాన మంత్రి సంతాపాన్ని వ్యక్తం చేశారు. బాధితులకు సాధ్యమైనంత త్వరగా సహాయం అందిస్తామని ప్రధాని మోడీ చెప్పుకొచ్చారు. జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి తర్వాత కేంద్రమంత్రి అమిత్ షా తన ఇంట్లో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ మీటింగ్ లో వర్చువల్ గా జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో పాటు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, పోలీసులు, పారామిలిటరీ భద్రతా సంస్థ, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సీనియర్ అధికారులు హాజరయ్యారు. బైసరన్ లోయలో జరిగిన ఉగ్ర దాడి గురించి కీలక అంశాలపై చర్చించారు. పర్యటకులపై దాడి తీవ్రంగా బాధించింది. ఇందులో పాల్గొన్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నేరస్థులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం. ఘటన గురించి ప్రధాని మోదీకి వివరించాను. సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించాను. అత్యవసర భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళు _న్నానని కేంద్ర హోంశాఖ మత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడిని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారు మానవ మృగాలని, ఘటనను ఖండించేందుకు మాటలు రావడం లేదంటూ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

## హిందువులను హతమార్చడం యావత్ మానవాళిని కలవరపరిచింది....

అమాయక టూరిస్టులను హతమార్చడం ద్వారా టెర్రరిస్టులు మరోసారి తమని తాము పిరికిపందలని నిరూపించుకున్నారు. కశ్మీరు ప్రకృతి అందాలను తిలకించేందుకు వెళ్లిన అమాయక పర్యాటకులు ఉగ్రవాద తూటాలకు బలికావడం నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. ఉగ్రవాద ముష్కరులు హిందువులనే టార్గెట్ చేసి హతమార్చడం ద్వారా వారి అజెండా ఎంటో, వారి ఉద్దేశమేంటో చెప్పకనే చెప్పారు. గతంలో ఔరంగజేబు వంటి పాలకులు, రజాకార్లు ఉద్దేశపూర్వకంగా హిందువులపై దాడి చేస్తే ఇపుడు టెర్రరిస్టులు హిందువులను ఎంపికచేసుకుని మరీ హతమారుస్తున్నారు. ఉగ్రవాదుల లక్షిత దాడులను ఎదుర్కొనేందుకు హిందువులంతా ఐక్యంగా ఉండాలి. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అవలంభించిన హిందూ వ్యతిరేక, ముస్లిం అనుకూల వైఖరి, అమలు చేసిన కశ్మీరుకు స్వతంత్రప్రతిపత్తి విధానం వల్లే అక్కడ ముస్లిం టెర్రరిజం వేళ్లూనుకుంది. ఆర్టికల్ 370 రద్దు ద్వారా మోదీ సర్కారు కశ్మీరులో ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు చేస్తున్న కృషికి యావత్ భారత దేశం పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అండగా నిలబడాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## మహిళా, శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ

పోషణ్ వేడుకలు, బలమైన దేశం కోసం
పోషణ్ పఖ్వాడా 2025 ముఖ్యాంశాలు







**వెలుతురు పిఐబీ ఢిల్లీ 22 ఏప్రిల్:**
పోషకాహార ప్రాధాన్యాన్నీ ప్రజా శ్రేయస్సునూ చాటేలా ఏప్రిల్ 8 నుంచి 25 వరకు ఉత్సాహంగా నిర్వహించిన పోషణ్ పఖ్వాడా- 2025 నగరాల నుంచి పల్లెల వరకు దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చింది. మాతా శిశు పోషణ, లబ్ధిదారులకు డిజిటల్‌గా సదుపాయాలను అందుబాటులోకి తేవడం, బాల్యంలో ఊబకాయాన్ని ఎదుర్కోవడంపై ఈ ఏడో ఎడిషన్‌లో ప్రధానంగా దృష్టి సారించారు. అంగన్ వాడీ కేంద్రాల నుంచి పాఠశాలల వరకు, ప్రభుత్వం నుంచి క్షేత్రస్థాయి వరకూ సమష్టి కార్యాచరణతో ఈ ఏడాది పఖ్వాడాను నిర్వహించారు. ఇది సాంకేతికత, సృజనాత్మకత, సంరక్షణ ద్వారా ముందుకు తీసుకెళ్లే జాతీయ కార్యక్రమంగా పోషకాహారాన్ని నిలిపింది. పోషణ్ పఖ్వాడా 2025కు జీవం పోసేలా దేశవ్యాప్తంగా నిర్వహించిన ఉత్సాహభరితమైన కార్యకలాపాలను చిత్రాల రూపంలో వీక్షిద్దాం.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

: మంత్రి కొండా సురేఖ




**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 22:**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ శ్రీమతి మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు. మంగళవారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో ఎర్త్ డే - స్టూడెంట్, యూత్ ఇన్ యాక్షన్ పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి సమస్త జీవరాశులకూ ఆధారమని పేర్కొన్నారు. పుడమి తల్లి మానవాళి జీవనానికి అవసరమై గాలి, నీరు, ఆహారం, ఉపాధి కల్పిస్తోందన్నారు. వాతావరణ మార్పులు వంటి ఇతరత్రా చర్యలతో ప్రకృతి వనరులు విధ్వంసానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధనాలు, గ్రీన్‌హౌస్ వాయువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని సూచించారు. అలాగే, సౌర-పవన విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధనాలను పెంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో భూమిని కాపాడుకునేందుకు సోలార్ ఎనర్జీ చాలా అవసరమని, సోలార్ ఎనర్జీని ప్రోత్సాహించేందుకు దేవాదాయ శాఖకు చెందిన భూముల వినియోగంపై చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి సురేఖ తెలిపారు. ప్రతి ఒక్కరూ సోలార్ ఎనర్జీని వినియోగించుకునే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాని ఆమె పిలుపునిచ్చారు.

## హైదరాబాద్ లో ఈ నెల 25,26 తేదీల్లో జరగనున్న భారత్ సమ్మిట్-2025

- ఈ సమ్మిట్ లో పాల్గొనున్న 100 దేశాలు-450 మంది ప్రతినిధులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 22:**
మరో అత్యంత ప్రాధాన్యమైన అంతర్జాతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం వేదిక కానుంది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న "భారత్ సమ్మిట్ 2025" కు 100 దేశాల నుండి 450 మందికి పైగా ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో సందేశం ఇచ్చారు."భారత్ సమ్మిట్ ద్వారా శాంతి, న్యాయం పట్ల భారతదేశ ఘన వారసత్వాన్ని ప్రపంచానికి చాటించబోతున్నాం. గ్లోబల్ జస్టిస్ అందించడంలో తెలంగాణ వేస్తున్న ప్రతిష్టాత్మకమైన అడుగుగా ఈ కార్యక్రమ నిర్వహణను భావిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులు, థింక్ ట్యాంక్లు, మార్పుకు నాయకత్వం వహిస్తున్న వ్యక్తులు ఒకే వేదికపైకి రానున్నారు. నిత్యం చైతన్యంతో తొణకిసలాడే హైదరాబాద్ మహానగరంలో 'భారత్ సమ్మిట్' ఒక గౌరవప్రద కార్యక్రమం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు,

# భూభారతి రైతులకు శ్రీరామరక్ష

- ప్రజల సూచనలతో అవసరమైతే భూభారతిలో మార్పులు
- రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి







**వెలుతురు హైదరాబాద్ / వలిగొండ ఏప్రిల్ 22:**
రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించి ప్రజల నుంచి వచ్చే సూచనలు సలహాలను పరిగణనలోకి తీసుకొని అవసరమైతే మార్పులు చేస్తామని, ఈ చట్టాన్ని భూయజమానులకు మరింత చేరువ చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజల మీద ఈ చట్టాన్నిబలవంతంగా రుద్దబోమని వారి సూచనల మేరకు ఆమోదయోగ్యంగా తీర్చిదిద్దుతామని అందుకే ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఈ చట్టం చేసేముందు రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఆ కమిటీ సూచనలను పరిగణన లోకి తీసుకొని రైతులకు శ్రీరామరక్షలా నిలిచే భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామని తెలిపారు. గతంలో నాలుగు గోడల మధ్య స్వార్థపూరితంగా తయారుచేసిన ధరణి చట్టానికి మూడేళ్లు గడిచినా నియమనిబంధనలు రూపొందించలేదు. నాడు దొరవారి నోటి నుంచి వచ్చే మాటలే నియమాలు, నిబంధనలుగా చలామణి అయ్యాయి. ఫలితంగా ప్రజలకు కష్టాలు తప్పలేదు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాల్లో తొలివిడత ప్రయోగాత్మకంగా అమలు చేసి అన్ని వివరాలు, దరఖాస్తులు సేకరిస్తాం. జూన్ 2 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించి , అర్హులైన వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను పట్టాలుగా అందజేస్తాం భూయజమానులకు న్యాయం జరిగేలా తహశీల్దార్ మొదలు కొని సిసిఎల్ఎ వరకు ఐదంచెల వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నాం. సిసిఎల్ఎ వద్ద కూడా న్యాయం జరగలేదని భావిస్తే ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చు. ఈమేరకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైనన్ని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తాం. అంతేకాకుండా మీ ఫిర్యాదులను అవసరమైతే ఇంటినుంచి అధికారులకు పంపేలా పోర్టల్‌లో అవకాశం ఉంది. ఫిర్యాదులపై రెవెన్యూ శాఖ కార్యదర్శికి, మంత్రిగా నాకు కనిపించేలా పోర్టల్‌ను రూపొందించాం. రాష్ట్రంలో వచ్చేనెల 10వ తేదీకల్లా రెవెన్యూ , గ్రామపరిపాలనాధికారులు మీకు పూర్తిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నాం. తప్పుచేసే అధికారులపై చర్యలకు వెనుకాడబోం. గతంలో రైతు బంధు కోసం గులాబీ రంగు కార్యకర్తలకు భూమి లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు. సక్రమంకాని అటువంటి అక్రమాలపై చర్యలు తప్పవు. రైతులకు మరిన్ని సేవలు అందేలా రెవెన్యూ వ్యవస్థ పనిచేయాలని ఏ పార్టీ కార్యకర్త అనే పక్షపాతం లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు చట్టం ఒక చుట్టంలా ఉపయోగపడేలా చూడాలని మంత్రి పొంగులేటి కోరారు.



# సురానా గ్రూప్ కంపెనీ వ్యవహారం లో మహేష్ బాబు కు ఈడి నోటీసులు

***ఈ నెల 27 న హాజరు కావాలని ఆదేశాలు***

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 22:**
టాలీవుడ్ ఇండస్ట్రీలో సూపర్ స్టార్ హీరో మహేష్ బాబుకి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్నోటీసులుజారీచేసింది. ఈనెల 27వ తేదీన హైదరాబాదులోని ఈడీ కార్యాలయం ఎదుట ఆయన హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చింది . అయితే హైదరాబాద్ చెందిన సాయి సూర్య డెవలపర్స్ తో పాటు సురానా గ్రూపు కంపెనీ వ్యవహారంలో ఈడి నోటీసులు జారీ చేసినట్లు పేర్కొంది,సాయి సూర్య డెవలపర్స్ కంపెనీ కోసం మహేష్ బాబు ప్రమోషన్ నిర్వహించాడు. ఇందు కొరకు 5.9 కోట్ల రూపాయల డబ్బుని మహేష్ బాబు,తీసుకున్నట్లు సమాచారం. ఇందులో కొంత నగదు రూపంలో తీసుకోగా మరి కొంత ఆర్టిజిఎస్ రూపంలో ట్రాన్స్ఫర్ అయింది. అయితే



ఈ డబ్బులకు సంబంధించిన లావాదేవీలు సాయి సూర్య డెవలపర్స్ సురానా కంపెనీలో ఈ డి సోదాలు నిర్వహించినప్పుడు బయట పడింది , సోదాలు దొరికిన పత్రాల ఆధారంగా మహేష్ బాబుకి ఈడి నోటీసులు ఇచ్చింది. సాయి సూర్య డెవలపర్స్, సురానా కంపెనీలు పెద్ద మొత్తంలో వెంచర్ల పేరుతో డబ్బులు వసూలు చేసి ప్రజలను మోసం చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీసులు గతంలోని సాయి సూర్య డెవలపర్స్ చైర్మన్ సతీష్ గుప్తను అరెస్ట్ చేశారు.

అదే మాదిరిగా సూరానా గ్రూపు పైన కూడా కేసు నమోదు చేశారు. సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈ డి విచారణ ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే ఈనెల 16వ తేదీన ఈడి రెండు రోజులపాటు సాయి సూర్య డెవలపర్స్ , సూరన గ్రూపు లో సోదాలు నిర్వహించిన సంగతి పాఠకులకు తెలిసిందే.

## గద్దర్ అవార్డుల వేడుకను ఘనంగా నిర్వహిస్తాం

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 22:**
గద్దర్ సినిమా అవార్డుల వేడుకను నభూతో నభవిష్యత్తు అన్నట్టు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు,గత 10 ఏళ్ళు సినీ పరిశ్రమ నిరాదరణకు గురైంది. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే సినీ పరిశ్రమకు ప్రోత్సాహం వచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ పుట్టడం మన అదృష్టం, దశాబ్దానికి ఒకరు అలాంటి మహానుభావులు పుడతారు. తెలంగాణ సంస్కృతి, గుండె చప్పుడును విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు గద్దర్ అని కొనియాడారు ,ఎల్వీ ప్రసాద్ సినీ ల్యాబ్ లో నిర్వహించిన గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సమావేశంకు



సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ చైర్మన్ ,సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు,

## సివిల్స్ లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు

- మంత్రి పొన్నం ప్రభాకర్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 22:**
సివిల్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించిన తెలంగాణ విద్యార్థులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. సివిల్స్ ఫలితాల్లో విజయం సాధించి లక్ష్యాన్ని చేరుకున్న వారు భవిష్యత్తులో అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల పక్షాన పని చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం సూచించారు. సివిల్స్ ప్రిలిమ్స్ పాస్ అయి మెయిన్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం రాజీవ్ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించి వారికి ప్రోత్సాహకాన్ని అందించిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్య వాదాలు తెలిపారు. సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారిని ప్రోత్సహించి వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడడం వల్లే తెలంగాణ రాష్ట్రం కు సివిల్స్ లో మంచి ఫలితాలు సాధించాయని మంత్రి ప్రభాకర్ పేర్కొన్నారు. భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్రం నుండి అత్యధిక సంఖ్యలో సివిల్స్ ర్యాంకులు సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి లతో పాటు రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు,

## హిరోషిమా లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని సందర్శించిన సిఎం

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 22:**
జపాన్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిరోషిమాలోని మహాత్మా గాంధీ విగ్రహాన్ని సందర్శించారు. భారత జాతిపిత, విశ్వ శాంతి దూత మహాత్ముడికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి శ్రీధర్ బాబు , అధికారులు ఉన్నారు.



## హిరో షిమా-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగిన చర్చలు

***పలు కీలక అంశాలపై చర్చలు జరిపాయి: సీఎం రేవంత్ రెడ్డి***

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 22:**
జాపాన్‌లోని హిరోషిమా స్థానిక ప్రభుత్వం (హిరోషిమా ప్రిఫెక్చర్ ) - తెలంగాణ రాష్ట్రాల మధ్య పలు రంగాల్లో భాగ స్వామ్యం, సహకారం దిశగా కీలక చర్చలు జరిగాయి. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం హిరోషి మా ప్రిఫెక్చర్ వైస్ గవర్నర్ మికా యొకోటా (మికా యోకోటా ) తో సమావేశమై పలు అంశాలను చర్చించింది. పర్యావరణ,సాంకేతికత, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి, చెత్త నిర్వహణ, మురుగునీటి శుద్ధి, పునరుత్పాదక శక్తి అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించారు. అలాగే పట్టణాభివృద్ధిలో



భాగంగా విపత్తు నిరోధక నిర్మాణాలు, భూగర్భ మెట్రో ఇంజ నీరింగ్, స్మార్ట్ సిటీ పరిష్కారాల్లో హిరోషిమా అనుస రిస్తున్న సాంకేతిక నైపుణ్యాన్ని హైదరాబాద్‌లో ఉపయో గించే అవకా శాలపై చర్చలు జరిగాయి. తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్, అధునాతన తయారీ కేంద్రాల ఏర్పాటుతో పాటు పారిశ్రామిక రంగంలో సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో "హిరోషిమా-తెలంగాణ ఆటోమోటివ్ , మొబిలిటీ కారిడార్" ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు. తెలంగాణలోని విశ్వవి ద్యాలయాలు మరియు హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య విద్య, విజ్ఞాన మార్పిడి, సంయుక్త పరిశోధనలకు సహకారం అందించేందుకు ప్రణా ళికలు రూపొందించాలని అభిప్రాయపడ్డారు. శాంతి ఉద్యాన వన అభివృద్ధి, బౌద్ధ వారసత్వ సంపద పరిరక్షణ, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమా లపై ఇరు రాష్ట్రాల మధ్య సహకారం పెంపొందించు కోవాలని నిర్ణయించారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హిరోషిమా ప్రభు త్వం అందించిన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలిపారు. శాంతి, స్థిరత్వం, సాంకేతిక పురోగతిలో హిరోషిమా సాధించిన విజ యాలను ప్రశంసించారు. శాంతి, సుస్థిరత కోసం ప్రపం చంతో సహకారానికి తెలంగాణ కట్టుబడి ఉంటుందని ఉద్ఘా టించారు. తెలంగాణ-హిరోషిమా మధ్య పలు రంగాల్లో సహ కారానికి విస్తృత అవకాశాలున్నాయని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్య క్రమంలో జపాన్ దేశ ప్రతినిధులు పాల్గొన్నారు,

## హిరోషిమా శాంతి స్మారక స్థూపం ను సందర్శించిన సీఎం రేవంత్



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 22:**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్‌లోని ప్రసిద్ధ హిరోషిమా శాంతి స్మారకాన్ని సందర్శించారు. 1945 రెండో ప్రపంచ యుద్ధంలో హిరోషిమాపై జరిగిన అణుబాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి పుష్పాంజలి ఘటించి, నివాళు లర్పించారు. నాటి అణుబాంబు విధ్వంసంలో నిలిచిన ఏకైక శిథిలం అటామిక్ బాంబ్ డోమ్‌ను కూడా సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు మంత్రి శ్రీధర్ బాబు , అధికారులు నివాళర్పించిన వారిలో ఉన్నారు.

## సంపాదకీయం..

# ఎన్నాళ్లీ ఉచిత భూ పందేరాలు !

రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న భూ పందేరాలు సామాన్యులకు సంకటంగా మారుతున్నాయి. పేరుకు పరిశ్రమల యాజమాన్యాలకు కట్టబెడుతున్నా..తదుపరి కాలంలో ఇవి వ్యాపారానికి మార్చుకుంటున్నారు. ప్రజాప్రయోజనాలు పక్కకు పోతున్న తీరును పట్టించుకోవడం లేదు. ఇటీవల హైదరాబాద్ కంచెగచ్చిబౌలి లో 400 ఎకరాల భూ వివాదం ఈ కోవలోనిదే. గతంలో ఈ భూమిని ఓ పారిశ్రామిక వేత్తకు అప్పగించారు. దానిని కోర్టు ద్వారా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. కానీ కాంగ్రెస్ ఇక్కడ చిత్తశద్ధి ప్రదర్శించకుండా మళ్లీ అమ్మకానికి సిద్దపడింది. ఈ క్రమంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో సమస్య తీవ్రత తెలిసింది. ప్రభుత్వాలు తమ అవసరాలు లేదా ఉచిత పథకాల కోసం ఇష్టారీతిన భూములను కట్టబెడుతున్నారు. ప్రపంచాలు తిరుగుతూ రండి పెట్టుబడి పెట్టండి..భూములు ఇస్తాం..విద్యుత్ ఇస్తాం..నీరు ఇస్తాం అని ప్రాచారాలు సాగిస్తున్నారు. విశాఖలో గత వైకాపా ప్రభుత్వం అనుసరించిన రీతినే తాజాగా టిడిపి ప్రభుత్వం అనుసరిస్తోంది. ఇప్పటికే రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల్లో కమర్షియల్ కార్యకాలా పాల కారణంగా 15 ఎకరాల వరకు వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే తాజాగా టిసిఎస్‌కు భూములు కట్టబెట్టడం, అదికూడా అత్యంత చౌకకు అందచేయడం వివాదంగా మారింది. దీనిని విపక్ష వైకాపా కూడా వ్యతిరేకించింది. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా పేరొందిన విశాఖ నగరంలోని రుషికొండ ప్రాంతంలో ఎకరం కేవలం 99 పైసల చొప్పున టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టిసిఎస్‌కు 21.16 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా అప్పగించడం దారుణం. 99 పైసలకు ఎకరా ఎలా అప్పగిస్తారన్నదే సమస్య. రుషికొండలో భూమి విలువ రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ రేట్ల ప్రకారం ఒక చదరపు గజం రూ.30 వేలు ప్రాతిపదికగా తీసుకున్నా ఒక ఎకరం సుమారు రూ.15 కోట్లు. అంటే, టిసిఎస్‌కు ఇచ్చిన 21.16 ఎకరాల భూమి సుమారు రూ.320 కోట్లకు మించి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం 2012లో జారీ చేసిన జిఒఎంఎస్ 571 ప్రకారం ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వరాదు. 2జి స్పెక్ట్రమ్ కేసులో, ఇతర కేసుల్లో ప్రభుత్వ భూముల వంటి ప్రకృతి వనరుల విషయంలో ప్రభుత్వం ప్రజల ట్రస్టీగా మాత్రమే వ్యవహరించాలని, ఆ భూములను ప్రజా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు మార్కెట్ ధర కన్నా తక్కువకు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చిన విషయం అందరికీ తెలిసిందే! కనుక రాష్ట్ర ప్రభుత్వ విధానాలనేగాక సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా టిడిపి కూటమి సర్కారు ఉల్లంఘించినట్లే. ఒక్క 2024 ఏడాదిలో టిసిఎస్ రూ.62,165 కోట్ల లాభం గడించగా అటువంటి కంపెనీకి 99 పైసల లీజుకు విలువైన ప్రభుత్వ భూమిని ముట్టజెప్పడం హాస్యాస్పదం. నిజానికి భూములను ప్రైవేట్ సంస్థలే కొనుగోలు చేయించేలా చూడాలి. 99 పైసలకు ఇవ్వడమన్నది ఎక్కడి విధానమో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. నయా ఉదారవాద విధానాల్లో ముఖ్యాంశమైన ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అమలుకు ఇది తాజా ఉదాహరణ. ఈ నిర్ణయం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమన్న మేధావుల విమర్శలు పట్టించుకోవడం లేదు. ఇంత చౌకగా ఊమిని కట్టబెట్టడం, అదీ టిసిఎస్ లాంటి సంస్థకు కట్టబెట్టడం అసవరమా అన్నది ఆలోచనచేయాలి. ఆ భూ పందేరాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయడం అవసరం. ఆ ప్రాంతంలో టిసిఎస్ కంపెనీ ఒక ఐటి పరిశ్రమను పెట్టి 12 వేల ఉద్యోగాలు కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతోంది కానీ గతంలో చాలా కంపెనీల యజమాన్యాలు పెట్టుబడులు పెడతామని, ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి చౌకగా ప్రభుత్వ భూములు తీసుకున్నారేతప్ప యువతకు ఉద్యోగాలు కల్పించలేదు. భూములు ప్రైవేటు కంపెనీల ఆధీనంలోనే ఉండడమేగాక వాటిని బ్యాంకుల్లో కుదువబెట్టి భారీగా రుణాలు తీసుకుని, ఆ తరవాత వాటినీ ఎగ్గొట్టిన ఉదంతాలెన్నో ఉన్నాయి. అనంతపురం లేపాక్షి మొదలు ఒంగోలు వాన్‌పిక్ శ్రీకాకుళం జిల్లా థర్మల్ కేంద్రాల వరకూ వేల ఎకరాల భూములు కార్పొరేట్ కంపెనీల కబంధ హస్తాల్లో చిక్కుకున్న విషయం చంద్రబాబుకు తెలియందికాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఇలాంటి పందేరాలు చూస్తూ ఉండడం సరికాదు. వందలు, వేల ఎకరాలను సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వ పెద్దలు ఒక్క సెంటు- జాగా కూడా పేదలకు ఇవ్వరు. పేదల ఇళ్లకు మాత్రం మీనమేషాలు లెక్కబెడతారు. పడావు భూముల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూల్చి అరెస్టు చేయమని, లాఠీలకు పని చెప్పమనీ పోలీసులను పురమాయిస్తారు. ప్రజల సొత్తును, ప్రకృతి సంపదను అధికారంలో వున్నవారు తమ అనుయాయులకు కట్టబెట్టే ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం దాదాపు గత నాలుగు దశాబ్దాలుగా అమలవుతోంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, వైఎస్ హయాంలో ఇలాంటి పందేరాలు సాగాయి. ఇప్పుడు చంద్రబాబు మరోమారు తన గారడీ ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సరకార్ తెలంగాణ కూడా ఫార్మాపేరుతో ఇలాగే వ్యవహరిస్తోంది. అలాగే గత కెసిఆర్ ప్రభుత్వం కూడా ఇదే పెదధోరణిని సాగించింది. ఇప్పుడేమో భూముల పందేరంపై నంగనాచిలా కొట్లాట చేస్తోంది. భూములను కట్టబెట్టడంలో అంతా ఒకే తాను ముక్కలన్నది ప్రజలు గ్రహించాలి. ఇకపోతే ఉమ్మడి ఎపిలో 2006 నుండి 2011 మధ్య 88,492 ఎకరాల భూమిని వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 1,027 వివిధ కంపెనీలకు కట్టబెట్టింది. తద్వారా రాష్ట్ర ఖజానా అక్షరాలా లక్ష కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయిందని కాగ్ తేల్చింది. ఈ విధానాలను దేశంలోకి తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ కాగా ప్రస్తుతం ఓడరేవుల మొదలు విమానాశ్రయాలను సైతం అదానీ, అంబానీలకు కట్టబెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ తీరు చూస్తూనే ఉన్నాం. గంగవరం పోర్టు కోసం పోరాటం చేసి భూములు అప్పగించిన వారు ఇప్పుడు నిరాశ్రయులయ్యారు. కానీ ఆ భూములను, పోర్టును ఆదానీ ఎగురేసుకు పోయారు. కారుచౌకగా భూములు అప్పగించడం, అనుచితమైన రాయితీలివ్వడం, చట్టాలను సడలించే విధానాలతో వచ్చే పెట్టుబడులు రాష్ట్రానికిగానీ, ప్రజలకుగానీ దీర్ఘకాలికమైన ప్రయోజనాలు కలిగించిన దాఖలాలు లేవు. టిసిఎస్ విశాఖలో 12 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నా ప్రస్తుతం అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇతర ఐటి కంపెనీలతో పాటు- ఉద్యోగుల సంఖ్య తగ్గించే దిశలో ఆ కంపెనీ కూడా ఉంది. ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం టిసిఎస్ విషయంలో తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి. రుషికొండలోని ప్రభుత్వ భూమిని మార్కెట్ ధరకు కేటాయించి, ఆదాయాన్ని రాబట్టుకోవాలి.

# వేసవిలో చల్లదనం..

## తాటి ముంజలు తిందాం ఆరోగ్యంగా ఉందాం.






**ఇనుగుర్తి /నెల్లికుదురు వెలుతురు ఏప్రిల్ 22:** చల్లగా రుచిగా ఉండే తాటి ముంజలు తినడానికి ప్రస్తుతం అనువుగా లేతగా ఉంటాయి. గ్రామీణ ప్రాంతాలలోని పల్లెలు,తండాలు,గూడాలలో తాటి చెట్లు ఉండడంతో ముంజలు విరివిగా లభిస్తాయి.పట్టణ శివారు లలో అక్కడక్కడ కనిపిస్తాయి.మండే ఎండలు మార్చి ప్రారంభం నుం చే కొనసాగుతూ అధికమయ్యాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగు తున్నా యి. రాబోయే రోజుల్లో మరింత పెరిగే ఛాన్స్ ఉంది.దీంతో అప్రమత్తంగా ఉండాలంటూ,ఎండ వేడి సమయంలో తిరగకూడదని, తప్పని పరిస్థితులలో రక్షణకు సంబంధించిన వాటిని వాడుతూ వెళ్లాలని వాతావరణ శాఖ కీలక సూచనలు చేసింది. చాలామంది ఇప్పటికే వేసవి ఫుడ్స్ తినడం స్టార్ట్ చేసిండ్లు. ఎండ వడదెబ్బలు తగలకుండా ఉండేందుకు శరీరానికి



చలవచేసే పదార్థాలు పండ్లు,పానీయాలపై దృష్టి సారించి ఆసక్తి చూపుతున్నారు. ఎండాకాలంలో చల్లదనంతో పాటు ఆరోగ్యానికి ప్రకృతి సహజ సిద్ధమైన అద్భుత ఫలాలు భూలోక కల్పవృక్షంగా భావించే తాటి ముంజలు.ఇవి కేవలం సమ్మర్ లోనే లభిస్తాయి. కాగా ఇవి తినడం వల్ల చల్లదనం తో పాటు,ఎంతో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిస్తాయని నిపుణులు సూచిస్తున్నారు.

**తాటి ముంజలలో లభించే పోషకాలు:-**

విటమిన్స్, ఐరన్, కాల్షియం, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం, థయామిన్,రోబో ఫ్లేవిస్, నియాసిస్, బీకాంప్లెక్స్ వంటి హెల్త్ ఉపయోగకారకాలు ఉన్నాయి.వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉండడం వలన వడదెబ్బ తగలకుండా శరీరాన్ని చల్లపరిచి డిహైడ్రేషన్ బారిన పడకుండా చేస్తాయి. ముంజలు రక్తపోటును అదుపులో ఉంచడం తో పాటు గుండెఆరోగ్యానికి సహాయపడతాయి. ఇవి నిత్యం తినడం వలన లివర్ కు సంబంధించిన సమస్యలు తగ్గుతాయి.చెడు కొలెస్ట్రాల్ పోయి మంచి కొలెస్ట్రాల్ వృద్ధి చెందుతుంది. తాటి ముంజలను తీసుకోవడం వలన గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ముఖ్యంగా మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా ఉండడానికి తాటి ముంజలు కీలక పాత్ర పోషిస్తాయి. ముంజలను గుజ్జుగా చేసి ముఖానికి రాసుకుంటే చెమటకాయలను తగ్గించడంతోపాటు చర్మాన్ని కూడా కాపాడుతుంది. అందుకే తాటి ముంజలను గ్రామీణ ప్రాంతాల వారే కాకుండా, పట్టణాల కు చెందిన ఆరోగ్యాభిలాషులందరూ ఎంతో ఇష్టంగా తింటారు.

(జర్నలిస్ట్ పంజాల వాసుదేవ)

# యువ ఓటర్లు లక్ష్యంగా బిజెపి కార్యాచరణ

- **జాతీయ భావాలతో ఆకట్టుకునేలా వ్యూహం**

**హైదరాబాద్,ఏప్రిల్22( వెలుతురు):**

బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి మార్చాక బిజెపిలో కొంత ఊపు తగ్గింది. తెలంగాణలో అధికారంలోకి వచ్చే ఛాన్స్ ఉన్నా కోల్పోయిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు బిజెపి మళ్లీ పుంజుకునేలా యత్నాలు చేస్తోంది. ఈ దశలో కొత్త అధ్యక్షుడు ఎవరన్న చర్చ సాగుతోంది. సమర్థత కన్నా కులాల కుంపట్లు బిజెపిలో అగ్గి రాజేస్తున్నాయి. బిసిలకే అంటూ కొత్త నినాదం బయలు దేరింది. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా ఇంకా కొనసాగుతున్నందన ఆయన అటు కేంద్రంలోనూ..ఇటు రాష్ట్రంలోనూ దృష్టి పెట్టాల్సి వస్తోంది. ఇదే క్రమంలో తెలంగాణలో పార్టీ పటిష్టతపైనా పెద్దలతో చర్చిస్తున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో ఓట్ల వేసేది ఎక్కువగా యువతేనని బీజేపీ భావిస్తోంది. సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ వ్యాప్తంగా ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్యనే ఎక్కువ. తెలంగాణలో మొత్తం 3కోట్ల 03లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి ఓటరు ఎన్‌రోలింగ్ జాబితాలో దాదాపు 4లక్షల మంది 18-19 సంవత్సరాల వయసు ఉన్న కొత్త ఓటర్లు చేరుతున్నారు. మొత్తం ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్య కోటికిపైనే ఉంటుందని, ప్రతీ ఎంపీ , అసెంబ్లి సెగ్మెంట్‌లో వీరి ఓట్లు గెలుపోటములను నిర్ణయిస్తాయని బీజేపీ అంచనా వేస్తోంది.అందుకే యువత ఓట్లను పొందాలంటే జాతీయవాద అంశాలపై వరుస కార్యక్రమాలను నిర్వహించాలని బీజేపీ అధిష్టానం రోడ్ మ్యాప్ ఇచ్చినట్లుగా తెలస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో చాపకింద నీరులా విస్తరించి అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. జాతీయవాద అంశాలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. జాతీయవాద అంశాలను ప్రజల్లో మరీముఖ్యంగా యువతరాన్ని ఆకట్టుకునేవిధంగా ప్రస్తావిస్తూనే స్థానిక సమస్యలను కూడా లేవనెత్తాలని భావిస్తోంది. ఎంపి ఎన్నికల్లో



మంచి ఫలితాలు రావడంతో ఇప్పటి నుంచే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పార్టీ యోచిస్తోంది. జాతీయవాద అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం వెనక యువత ఓట్లను కొల్లగొట్టడమే కాషాయ పార్టీ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. దీర్ఘకాలిక వ్యూహం లక్ష్యంగా చేసుకుని వరుసగా జాతీయవాదాన్ని తట్టిలేపే కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. అధిష్టానం ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి జిల్లాకు , ప్రతి అసెంబ్లి నియోజకవర్గానికి ప్రత్యేకంగా కో.ఆర్డినేటర్లను నియమించి పనిచేస్తోంది. ఇప్పటికే ఆరెస్సెస్ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఎలా సైలెంట్ గా ప్రచారం చేస్తుందో అలా తెలంగాణలోనూ కార్యచరణ ప్రారంభించింది. పోలింగ్ బూత్‌స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో , రాష్ట్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలను ప్లాన్ చేసుకుంటున్నారు. దేశ విభజన సమయంలో చోటు చేసుకున్న మారణకాండపై ప్రచారం, దేశ విభజన గాయాలకు చెందిన ఫోటోలు, ఫిల్మ్‌లను, నాటి వార్తా పత్రికల ప్రతులను ప్రదర్శన చేయడం కూడా వీరి లక్ష్యంగా ఉంది.

ముఖ్యంగా సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ బాగా ఉపయోగిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలనాటికి ప్రతి పల్లెలో జాతీయవాదాన్ని తట్టిలేపుతూ యువతను సంఘటితం చేసేలా బీజేపీ ఎ÷-లాన్ చేసిందని అంటున్నారు. ఇది వర్కవుట్ అయితే సైలెంట్ ఓట్ల సునామీ ఉంటుందని బీజేపీ వర్గాలు నమ్మకంతో ఉన్నాయి. జమిలి ఎన్నికల గురించి పలవరిస్తున్న బిజెపి దీనిని త్వరగా ముందుకు తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నం మొదలు పెట్టింది.


# అమీర్ డ్రీమ్ ప్రాజెక్ట్..మహాభారతం

- **త్వరలోనే పట్టాలకెక్కిస్తానన్న నటుడు**

**ముంబై,ఏప్రిల్22( వెలుతురు):**

'మహాభారతం' రూపొందించడం తన కల అని స్టార్ హీరో ఆమిర్ ఖాన్ అన్నారు. తనకు ఉన్న పెద్ద ఆశయాల్లో అది కూడా ఒకటని తెలిపారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. భారతీయ ఇతిహాసానికి తాను ప్రాణం పోయాలనుకుంటు-న్నట్లు- వెల్లడించారు. రామాయణ,మహాభార పురాణ ఇతిహాసాలకు ప్రజల్లో ఆదరణ ఎప్పుడూ ఉంటుంది. అఇతే ప్రజల్లో నాటుకున్న భావాలకు భిన్నంగా సినిమాలు తీస్తే బొక్కబోర్లా కొడతారు. ఆదిపురుష్ అందుకే ఫ్లాప్ అయ్యింది. చారిత్రక ఛావా విజయం కూడా మనం గమనించవచ్చు. ఇక ఇప్పటికే బాలీవుడ్‌లో భారీ స్థాయిలో 'రామాయణ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగంను విడుదల చేయనున్నారు. ఇప్పుడు 'మహాభారతం' కూడా రానుందని చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో మహా భారతం'ను నేటితరానికి అందించాలనేది నా కల అని అమీర్ ఖాన్ అన్నారు. ఈ ఏడాది దీని పనులు ప్రారంభించానుకుంటున్నట్లు వెల్లడించారు. దీని రైటింగ్‌కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో దీన్ని చూపించలేం. అందుకే సిరీస్‌లుగా దీన్ని అందించాలని నిర్ణయించుకున్నాను. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోని ఎంతోమంది దర్శకులు దీనిలో వర్క్ చేయనున్నారు. స్టోరీ రాసుకున్న తర్వాత పాత్రలకు ఎవరు సరిపోతారో చూసుకొని నటీనటులను ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా లేదా అనేది ఇప్పుడే చెప్పలేనని కూడా తెలిపారు.ఇక గతంలోనూ ఆమిర్ ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. దీని విషయంలో బాధ్యతతోపాటు- భయం కూడా ఉందన్నారు. ఎలాంటి తప్పు లేకుండా భారీస్థాయిలో దీనిని రూపొందించాలనుకుంటున్నా. భారతీయులుగా ఈ కథ మన రక్తంలోనే ఉంది. కాబట్టి, ఇది నాపై ఎంతో బాధ్యత పెంచింది. ఈ ప్రాజెక్ట్‌తో భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చూపించాలని అనుకుంటు-న్నా. ప్రతి భారతీయుడు గర్వపడేలా చేయాలనుకుంటున్నానని అన్నారు. ఈ ప్రాజెక్ట్ రూ.1000 కోట్లతో రూపొందనున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి.





# ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

- అమాయకులైన పర్యాటకులపై కాల్పులా?
- మృతుల కుటుంబాలకు సానుభూతి
- ఉగ్రవాదులు తగిన మూల్యం చెల్లించక తప్పదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 22:**
జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల దుశ్చర్యలో పర్యాటకుల మరణంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అమాయక పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులు పిరికిపంద చర్య అని అభివర్ణించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ఉగ్రవాద చర్యలు తమ సంకల్పాన్ని సడలించలేవని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో, హోంమంత్రి అమిత్ షా దృఢమైన మార్గదర్శనంలో కేంద్ర ప్రభుత్వం ఈ పరిస్థితిని గమనిస్తూ ఉందన్నారు. ఈ దాడికి పాల్పడిన వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని పేర్కొన్నారు.

# బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వం

- మేడే పోస్టర్ ఆవిష్కరణ
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ళ వెలుతురు ఏప్రిల్ 22**
సిఐటియు మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం మేడే పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ 8 గంటల పని అమలు కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ కార్మికుల హక్కులకు నాంది పలికిన మే డే ను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వాటి రద్దు కోసం కార్మికులు పోరాడాలని, కనీస వేతనం నెలకు 26,000 ఇతర సదుపాయాలు అమలుకై ఐక్య ఉద్యమాలు చేపట్టాలని ఎనిమిది గంటల పనిని కొనసాగింపు కోసం ఉద్యమాలు చేయాలని చేవెళ్ల డివిజన్లోని కార్మికులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తుందని స్వాతంత్రం కంటే పూర్వం ముందు నుంచి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చుతున్నారని అన్నారు. 8 గంటల పని విధానం పోయి 12 గంటల పని అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం ఆలోచిస్తుందని ఇది బడ కార్పొరేట్ల బాగుకోసం మోడీ ప్రభుత్వం ఆలోచిస్తుంది తప్ప కార్మికుల సంక్షేమం కోసం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు రత్నం సుధాకర్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు మహేందర్, రాజేందర్, సాయి, లింగం చెన్నయ్య, జంగయ్య, అంజమ్మ, రామచందర్, కృష్ణ, ఉస్మాన్, శ్రీరాములు, శివకుమార్, ప్రవీణ్, సుమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి చైతన్య కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 22**
నిన్న ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక శంకర్పల్లిలోని చైతన్య కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలను సాధించినారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో సిఎచ్ నరేష్ 464/470, బైపిస్లో శ్రీదివ్య 435/440, ఎంఈసిలో మధుప్రియ 489 /500, సిఈసిలో రాధిక 493/500, పి అనిత 493/500 మార్కులు సాధించినారు. రెండవ సంవత్సరంలో ఎంపిసి లో అభిలాష్ రెడ్డి 986 / 1000, బైపిసిలో పి. శిరీష 967/ 1000, సిఈసిలో డి పావని 950 / 1000 మార్కులు సాధించినారు. ఈ అద్భుతమైన ప్రతిభను కనబరిచిన కళాశాల విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ యాదగిరి రెడ్డి మరియు కళాశాల అధ్యాపక బృందం అభినందించినారు.

# మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...



**కూకట్ పల్లి ఏప్రిల్ 22 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా బేస్మెంట్, పిల్లర్ల నిర్మాణాలు పూర్తయ్యాయని అన్నారు. అంబెడ్కర్ విగ్రహం వెనుకవైపు ఉన్న రోడ్డు దిగువున ఉండడంతో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సంబంధించిన మట్టి కిందకు జారి పడుతుందని కాలనీ వాసులు తమ దృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు. ఈ సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ, సంబంధిత అధికారులతో మాట్లాడి ముందువైపు నిర్మించిన విధంగానే వెనుకవైపు కూడా ప్రహరీ గోడ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేష్ గౌడ్, అంజయ్య యాదవ్, యాదగిరి, అగ్రవాసు, శామ్యూల్, రవీందర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి సంజయ్ ప్రకటన పై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు

- గాంధీ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించిన
- హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 22:**
హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో హిందుత్వ వాదులు బీజేపీ కి ఓటు వేయాలన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటన పై ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేస్తామనీ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, ఎన్నికల కమిషన్ కేంద్ర మంత్రి బండి సంజయ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మతపరైన అంశాలతో ఎన్నికల్లో రెచ్చగొడుతూ కాంగ్రెస్ , బీఆర్ ఎస్ పార్టీల కార్పొరేట్ల ఇళ్ల ముందు ఫ్లెక్సీ లు కడుతూ రెచ్చగొట్టే ప్రభావితం చేస్తున్నారని మండిపడ్డారు , బిజెపి కి ఓటు వేయకపోతే హిందువు కాదా..? బీజేపీ కి ఓటు వేయమని కాంగ్రెస్ పార్టీ నీ అడుగుతున్నా బండి సంజయ్ కు నైతికత ఉండాలి.. రాజకీయంగా రూరల్ బాడీ ఎమ్మెలి ఎన్నికల్లో అన్ని పార్టీలు పోటీ చేస్తాయి ఓట్ల సంఖ్య ఎక్కువ.కానీ హైదరాబాద్ స్థానిక సంస్థలు ఎన్నికల్లో మొత్తం ఓట్లు 112 దానిలో బీఆర్ ఎస్ కు 24,బీజేపీ కి 24 మొత్తం కలిసిన వాళ్ల మెజారిటీ రాదని మంత్రి చెప్పారు ,ఎంఐఎం 50,కాంగ్రెస్ 14 ఓట్లు



ఉన్నాయి.50 ఓట్లు మెజారిటీ ఉన్న ఎంఐఎం గెలుస్తుంటే 24 ఓట్లు ఉన్న బీజేపీ పోటీ చేస్తూ హిందువులు ఉన్న వారు ఓట్లు వేయాలని రెచ్చగొడితే ఏం అర్థం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు,బీఆర్ ఎస్ ఎన్నికలను బహిష్కరించింది,కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉంది బీజేపీ కి ఓటు వేయం అన్నారు, కాంగ్రెస్ పార్టీ బరా బర్ ఓటింగ్ లో పాల్గొంటుందని మంత్రి తెలిపారు దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ ,బీజేపీ లవి వేరువేరు దారులు , వేరు వేరుగా మార్గాలు ఉంటాయని చెప్పారు ,మేము ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తాం..వాళ్ళు నియంతృత్వాన్ని విశ్వసిస్తారని చెప్పారు ,మేము ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తాం..వాళ్ళు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ప్రయత్నం చేస్తున్నారనీ మండిపడ్డారు, బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే రాజ్యాంగం పట్ల ,వ్యవస్థల పట్ల సుప్రీం కోర్టు పట్ల ఆయన వ్యాఖ్యలు వారి పార్టీ అధ్యక్షుడు నడ్డా ఖండించారని చెప్పారు, ఆ వ్యాఖ్యల పట్ల మీరు నిజంగా ఖండించి ఉంటే వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు, బీజేపీ నిజాయితి నిరూపించుకుంది ఒక వైపు మీరే రెచ్చగొడుతూ మరోవైపు సమర్థిస్తూ కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు ,అందుకే కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టిందని మంత్రి తెలిపారు, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఈ కార్యక్రమాలు చేస్తున్నాం,కేంద్ర మంత్రి బండి సంజయ్ హైదరాబాద్ స్థానిక సంస్థలు ఎన్నికల్లో హిందువులు అయితే బీజేపీ కి ఓటు వేయాలని బహిరంగంగా ప్రకటిస్తున్నారు ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి,బండి సంజయ్ వ్యాఖ్యల పై ఎన్నికల కమిషన్ కి పిర్యాదు చేస్తాం, హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లో మతపరమైన అంశాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంది 112 లో 50 ఎంఐఎం కి ఉన్నాయి బీఆర్ ఎస్ బహిష్కరించింది.. మాకు 14 ఉన్నాయి.. మీరు 24 ఓట్లతో ఎలా గెలుస్తారు..బీజేపీ బీఆర్ ఎస్ కలిసిపోటీచేయాలనుకున్నారు..అక్కడ కూడా మెజారిటీరాకపోవడంతో ఎన్నికలపై బీఆర్ ఎస్ బ్యాక్ కి వెళ్లింది,ఎన్నికల్లో హిందుత్వ ఎజెండా రాజ్యాంగానికి ప్రమాదం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు,

# బ్యాంకాక్ లో ఉద్యోగాలిప్పిస్తామని ఎర...

- సైబర్ నేరగాళ్ల వలలో థాయ్ లాండ్ లో బందీగా రంగారెడ్డి యువత
- కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం....
- 4 మంది బందీలకు విముక్తి
- బండి సంజయ్ కు థ్యాంక్స్ చెప్పిన బాధితులు
- త్వరలోనే మరికొందరిని రప్పిస్తామన్న బండి సంజయ్
- బ్రోకర్ల వలలో పడి యువత మోసపోవద్దని సూచన

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 22:**
బ్యాంకాక్ లో మంచి ఉద్యోగం ఇప్పిస్తామని ఆశ చూపి మయన్మార్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్ లో బందీలుగా మారి బలవంతంగా సైబర్ వెట్టిచాకిరికి గురవుతున్న తెలంగాణకు చెందిన యువతకు విముక్తి లభించింది. వీరిలో ముగ్గురు తెలంగాణకు చెందిన వారు కాగా, మరొకరు ఏపీకి చెందిన వ్యక్తి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని వీరిని స్వదేశానికి రప్పించారు. వివరాల్లోకి వెళితే... బ్యాంకాక్ లో మంచి జాబ్ ఉందని, ప్రతినెలా లక్షల రూపాయల జీతం వస్తుందని బ్రోకర్ ఆశ చూపడంతో వీరంతా నిజమేనని నమ్మి మోసపోయారు. ఇదే విషయంపై రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం కోహెడకు చెందిన మయన్మార్ బాధితుడు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ "మా ఏరియాలో ఉండే యశ్ నాథ్ గౌడ్ అనే వ్యక్తి బ్యాంకాక్ లో



మంచి ఉద్యోగం ఉందని ఆశ చూపడంతో నిజమేనని నమ్మిన. జగిత్యాలలోని బ్రోకర్ల ఏజెంట్ ( టీం లీడర్) వంశీక్రిష్ణ వద్దకు తీసుకుపోయిండు. వంశీక్రిష్ణే నన్ను ఇంటర్వ్యూ చేసిండు. బ్యాంకాక్ కు 200 కి.మీల దూరంలోనే జాబ్ అని చెప్పి తీసుకుపోయారు. తీరా అక్కడికిపోతే రోజుకు 16 గంటల పని అప్పగించారు. ఆ పని ఏందంటే సైబర్ క్రైమ్. ఆ పని చేయకపోతే భోజనం కూడా పెట్టకపోయేవాళ్లు. 5 నెలలు ఆ కంపెనీలో పనిచేసిన. అట్లాంటి పనిచేయడం నాకిష్టం లేక మొండికేసిన. దీంతో అక్కడున్న చైనీస్ వాళ్లు నా పాస్ పోర్టు గుంజుకున్నరు. అన్నం కూడా పెట్టకుండా హింసించారు. అయినా వినకపోవడంతో వాళ్లు అక్కడున్న ఆర్మీ వాళ్లకు చెప్పి మేం దొంగతనంగా ఆ దేశానికి వచ్చామని చెప్పి ఆర్మీ వాళ్లకు పట్టించారు. వాళ్లు మమ్ముల్ని జైల్లో వేశారు"అని వాపోయారు. ఇటీవల మయన్మార్ నుండి వందలాది మంది తనలాంటి బాధితులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్వదేశానికి రప్పించారని తెలుసుకుని కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చానని రాకేష్ రెడ్డి తెలిపారు.

"మా నాన్న యాదిరెడ్డి బండి సంజయ్ సార్ కు లెటర్ రాసిన వెంటనే స్పందించి విదేశాంగ శాఖకు లేఖ రాయడంతోపాటు వెంటనే మమ్ముల్ని స్వదేశానికి రప్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. బండి సంజయ్ సార్ కు మా కుటుంబమంతా రుణపడి ఉంటది" అని పేర్కొన్నారు. రాకేశ్ రెడ్డితో పాటు కోహెడకు చెందిన ఏ.శివశంకర్, కరీంనగర్ జిల్లాకు చెందిన కనూరి గణేశ్ తోపాటు ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆకుల గురు యువ కిశోర్ బ్రోకర్ల బారిన పడి మయన్మార్ లో సైబర్ క్రైం వెట్టి చాకిరి చేస్తూ తీవ్రమైన హింసలకు గురయ్యారు. వీరంతా బండి సంజయ్ కార్యాలయ చొరవతో స్వదేశానికి తిరిగి రావడం గమనార్హం. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ మయన్మార్ లో పలువురు తెలుగు రాష్ట్రాల యువతతోపాటు వందలాది మంది భారతీయులు సైబర్ క్రైమ్ వెట్టి చాకిరి చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందని, త్వరలోనే వారందరినీ స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# చెరువుల అభివృద్ధికి కృషిచేయాలి..

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్...

**కూకట్ పల్లి ఏప్రిల్ 22 వెలుతురు:**
బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువుల అభివృద్ధి ధ్యేయంగా కొన్ని చెరువులను అభివృద్ధి చేశామని కూకట్ పల్లి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఉన్న 9 చెరువులు, రెండు కుంటలు కాజ కుంట, హౌసింగ్ బోర్డు సంబంధించిన కుంటలను అభివృద్ధి చేయాలని అందులో ఐడీఎల్ చెరువు, బోయిన చెరువును, ములకత్వ చెరువు, నల్ల చెరువులో కొంత భాగం సుందరీకరణం చేశామని వాటిపై కోర్టులో కేసులు ఉండటం వలన పూర్తిగా అభివృద్ధి జరగలేదని దానిపై కమిషనర్ న్యాయస్థానం ద్వారా వివరాలను సేకరించి



నియోజకవర్గంలో మిగిలిన చెరువులను సుందరీకరణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్న భూ యజమానులు కావచ్చు, కొనుగోలు చేసిన వారు కావచ్చు ఎవరైనా వారికి టి డి ఆర్ ఇచ్చి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. భూ యజమానులకు టిడిఆర్ ఇచ్చే సమయంలో వారి దగ్గర కొనుగోలుదారులు ఎవరో అమ్మిన వారెవరో నిజ నిజాలు తెలుసుకొని వారికి టిడిఆర్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలని చెరువులను అభివృద్ధి చేసే సమయంలో నల్లచెరువు, ఐడియల్ చెరువు లాంటి వాటికి నాల డైవర్షన్ ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు ఆలస్యం జరుగకుండా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే హైడ్రా కమిషనర్ రంగనాథుని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి చేసే సమయంలో పార్టీలకు అతీతంగా ఎవరైనా కబ్జాలకు పాల్పడినా వారిపైన చర్యలు తీసుకోవాలి తప్ప అభివృద్ధిలో మాత్రం ఎక్కడ జాప్యం జరగకుండా పనులు చేయాలన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన అనంతరం హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూ యజమానులకు కొనుగోలుదారుల వివరాలను సేకరించి టిడిఆర్ ఇప్పించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అదేవిధంగా అమృత నగర్ తాండవాసులు వర్షాలు వస్తే మునిగిపోయి డ్రైనేజ్ నీరు ఇండ్లలోకి వచ్చే ప్రాంతంలో ఉన్న తాండావాసులకు ఇప్పటికే 70 మంది కుటుంబాలకు గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేశామని పెండింగ్ లో ఉన్న 60 మంది నిరుపేదలకు కైతలాపూర్ లోని డబల్ బెడ్ రూములు ఇప్పించి నిరుపేదల కుటుంబాల ఆరోగ్యాలను కాపాడే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు హైడ్రా కమిషనర్ ను కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారంకై 28న కలెక్టరేట్ ముందు సీపీఎం

- మహాధర్నా-పాదయాత్రను జయప్రదం చేయండి
- సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 22**
యాదాద్రి జిల్లా వ్యాప్త ప్రజా సమస్యలపై ఏప్రిల్ 28న సిపిఎం ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ముందు మహా ధర్నా -పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నవి. ఏండ్ల తరబడి ప్రజా సమస్యలు పేరుకుపోయి ఉంటే చోద్యం చూస్తున్నారన్నారు. బస్వాపురం రిజర్వాయర్ పనులు పూర్తి కాలేదు. ఎయిమ్స్ హాస్పిటల్ పేదలకు అందుబాటులోకి రాలేదు. దశబ్దాలుగా పెండింగ్ లో ఉన్న బునాదిగాని, ధర్మారెడ్డి పల్లి, పిలాయిపల్లి కాల్వలు పూర్తి చేయడంలేదు. జిల్లా ప్రజలను మూసీ జల కాలుష్యం నుండి విముక్తి కల్పించి గోదావరి జలాలను అందివ్వాలి. అసీఫ్ నహర్ కాల్వ మరమ్మత్తుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన ఆదాని అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయొద్దని, జిల్లా వ్యాప్తంగా విద్యా, వైద్యం



పేదలందరికీ అందివ్వాలని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందివ్వాలని ఈ నెల 28న సిపిఎం ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ వరకు పాదయాత్ర అనంతరం జరిగే మహా ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బలగూరి అంజయ్య, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నగేష్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, ఎండీ రషీద్,గొరిగే సోములు,తొలుపునూరి శ్రీనివాస్,గాదె నరేందర్, ఆవనగంటి నగేష్, మేడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు మేలు కోసమే భూ భారతి పథకం

- ఎమ్మెల్యే రంగారెడ్డి



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా,ఏప్రిల్ 22:**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనిమంచాల ,యాచారం మండలాల్లో భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి . రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీ నారాయణ రెడ్డి లు ఈ సందర్భంగా మాట్లాడారు . రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని అందులో భాగంగానే రైతులకు మేలు చేసే భూ భారతి పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు,ఈ కార్యక్రమం లో ఇబ్రహీం పట్నం ఆర్డీవో అనంత రెడ్డి , డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య,ఎమ్మార్వో లు ప్రసాద్ రావు, అయ్యప్పమరియు నియోజకవర్గం లోని మాజీ ప్రజా ప్రతినిధులు ,నాయకులు ,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మథర్ డైరీ నష్టాలపై సమగ్ర విచారణ జరపాలి

- అప్పుల్లో ఉందని ఆస్తులు అమ్మడం సరికాదు
- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 22**

అప్పులు తీర్చడం కోసం ఆస్తులు అమ్మాలని చూస్తూ, మథర్ డైరీని నష్టాల బాట పట్టించిన పాలకవర్గంపై సమగ్ర విచారణ జరిపి మథర్ డైరీని కాపాడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత మూడు దశబ్దాలుగా రైతులకు, వినియోగందారులకు సేవాలాందిస్తూవస్తున్నా మథర్ డైరీ 60కోట్ల రూపాయల అప్పులతో, దినదినం తిరోగమానంలోకి పోతుందాన్నారు. 24చిల్లింగ్ సెంటర్స్, 600మంది ఉద్యోగస్తులు, 432సొసైటీలు, 98వేల మంది సభ్యులు, 3లక్షల మంది వినియోగదారులతో రోజుకు లక్ష లీటర్ల ఉత్పత్తిలో 65వేల లీటర్లు నేరుగా వినియోగదారులకు, 35వేల లీటర్లు పౌడర్, పెరుగు తయారీ చేయడం జరుగుతుందన్నారు. ఒకేసారి 250మంది ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయడంతో 50లక్షల రూపాయల అదనపు భారం పడుతోందాన్నారు.మాథర్ డైరీకి కేవలం 300ఉద్యోగస్తులు అనవసరంగా అదనంగా 300మందికి జీతాలివ్వడం మూలంగా అదనపు భారం పడుతుంది.రైతుల వద్ద 40రూ. పాలు కొనుగోలు చేసి వాటి నుండి నెయ్యి, వెన్న తీసి 60 రూ విక్రాయిస్తున్నారు, నెయ్యి కిలో 40 రూ అమ్ముతున్నారు. అలాంటప్పుడు ఎందుకు నష్టం వస్తుందని ప్రశ్నించారు.ప్రైవేటు డైరైల నుంచి



పోటీ తట్టుకోక అప్పుల భారం పెరిగిందనే సాకుతో, చిట్యాలలో 30 ఎకరాలు, మిర్యాలగూడెంలో ఎకరంనర భూమి అమ్మి కట్టాలని చూస్తుంది.గత కాలం నుండి రాజకీయ జోక్యంతో పాలకవర్గాల నిర్లక్ష్యం మూలంగా సంస్థ అప్పుల్లో, కోరుకుపోయిందని, రైతులకు నాలుగు బిల్లులు 20 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. వెంటనే మథర్ డైరీ నష్టాలపై సమగ్ర విచారణ జరపాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో, రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన చెపడతామని అన్నారు.

## ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 22 :**

మండల పరిధిలోని పంతంగి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్త చినుకని యువరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ భూమిని మాతృభూమిగా భావించాలని, సంపదలను పర్యావరణ సంరక్షించడానికి కట్టుబడి ఉండాలని, పర్యావరణానికి హాని కలిగించే పనులు చేయకూడదని, నీరు, వాయువు, భూమిని కలుషితం చేయకూడదని, చెట్లు నాటి పర్యావరణ సంరక్షణ కృషి చేయాలని, రాబోయే తరాలకు సురక్షితమైన పర్యావరణ అందించడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రామన్నపేట మండల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల తిప్పలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 22**

మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం పట్టడానికి ఎంతో ఖర్చు చేసి మిషన్లు ప్రభుత్వం కొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపింది. కానీ అందులో చాలా మిషన్లు సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా అయ్యాయి. మిషన్లు సరిగ్గా నడవక, ఒకవేళ నడిచినా, మోటార్లు కాలి పోయి, వివిధ సాంకేతిక సమస్యలతో వాటి నిర్వహణ సరిగ్గా లేక పని చేయకుండా అయ్యాయి, ధాన్యం పట్టే మిషన్ లేక వేల రూపాయలు పెట్టి రైతులు ప్రైవేటువి తెచ్చుకుంటున్నారు. కావాల్సిన మిషన్లు అందుబాటులో లేక అకాల వర్షాలకు ధాన్యం తడిసి తిప్పలు పడుతున్న రైతులు. ఈ విషయం పై అటు ప్రభుత్వం కానీ, ప్రభుత్వ మార్కెటింగ్ అధికారులు కానీ దృష్టి సారించి, రైతుల ఇబ్బందులు నివారించేలా తగు చర్యలు వెంటనే తీసుకోవాలని మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## ప్రయాణికులకు చలవ పందిరి ఏర్పాటు



**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 22:**

మండల పరిధిలోని పోతనశెట్టిపల్లి ఏడుపాయల టీ జంక్షన్ వద్ద టి జీ ఎస్ ఆర్ టి సి ఆధ్వర్యంలో తాత్కాలిక బస్ షెల్టర్ ను మంగళవారం ఏర్పాటు చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం వెదురు తడకలతో చలవ పందిరి నిర్మించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై మహమ్మద్ గౌస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మెదక్ ఆర్టీసీ డిఎం సురేఖ సమక్షంలో ఎస్సై గౌస్ రిబ్బన్ కట్ చేసి ప్రయాణ ప్రాంగణాన్ని ప్రారంభించారు. ప్రయాణ ప్రాంగణంలో మట్టి కుండలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు తాగునీటి సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**కొల్చారం, వెలుతురుని ఏప్రిల్ 22:**

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని వరిగుంతం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రం నిర్వాహణతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ధాన్యం తూకం వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గఫర్ మియా, ఆర్ ఐ ప్రభాకర్, సీఈఓ రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద వృత్తిని పరిరక్షించే విధంగా చట్టంలో సవరణలు చేయాలి

- ఐలు జిల్లా కమిటీ డిమాండ్

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 22 :**



న్యాయవాద వృత్తిని పరిరక్షించే విధంగా చట్టంలో సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కోర్టు బారోసోసియేషన్ ఆవరణలో న్యాయవాదుల సవరణ చట్టం ముసాయిదా బిల్లు - 2025 ప్రతులను న్యాయవాదులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్ మాట్లాడుతూ ముసాయిదా బిల్లులోని అంశాలను బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో గాని, రాష్ట్రాల బార్ కౌన్సిల్లో గాని, దేశంలోని వివిధ జిల్లాల బార్ అసోసియేషన్లో గాని ఏమాత్రం చర్చించకుండా బిల్లులోని పలు అంశాలను మరుగున దాచి ఉంచి ఏకపక్షంగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యొక్క స్వతంత్ర ప్రతిపత్తిని తగ్గించే విధంగా నిర్ణయం తీసున్న కేంద్ర ప్రభుత్వం యొక్క నిరంకుశ వైఖరిని న్యాయవాదులందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పాలకమండలిలో, న్యాయవాద వృత్తిలో సంబంధం లేని రాజకీయ నాయకులను ముగ్గురిని సభ్యులుగా నియమించే ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. విదేశీ న్యాయవాదులను మరియు సంస్థలను మన దేశంలోని న్యాయవ్యవస్థలో జోక్యం చేసుకునే విధంగా అవకాశం కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. న్యాయవాదులపై ఏమైనా క్రిమినల్ కేసులు విచారణలో ఉంటే వారిని న్యాయవాద వృత్తి నుండి తొలగించడాన్ని మరియు బార్ కౌన్సిల్ ఎన్నికలకు అనర్హులుగా ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఐలు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్ తెలియజేశారు. న్యాయవాదులపై ఇటీవల జరుగుతున్న హింసాత్మక దాడులను ఖండిస్తున్నామని, న్యాయవాదులకు పరిరక్షణ చట్టాన్ని రూపొందించాలని వారు ప్రభుత్వానికి సూచించారు. న్యాయవాద వృత్తి పరిరక్షించే విధంగా చట్టంలో సవరణలు చేసే వరకు, న్యాయవాదుల హక్కుల కోసం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ అధ్యక్షులు బాల్య వెంకటచలం, ప్రధాన కార్యదర్శి పడమటి మైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాపోలు వేణు సహాయ కార్యదర్శి అల్లి స్వాతి, కోశాధికారి జల్లా రమేష్, కార్యవర్గ సభ్యులు జ్యోతి, ఎండి ఖయ్యాం పాష, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు ఎస్సార్ బిక్షపతి, కానుగుల వెంకటయ్య, పిట్టల బిక్షమయ్య, రాఘవేంద్ర, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పని దినాలు తగ్గిస్తే తిరుగుబాటు తప్పదు

- ప్రతి కూలీకి 200 రోజులు పని కల్పించాలి
- బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 22:**

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పని దినాల్లో కోత విదిస్తూ పని దినాలు తగ్గించి కూలీలను పనికి దూరం చేసే కుట్రలను ఆపాలని లేని పక్షంలో ఉపాధి కూలీల తిరుగుబాటు తప్పదని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశంలోని పేదలందరికి చేతినిండా ప్రతిరోజు పని కల్పించాలనే లక్ష్యంతో తెచ్చిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పని కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో 12 కోట్ల పని దినాలు ఉపాధి కూలీలకు కల్పించాల్సింది పోయి గత ఏడాది 8 కోట్ల పని దినాలు ఉంటే ఇప్పుడు 6.5 కోట్ల పనిదినాలు కల్పిస్తూ కేంద్రం ప్రభుత్వం తక్కువ పని దినాలను కేటాయించడం సరైనది కాదని, దీని వల్ల గ్రామీణ కూలీల వలసలు, ఆత్మహత్యలు పేరుగుతాయని విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ



చాట్టాన్ని నిర్వీర్యం చేయాడానికి కుట్ర చేస్తోందని అందులో భాగంగానే కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయింపులు చేయకపోవడం ఇదే కాకుండా తెలంగాణలో 12 కోట్ల పని దినాలు ఉంటే 6.5 కోట్లకు కుదించడం లాంటి చర్యలకు అద్దం పట్టినట్లు ఉందని, రోజు రోజుకు ఉపాధి హామీ కూలీల సంఖ్య పెరుగుతుంటే కూలీలందరికి పని కల్పించాల్సిన బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పు కుంటుందని హెద్దెవా చేశారు. కేంద్రం వెంటనే ఉపాధి కూలీలకు 200 రోజులు పని కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీలకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలని, దేశవ్యాప్తంగా పెండింగ్ లో వివిధ రాష్ట్రాలకు చెల్లించాలిసినా 26 వేల కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

## ప్రపంచంలోనే అతి పురాతన మతం హిందూమతమే...

- ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి...

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 22:**

హిందూ మతం ప్రపంచంలోనే అతి పురాతన మతంగా విరసిల్లుతుందని , హిందూ మత చరిత్ర అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల మీద ఆధారపడి ఉందని ప్రముఖ రచయిత వడ్డి విజయ సారధి అన్నారు. కరీంనగర్ పట్టణం మళయాల సద్గురు గీతామందిర మఠంలో సద్భావన సదస్సు జరిగింది.ఇట్టి సమావేశానికి ముఖ్య వక్తగా హాజరైన విజయసారధి మాట్లాడుతూ హిందూ మతం చరిత్ర భారతదేశ రాతియుగం నుండి ఉనికి చాటుతుందన్నారు. 7వ శతాబ్దంలో పుట్టుకొచ్చిన ఇస్లాం కేవలము 100 సంవత్సరాల్లోనే మధ్యప్రాచ్యం అంతటా వ్యాపించిందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాలలో రాజు ఓడింపబడి అతను ఏ మతాన్ని ఆచరిస్తే,ఆ దేశ ప్రజలందరు అదే మతం స్వీకరించే పరిస్థితి ఉండేదని , కాని భారతదేశం ఇందుకు భిన్నంగా ఉండేదని ,రాజు ఓడించబడ్డప్పటికి,ప్రజలు మతం మారలేదన్నారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని , భారతదేశం అనేక సాంప్రదాయాలు భిన్న సంస్కృతుల సమన్వయంగా అనేక పునాదులతో ఏర్పడిందన్నారు. ముఖ్యంగా వేద కాలంలో హిందూ మతం , బౌద్ధమతం, జైన మతాలు విరసిల్లాయన్నారు. అనంతరం గుప్త సామ్రాజ్య కాలాన్ని పురాణాల



కాలంగా పిలిచేవారని, ఈ కాలం. హిందూ మత చరిత్రలో సువర్ణ కాలంగా వ్యవహరింపబడిందని పేర్కొన్నారు. ఈ కాలంలోనే సమాఖ్య, యోగ, న్యయ, వైశేషిక , మిమాంస, వేదాంత అనే ఆరుహిందూ వేదాంత శాస్త్రాలు ఉద్భవించాయన్నారు. ఎంతో చరిత్ర కలిగిన హిందూ ధర్మాన్ని, హిందూ భావజాలాన్ని పెద్దలు తమ పిల్లలకు తమ అందించాల్సిన అవసరం ఉందన్నారు., హిందూ ధర్మం ,సంస్కృతి, సంప్రదాయాలను అందించకుండా, ఆస్తులను సంపాదించటంలో, వస్తుప్రపంచంపై మక్కువ పెంచుకోవటం అనర్థాలకు మూలం అవుతుందన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో సద్భావన సదస్సు నిర్వాకులు అశోక్ రావు, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ సి ఎ.డి.నిరంజనాచారి , ఎలగందుల సత్యనారాయణ లతో పాటు 65 మంది పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## అనారోగ్యం బారిన పడిన రిపోర్టర్ జగన్ పరామర్శించిన సీపీఐ నేతలు



**వెలుతురు,అబ్దుల్లా పూర్ మెట్, ఏప్రిల్ 22:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రజాపక్షం సీనియర్ రిపోర్టర్ గూడెపు జగన్ గౌడ్ గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హయత్ నగర్ లోని నీలాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు, ఈ విషయం తెలిసి జగన్ ను సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ,మండల కౌన్సిల్ సభ్యులు ధూపం నిరంజన్ సర్వసేవ సంగ్ జిల్లా కన్వీనర్ సైదులు ముదిరాజు తదితరులు పరామర్శించారు, ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులను జగన్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు,సాధ్యమైనంత త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు,అలాగే డాక్టర్లలను సైతం వారు వైద్యం మెరుగుగా అందించాలని కోరారు,

## సన్నబియ్యం పేదలకు వరం. దేశంలో ఎక్కడా ఈ స్కీం లేదు.

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.





**రామన్నపేట వెలుతురు న్యూస్ 22**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పేదలకు వరమని గౌరవ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.మంగళవారం నాడు రామన్నపేట మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కళ్లెం భిక్షమమ్మ కుటుంబ సభ్యులతో కలిసి సన్నబియ్యం తో వండిన అన్నం తిన్న, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సన్నబియ్యం తో నేడు పేదవాళ్ల మొఖంలో ఆనందం చూస్తున్నాం. మోడల్ హౌస్ ఇందిరమ్మ ఇళ్లు ఈ కుటుంబానికి అందిస్తాం. సన్న బియ్యం ఒక్క గొప్ప పథకం.ఈ నిరుపేద కుటుంబాని అన్ని విధాలుగా ఆదుకుంటాం. తమ ఇంటికి వచ్చి అన్నం తిని మా పరిస్థితి ని చూసి ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం మంజూరు చేస్తా, అని హామి ఇచ్చిన ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన భిక్షమమ్మ కుటుంబ సభ్యులు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 22 :**

పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి D.నాగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను మంగళవారం రోజు సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కలిసి ప్రారంభించారు. సంఘ అధ్యక్షులు మాట్లాడుచూ పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో (12) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తూ, రైతులు తమ ధాన్యాన్ని విధిగా ఆరబెట్టుకోవాలని తాలు, పెడ్డ, రాళ్లు లేకుండా శుభ్రపరచు కోవాలని, మండల వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన సందర్భంగా రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ఇప్పటికే (6) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 51 మంది రైతుల నుండి 5920 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లుకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో AMC వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, బోయ వెంకట్, MDగౌస్ ఖాన్, మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సురుగు రాజమ్మ, వరకాంతం జంగారెడ్డి, పన్నాల రాజారెడ్డి, సుర్కంటి మోహన్ రెడ్డి, ఊదరి రమేష్, సురుగు శ్రీనివాస్ గౌడ్,చీమర్ల లింగస్వామి, కుంటి గణేష్, బొమ్మ మైసయ్య , బొమ్మ సాలయ్య, సుర్కంటి సత్తిరెడ్డి, పిన్నింటి శ్రీనివాసరెడ్డి,సుర్కంటి రవీందర్ రెడ్డి ,బొమ్మ లింగస్వామి,గట్టు సుధాకర్, ఏ.ఈ.ఓ పి.వెంకటేష్,కార్యదర్శి వై.రమేష్ ఇన్చార్జులు అనిల్ ,మంజుల పాల్గొన్నారు .

## విజయ డంక మోగించిన ప్రతిభ ఒకేషనల్ కాలేజ్ విద్యార్థులు

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 23 :**



మార్చి- 2025 ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి చెందిన ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ డంక మోగించారు. ద్వితీయ సంవత్సరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు తిప్పర్తి పూజ (ఎం ఎల్ టీ):(958/1000), సిలివేరు సాయి చరణ్ తేజ ( ఎల్ ఎం అండ్ డిటి) 951/1000, ఉప్పునూతల మణికర్ణిక (ఎం ఎల్ టీ): (951/1000), ప్రథమ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ముత్యాల పల్లవి (ఎం పి హెచ్ డబ్ల్యు) (483/500), గంజి నవ్య (ఎం ఎల్ టి): (451/500), పస్తం శ్రావణి (ఎం ఎల్ టి):(443/500) మార్కులు సాధించారు. ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, తదితర అధ్యాపక బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# గోపాల పురం లో ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలు



**వెలుతురు, బేగంపేట్, ఏప్రిల్ 22:**
రాజ్యాంగ నిర్మాత బహు భాష కోవిధుడు భారత రత్న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శమని గోపాలపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేకల గోపాల్ యాదవ్, జై భీమ్ యూత్ అధ్యక్షులు వడ్డెమన్ రాములు అన్నారు. నాగర్కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం లోని గోపాలపురం లో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఆ గ్రామ జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తన చిన్న తనం నుంచి చాలా కష్టాలు పడ్డారని తెలిపారు. ఎన్నో మాస్టర్ డిగ్రీలు చేశానరని పేర్కొన్నారు. మన భారత దేశం తోపాటు ప్రపంచ దేశాల్లో కుడాఆదర్శనంగా ఉన్నారని అన్నారు. నేటి విద్యార్థులు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జీవిత చేరిత్రను చదువవలని సూచించారు. ఈ కార్యక్రమం లో జై భీమ్ ఉపాధ్యక్షులు నరసింహ, కార్యదర్శి గోవింద్మీసాలరామకృష్ణ,శివదు,రాముడు,ఎల్లస్వామి,పాశం రాఘు వేందర్ తదితరులు పాల్గొన్నారు,ల

# మంచాల లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- ఎమ్మెల్యే రంగారెడ్డి



**వెలుతురు, మంచాల, ఏప్రిల్ 22:**
మంచాల మండల కేంద్రంలో మంగళ వారం నాడు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం, మరియు యాచారం మండల కేంద్రంలో జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారులు, రైతులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ రైతులకు మంచి జరుగుతుందన్నారు , రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు, రైతులకు అండగా ఉంటామన్నారు, రైతులకు అన్ని విధాలుగా సహాయం చేస్తామన్నారు, రైతు సంక్షేమం గురించి ప్రభుత్వం ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేసి రైతులకు అండగా ప్రభుత్వం ఉందని ఎ మ్మెల్యే రంగారెడ్డి తెలిపారు,

# హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలోని సమస్యల పై సమీక్ష

- మహాలక్ష్మీ రామన్ గౌడ్



**వెలుతురు ,హిమాయత్ నగర్, ఏప్రిల్ 22:**
హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ అధ్యక్షతన మంగళ వారం నాడు హిమాయత్ నగర్ డివిజన్ సంబంధించిన మున్సిపల్ అధికారులు ఉజ్జలమండలి అధికారులు యు సి డి మరియు ఇతర సంబంధిత శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా వారు ఈత వివిధ శాఖాలలో ఉన్న సిబ్బంది ఇబ్బందులను తెలుసుకొని మరియు ఎక్కడైతే తక్కువ సిబ్బంది ఉన్నారు అక్కడ అవుట్సోర్సింగ్ ద్వారా గాని ఇంకో విధంగా గాని ఉద్యోగాలను నింపాలని అధికారులను కోరారు. అదేవిధంగా స్ట్రీట్ లైట్స్ గాని వాటర్ వర్క్స్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించే చూడాలని అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో డి సి మారుతి దివాకర్ ఏ ఎమ్ హెచ్ ఓ హేమలత యు సి డి రజిత రెడ్డి, స్ట్రీట్ లైట్ డిపార్ట్మెంట్ అశోక్, రామ్ కి అధికారి శ్రీకాంత్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ కిష్టయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ అశోక్ ఎతిరాజ్ వినోద్ ప్రభాకర్ గౌడ్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# నక్సలైట్ల తూటాలకు తలొగ్గని బిజెపి నేత మహేందర్ గౌడ్, నిట్టు శ్రీశైలం

**మంచాల మండలం వెలుతురు ఏప్రిల్ 22:**



రంగారెడ్డి జిల్లా మంచాల మండల పరిదిలోని తాళ్ళపల్లిగుడా గ్రామ నివాసి మునికుంట్ల మహేందర్ గౌడ్ గారు మంచాల మండల బిజెపి మాజీ అధ్యక్షులు అణువణువునా జాతీయ వాదం నింపుకున్న కాషాయ వీరుడు దేశం కోసం, ధర్మం కోసం,నిరంతరం పరితపించిన భరతమాత ముద్దుబిడ్డ మునికుంట్ల మహేందర్ గౌడ్ గారు నక్సల్ తూటాలకు ఎదురొడ్డి నేలకొరిగిన ప్రజా నాయకుడు షాహీద్ మునికుంట్ల మహేందర్ గౌడ్ గారి 20వ వర్ధంతి సంధర్బంగా తాళ్లపల్లి గూడ లో పూలమానవేసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి నిట్టు శ్రీశైలం బిజెపి జిల్లా కార్యదర్శి ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర దిలీప్ గౌడ్ బిజెపి జిల్లా నాయకులు గంజి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత చదువులుచదివి కలలను సహకారం చేసుకోవాలి

**జైనథ్ మండలం వెలుతురు ఏప్రిల్ 22:**
జైనథ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పి యం శ్రీ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ గొడం నాగేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ నాగేష్ మాట్లాడుతూ, మధ్యన భోజనంతోపాటు విద్యార్థులకు అన్ని సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. చదువు పట్ల నరేంద్ర మోడీకి ఎంతగానో దూర దృష్టి ఉండడంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టింకరింగ్ ల్యాబ్ లతోపాటు, రాష్ట్రంలో కొన్ని పాఠశాలను ఎంచుకొని పి ఎం శ్రీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాఠశాలకు అవసరమైన నిధులను సమకూర్చేందుకు ఈ పథకం అందుబాటులో ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు ఇలాంటి సదుపాయాలు ఉపయోగించుకొని పాఠశాలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ. అదిలాబాదుకు యూనివర్సిటీలు ఏర్పాటు చేసేందుకు కేంద్రానికి లేఖ రాయడం జరిగిందని తెలిపారు. అదిలాబాద్ జిల్లాను విద్యావ్యవస్థలో అగ్రగామిగా నిలిచేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్ది లక్ష్మన్న, డీఈవో, ఉపాధ్యాయులు, దయనాద్ రెడ్డి, రమేష్,రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.












# జాతీయ వాదమే ఊపిరిగా నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణ త్యాగం

- మావోహిస్టుల చేతిలో నెలకొరిగిన మహేందర్ జీవితం ప్రతి కార్యకర్తకు నిరంతర స్ఫూర్తి బీజేపీ నాయకులు
- బీజేపీ నేత మహేందర్ గౌడ్ 20వ వర్ధంతి
- మహేందర్ గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన భాజాపా నాయకులు





**వెలుతురు రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తూ మావోహిస్టుల చేతిలో నెలకొరిగిన మహేందర్ గౌడ్ జీవితం ప్రతి కార్యకర్తకు నిరంతరం స్ఫూర్తి నిస్తూనే ఉంటుందని బీజేపీ రాష్ట్ర నాయకులు క్రమ శిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి లు అన్నారు. 2004 ఏప్రిల్ 22న నక్సలైట్ల చేతిలో హతమైన అప్పటి మంచాల మండల బీజేపీ అధ్యక్షులు మునికుంట్ల మహేందర్ గౌడ్ 20వ వర్ధంతి ని ఆయన స్వగ్రామం తాళ్లపల్లి గూడలో మంగళవారం కుటుంబ సభ్యులు బీజేపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నివాళులు అర్పించారు.తాళ్లగూడ గ్రామంలో మహేందర్ గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ జాతీయవాదమే ఊపిరిగా బావించి నమ్మిన సిద్ధాంతాలతో నిరంతరం ప్రజల పక్షాన నిలిచిన నాయకుడు మహేందర్ గౌడ్ అంటూ పేర్కొన్నారు. నిరుపేద గీత కార్మికుల ఇంట్లో పుట్టి ప్రజా నాయకుడిగా, గాయకుడిగా వక్తగా పేరు తెచ్చుకున్న నాయకుడిని అన్యాయంగా మావోహిస్టులు బలితీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితంలో చివరి నిమిషం వరకు జాతీయ వాదమే శ్వాసగా బ్రతికిన మహేందర్ జీవితం నిరంతర ప్రేరణగా నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి అన్నారు.ఈ ఘటన జరిగినప్పుడు తాను రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉన్న విషయం గుర్తు చేసుకుంటూ మహేందర్ తో ఉన్న అనుబంధం షోషల్ మీడియా వేదికగా కార్యకర్తలతో పంచుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలోబీజేపీ మండల అధ్యక్షులు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దన్నే బాషయ్య, మారగోని శ్రీశైలం,పాండాల. జంగయ్య గౌడ్ ,కొంగర జనార్దన్ రెడ్డి,అరుణ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులుచివిరాల పాండు,కొండలు ముదిరాజు ,పొడిశెట్టి ప్రకాష్ ,వెంకటరెడ్డి,సత్తి రెడ్డి ,ఆలూరు శేఖర్ రెడ్డి, ,ఐలయ్య యాదవ్,మహిళా మోర్చా నాయకురాలు జయ శ్రీ ,మండల నాయకులు బండి రాజు గౌడ్ ,యాట. రమేష్ ముదిరాజ్,వివిధ గ్రామాల సినీయర్ నాయకులు బూత్ అధ్యక్షులు దేప సంతోష్ రెడ్డి ఇంకా వివిధ గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్ (కెవిఐసి) నూతన రికార్డు సృష్టించింది.

***స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్ టర్నోవర్ రూ. 1 లక్ష 70 వేల కోట్లు దాటింది.***



**న్యూఢిల్లీ వెలుతురు 22 ఏప్రిల్, 2025:**
దేశంలో స్వావలంబన స్ఫూర్తిని పెంపొందించే ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల రంగం, గత 11 ఏళ్లలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి చైతన్యవంతమైన నాయకత్వంలో మరియు సూక్ష్మ, లఘు మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (MSME) మార్గదర్శకత్వంలో కొత్త శిఖరాలను చేరుకోవటమే కాకుండా, గ్రామీణ జీవితాల్లో కోటి వెలుగులు నింపింది. పూజ్య బాపుజీ వారసత్వం అయిన ఖాదీ ఇప్పుడు కేవలం వస్త్రం కాదు, 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' సృష్టికి చిహ్నంగా మారింది. సోమవారం న్యూఢిల్లీలోని రాజ్ఘాట్ కార్యాలయంలో కెవిఐసి చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ గారు 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్ గణాంకాలను విడుదల చేసారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో కెవిఐసి ఉత్పత్తి, విక్రయాలు మరియు నూతన ఉపాధి కల్పనలో కొత్త రికార్డును నెలకొల్పిందని ఆయన తెలియజేశారు. గత 11 ఏళ్లలో విక్రయాల్లో 447 శాతం, ఉత్పత్తిలో 347 శాతం, ఉపాధి కల్పనలో 49.23 శాతం వృద్ధి నమోదైంది. 2013-14తో పోల్చితే 2023-24 ఆర్థిక సంవత్సరంలో అమ్మకాలు 399.69% మరియు ఉత్పత్తి 314.79% పెరిగాయని ఆయన తెలిపారు. ఛైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ గారు మాట్లాడుతూ, కెవిఐసి యొక్క ఈ అద్భుతమైన పనితీరు 2047 నాటికి 'వికసిత్ భారత్' యొక్క తీర్మానాన్ని సాకారం చేయడంలో మరియు భారతదేశాన్ని ప్రపంచంలోని మూడవ ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో గణనీయమైన సహకారం అందించిందని అన్నారు. పూజ్య బాపు స్ఫూర్తి, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హామీ, ఎం.ఎస్.ఎం.ఈ మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వం, దేశంలోని మారుమూల గ్రామాల్లో పనిచేస్తున్న కోట్లాది మంది చేతివృత్తుల వారి అలుపెరగని కృషి ఈ చారిత్రాత్మక విజయానికి కారణమని ఆయన పేర్కొన్నారు. ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమ ఉత్పత్తుల ఉత్పత్తి 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ. 26,109.07 కోట్లు కాగా, అది 2024-25 ఆర్థిక సంవత్సరంలో దాదాపు నాలుగు రెట్లు పెరిగి 347 శాతం వృద్ధితో రూ.1,16,599.75 కోట్లు జరిగింది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో విక్రయాలు రూ. 31154.19 కోట్లు కాగా, ఇది అపూర్వమైన 447 శాతం వృద్ధితో దాదాపు ఐదు రెట్లు పెరిగి రూ. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1,70,551.37 కోట్లు నమోదైంది. ఇది ఇప్పటి వరకు అత్యధిక విక్రయం. మీడియాతో మాట్లాడుతూ ఆయన గత 11 ఏళ్లలో ఖాదీ వస్త్రాల ఉత్పత్తిలో కూడా అపూర్వమైన వృద్ధి నమోదైందని అభిప్రాయపడ్డారు. 2013-14 ఆర్థిక సంవత్సరంలో ఖాదీ వస్త్రాలు ఉత్పత్తి రూ. 811.08 కోట్లు కాగా, అది 2024-25 ఆర్థిక సంవత్సరంలో 366 శాతం పెరిగి సుమారు నాలుగున్నర రెట్లు వృద్ధితో సుమారు రూ.3,783.36 కోట్లు జరిగింది. ఇది ఇప్పటి వరకు అత్యుత్తమ పనితీరు. ఖాదీ వస్త్రాల విక్రయాల్లో కూడా విపరీతమైన పెరుగుదల నమోదైంది. ఖాదీ వస్త్రాల విక్రయాలు 2013-14 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ. 1,081.04 కోట్లు కాగా, అది 2024-25 ఆర్థిక సంవత్సరంలో దాదాపు ఆరున్నర రెట్లు పెరిగి సుమారు 561 శాతం వృద్ధి తో రూ.7,145.61 కోట్లు నమోదైంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి విస్తృత ప్రచారం ఖాదీ వస్త్రాల అమ్మకాలపై విపరీతమైన ప్రభావాన్ని చూపిందని ఆయన పునరుద్ఘాటించారు.

# యూనిఫార్మ్‌లో మానవత్వం పరిమళించిన వేళ



**హయత్‌నగర్ వెలుతురు ఏప్రిల్ 22:**
హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్, డ్రైవర్ ఏఆర్‌పీసీ రామకృష్ణ విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో చీకటిలో తీవ్ర గాయాలతో స్పృహ లేకుండా పడిఉన్న మహిళకు తక్షణ సాయం అందించారు. పెట్రోలింగ్ వాహనాన్ని అంబులెన్స్‌గా మార్చి, సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడారు. ఇది కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదు - ఇది కదా నిజమైన మానవత్వం.

## కమలాపురం కేసు కొట్టివేత కు పాడి పిటిషన్

**తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు**

**హైదరాబాద్,ఏప్రిల్22( వెలుతురు):**
కరీంనగర్ జిల్లా కమలాపురం పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. గతేడాది నవంబర్ 1న ఎన్నికల ప్రచారసభ నిర్వహించిన కౌశిక్‌రెడ్డి.. ఓటర్లు తనకు ఓటు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని వ్యాఖ్యానించారు. దీనిపై ఎన్నికల నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కమలాపురం పోలీసులు కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు నిర్వహించి అభియోగపత్రం దాఖలు చేశారు. రాజకీయ కక్షల కారణంగానే కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు.

# రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



నిజామాబాద్,ఏప్రిల్22( వెలుతురు):

నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు– గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో ఠారెత్తిస్తున్న ఎండలు

- 45 డిగ్రీలకు చేరుతుందని హెచ్చరిక



హైదరాబాద్,ఏప్రిల్22( వెలుతురు):

తెలంగాణలో ఎండలు ముదురుతున్నాయి. వరుసగా ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు ఠారెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. ఈ నెల 23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ జారీ చేసింది. ఈ నెల 24, 25 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, ఉమ్మడి నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇవాళ, రేపు, ఎల్లుండి వడగాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వృద్ధులు, పిల్లలు బయటకు రావొద్దని సూచించింది. రేపటు÷–నంచి 3 రోజుల పాటు– 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

# పొన్నాల ఇంట్లో చోరీ కేసు ఛేదన

- దొంగతనం చేసిన యూపివాసుల పట్టివేత

హైదరాబాద్,ఏప్రిల్22( వెలుతురు):

మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ కేసును ఫిలింనగర్ పోలీసులు ఛేదించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జనవరి 10వ తేదీన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసుకున్న ఫిలింనగర్ పోలీసులు నిందితులు ఉత్తరప్రదేశ్ కి చెందిన వారిగా గుర్తించారు. యూపీకి చెందిన రాజ్ కుమార్ పాండాతో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్92లో పొన్నాల లక్ష్మయ్య తన సతీమణి అరుణాదేవి నివాసం ఉంటు–న్నారు. జనవరి 10న సమీపంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయానికి వెళ్లి వచ్చారు. మరుసటి రోజు ఉదయం బెడ్రూమ్ తలుపులు, కబోర్డు తెరిచి ఉన్నట్లు– గుర్తించారు. అల్మారాలో భద్రపరిచిన రూ.10లక్షల బంగారు ఆభరణాలు, రూ.1.5 లక్షల నగదు కనిపించకపోవడంతో అరుణాదేవి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# కాశ్మీర్‌లో మరోమారు పెట్రేగిన ఉగ్రవాదులు

- పర్యాటకులపై కాల్పులు: ముగ్గురు మృతి

శ్రీనగర్,ఏప్రిల్22( వెలుతురు):



జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోమారు పెట్రేగి పోయారు. పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో ముగ్గురు మృతి చెందగా, 9మంది తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటిస్తున్న పలువురు పర్యటకులపై ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గాంలోని బైసరన్ ప్రాంతాన్ని ముష్కరులు లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉంది.ప్రత్యక్షసాక్షుల ప్రకారం.. పర్యటకులపై అత్యంత సమీపం నుంచి ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు– తెలిసింది. దీంతో అనేక మందికి గాయాలయ్యాయి. నా భర్త తలకు గాయమైంది. ఈ దాడిలో అనేక మంది గాయపడ్డారని ఓ బాధిత మహిళ ఫోన్‌లో తెలియజేసింది. సదరు మహిళ తన వివరాలు వెల్లడించనప్పటికీ.. ఆసుపత్రికి తరలించాలని వేడుకున్నారు. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమై భద్రతా బలగాలను అక్కడకు తరలించినట్లు– స్థానిక పోలీసులు పేర్కొన్నారు. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. పహల్గాం ఆసుపత్రిలో 9 మంది బాధితులు చేరారని, వారి ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడించారు. 38 రోజుల పాటు– కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది.

# విశాఖ చుట్టూ భూములపై కన్ను


- అధికార పార్టీ నేతలే అసలు గద్దలు

విశాఖపట్టణం,ఏప్రిల్22( వెలుతురు):



వైకాపాను అదేపనిగా నిగ్గదీసి, విమర్శించిన అధికార కూటమి ఇప్పుడు విశాఖను అప్పనంగా మింగాలని చూస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్టుతో పాటు, ఐటి బూచి చూపి చుట్టుపక్కల భూములను కాజేయాలని అధికార టిడిపి నేతలు చూస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. విశాఖ జిల్లాలో 'ల్యాండ్ పూలింగ్' ప్రక్రియ మళ్లీ మొదలైంది. భీమిలి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఆనందపురం మండలం రామవరం, గంగసాబి అగ్రహారంలలో రూ.వేల కోట్ల విలువైన 245 ఎకరాలను కాజేసేందుకు టిడిపి కీలక ప్రజాప్రతినిధి స్కెచ్ సిద్ధం చేశారు. ఈ భూములను తన అనుయాయులైన పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టి ఆర్థిక లబ్ధి పొందాలని చూస్తున్నారు. తన వ్యూహం పక్కాగా పారేందుకు విశాఖ అర్బన్ మెట్రోపొలిటన్ రీజియన్ అథారిటీ వీఎంఆర్‌డిఎని తెరపైకి తెచ్చి నేరుగా రంగంలోకి దిగారు.2014–2019 మధ్యకాలంలో టిడిపి ప్రభుత్వం అమరావతిపై అధిక కేంద్రీకరణ చేయడంతో ఈ పనులు ఆగిపోయాయి. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఈ పక్రియ ముందుకు సాగలేదు. నేడు టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భూసమీకరణ మళ్లీ ప్రారంభమైంది. ఈ నియోజకవర్గానికి చెందిన కీలక ప్రజాప్రతినిధి గతంలో ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరించిన రైతులతో నేరుగా చర్చలు జరుపుతున్నారు. వీఎంఆర్‌డిఏ అధికారులూ వచ్చారని, గతంలో చెప్పిన విధంగా ఎ÷–లాట్లు– ఇస్తామని చెబుతున్నారని రైతులు తెలిపారు. తొమ్మిదేళ్ల క్రితం అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ పక్రియ ప్రారంభించింది. 2016 అక్టోబర్ 14న జిఒ నంబర్ 290ని తీసుకొచ్చింది. భూములను ప్లాట్లుగా మార్చి రైతులకు ఎకరాకు 900 గజాలు వీఎంఆర్‌డిఎ ద్వారా అభివృద్ధి చేసి ఇస్తామని ప్రకటించింది. అనందపుర మండలంలోని గంగసాని అగ్రహారం సర్వే 1, 2 నెంబరులో 135 ఎకరాలు, రామవరం సర్వే నెంబరు 121లో 110 ఎకరాలు చొప్పున సమీకరించేందుకు సిద్ధమైంది. ఈ భూములు 170 మంది రైతుల సాగులో ఉన్నాయి. శొంఠ్యాం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో, కనమాం–గోరంట మధ్య రోడ్డుకు అనుకొని ఉన్న ఈ ప్రాంతంలో ఎకరా భూమి కోట్ల రూపాయల్లో ఉంది. అప్పట్లో రాజకీయ దళారులు రంగ ప్రవేశం చేసి ఈ భూములకు ఎకరాకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ కొందరి రైతులకు అడ్వాన్స్‌లు ఇచ్చారు. జీడి, మామిడి తోటలు ఉన్న ఈ భూములను చదును చేసినా ప్లాట్లు వేసే పక్రియ ప్రారంభం కాలేదు. అప్పట్లో భూసమీకరణకు అంగీకరించినందున మరో ఆరు నెలల్లో రైతులకు ఎకరాకు 900 గజాల చొప్పున ఎ÷–లాట్లు– ఇస్తామని, ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడేలా వీఎంఆర్‌డిఎ చర్యలు తీసుకుంటు–ందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెబుతున్నారు. మాదాపూర్, గచ్చిబౌలి తరహాలో ఇక్కడికి ఐటి కంపెనీలు రాబోతున్నాయని ఊదరగొడుతున్నారు. గతంలో టిడిపి ఆధ్వర్యంలో ఎంవిపి కాలనీ లే అవుట్, మిథిలాపురి కాలనీ లే అవుట్లు– రూపుదిద్దుకున్నాయని, ఇదే తరహాలో గంగసాని అగ్రహారం, రామవరం అభివృద్ధి చెందనున్నాయని ఈ నెల పదిన ఈ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వీఎంఆర్‌డిఎ కమిషనర్ కెఎస్‌విశ్వనాథన్, చైర్మన్ ప్రణవ్ గోపాల్ రైతులకు చెప్పుకొచ్చారు. ల్యాండ్ పూలింగ్ కింద తీసుకోనున్న భూముల్లో ఎమ్మెల్యే గంటా భూమి పూజ చేశారు. దీనిలో వీఎంఆర్‌డి అధికారులు కూడా పాల్గొన్నారు. మొత్తానికి మళ్లీ భూముల కాజేతకు రంగం సిద్ధం అయ్యిందన్న ప్రచారం సాగుతోంది.

# యదేచ్ఛగా గంజాయి...




వరంగల్, ఏప్రిల్ 22, ( వెలుతురు)

అధిక ధరలకు విక్రయించి సొమ్ముచేసుకుంటున్న వ్యాపారులు రోగాల పాలవుతున్న యువత గుట్కా అమ్మకాలు రాష్ట్రంలో నిషేధం కానీ బహిరంగ మార్కెట్లో మాత్రం విచ్చలవిడిగా దొరుకుతున్నాయి.పట్టణా లనుంచి మొదలుకొని మారుమూల గ్రామా లలోని ఏ కిరాణా షాప్ దగ్గరికి వెళ్లిన గుట్కాలు అందుబాటులో ఉంటున్నాయి. నిషేధిత గుట్కా లపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో గుట్కా విక్రయదారులు మూడు పువ్వులు అరు గుట్కాలుగా దందాను యదేచ్చగా నడుపుతున్నారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు దందా వనపర్తి, గద్వాల జిల్లాలో జోరుగా సాగుతున్నాయి. గంజాయి ఇతర మత్తు పదార్థాలతో పాటు ప్రభుత్వం గుట్కా, పాన్ మసాలా, తంబాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించింది. అయినప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. గుట్కా, తంబాకు, పాన్ మసాలా ఉత్పత్తులను పక్క రాష్ట్రాలైన కర్ణాటక ఆంధ్రప్రదేశ్ నుండి గద్వాల తో పాటు వనపర్తి జిల్లాలో రవాణా జోరుగా సాగుతుంది. హైదరాబా ద్ నుండి కొంత మంది వ్యాపారులు రాత్రి వేళలో జిల్లా కేంద్రాలకు చేరుస్తున్నారని విమర్శలు సైతం ఉన్నాయి. పట్టణాలతో మొదలుకొని గ్రామాల వరకు ఈ దందా కొనసాగుతున్నప్పటికీ పోలీసులు పట్టించుకోకపోవడం వెనుక పలు విమర్శలకు దారితీస్తున్నాయి గుట్కా పాన్ మసాలా తంబాకు వివిధ రకాల ఉత్పత్తులను తీసుకున్న వారు అనారోగ్యానికి గురవుతున్నారని క్యాన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ప్రభుత్వం నిషేధించింది. సంబంధిత అధికారులు ఈ గుట్కా దందాపై దృష్టి సారించకపోవడంతో కొన్ని కిరాణా షాపుల్లో పాన్ షాపుల్లో గ్రామాల్లోని దుకాణాలలో గుట్కాలు యదేచ్ఛగా దొరుకుతున్నాయి.వీటికి అలవాటు పడిన వారు అనారోగ్యానికి గురవుతున్నా రు. వనపర్తి, గద్వాల జిల్లా కేంద్రాలలో బీ హార్ ఉత్తర ప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు భవన నిర్మాణాలు ఇతర కార్మికులుగా పనిచేస్తున్నారు. వారిలో దాదాపు ఎక్కువ మటుకు గుట్కా ప్యాకెట్లు తీసుకొని అనారోగ్యానికి గురి అవుతున్నారు. జిల్లా లోని కొంతమంది బడా వ్యాపారులు పక్క రాష్ట్రాల నుండి గుట్కా ప్యాకెట్ల ను భారీగా దిగుమతి చేసుకొని కిరాణా షాపులకు పాన్ షాప్ లకు సరఫరా చేస్తున్నారు. గుట్కాలు, పాన్ మసాలా తంబాకు ఉత్పత్తులకు రకరకాల పేర్లను పెట్టి వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. ఈ గుట్కా ప్యాకెట్లు అమ్మకాలపై నిషేధం ఉండడంతో మార్కెట్లో భారీగా డిమాండ్ ఉండడంతో ఆసరాగా చేసుకున్న కొంతమంది వ్యాపారులు ఎమ్మార్పీకి కాకుండా అధిక రేట్లకు అమ్మకాలు చేపడుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం నిషేధించిన గుప్తవిక్యాలు జిల్లాలో జోరుగా సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు దృష్టి సారించ దం లేదని విమర్శిస్తున్నారు. కొన్ని షాపుల్లో బహి రంగంగా అమ్ముతున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని జరుగుతు న్న గుట్కా దందాను పూర్తిగా నిర్మూలించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ఓల్డ్ సిటీలో మెట్రో విస్తరణకు 1100 ప్రైవేట్ ఆస్తులు

హైదరాబాద్, ఏప్రిల్ 22, ( వెలుతురు)



హైదరాబాద్‌లో మెట్రో రైలు పట్టాలెక్కిన నాటి నుంచి నగరంలో ట్రాపిక్ రూపురేఖలే మారిపోయాయి. మెట్రో నడిచే మార్గాల్లో అభివృద్ధి సైతం అంతే వేగంగా పెరిగిపోయింది. రియల్ ఎస్టేట్ ప్రభావం సైతం ఊహించని స్థాయికి చేరింది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, పెరిగిన ఉపాధి అవకాశాలు.. ఇలా ఒక్కమాటలో చెప్పాలంటే మెట్రో ఏర్పాటుకు ముందు హైదరాబాద్, ఏర్పాటు తరువాత హైదరాబాద్ అనేంతలా నగరంలో ఊహించని మార్పులు చకచకా జరిగిపోయాయి. ఫేజ్ వన్‌లో నగరంలోని ప్రధాన మార్గాలను కలుపుతూ మెట్రో స్టేషన్ల నిర్మాణం జరిగింది. దాదాపు ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉండే ప్రాంతాల్లో మెట్రో ఏర్పాటుతో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు చాలావరకూ తగ్గాయి. అయితే నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ ఏరియా మీదుగా మాత్రం మెట్రో ఏర్పాటు జరగలేదు. రాజకీయ, ఆర్థిక కారణాలతో మెట్రోకు ఇన్నాళ్లు మోక్షం కలగలేదు. తాజాగా మెట్రో ఏర్పాటుకు మోక్షం లభించడంతో ఓల్డ్ సిటీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్ మెట్రో నిర్మాణం మొదటి దశలోనే ఓల్డ్ సిటీ మీదుగా లేన్ వేసేందుకు సన్నాహాలు జరిగాయి. అప్పట్లో ఎంజీబిఎస్ నుంచి ఫలక్‌నూమా వరకూ 7.5 కిలోమీటర్ల మేర మెట్రోరైలు మార్గాన్ని నిర్మించేందుకు ఏర్పాట్లు జరిగాయి. కానీ కొన్ని రాజకీయ పరిణామాలు, ప్రభుత్వంపై ఒత్తిడితో ఓల్డ్ సిటీ మెట్రోకు మోక్షం లభించలేదు. రేవంత్ రెడ్డి సర్కారు అధికారం చేపట్టిన తరువాత తాజాగా ఓల్డ్‌సిటీలో మెట్రోనిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. రూట్‌లో స్వల్ప మార్పులు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఫైనల్‌గా ఎంజీబిఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకూ 7.5 కిలోమీటర్ల మార్గంలో నాయా మెట్రో నిర్మాణానికి చకచక చర్యలు తీసుకుంటోంది. ఈ మార్గంలో మెట్రో నిర్మాణం వల్ల ప్రభావితమయ్యే 1100పైగా ప్రైవేటు ఆస్తులను ఇప్పటికే అధికారులు గుర్తించారు. వీటిలో 205 ఆస్తులకు నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. మెట్రో ఏర్పాటుతో భూములు, ఆస్తులు కోల్పోతున్న, నిర్మాణాలు పాక్షికంగా ధ్వంసమవుతున్న కుటుంబాలను గుర్తించి వారికి 212కోట్ల రూపాయలు చెల్లించారు. మెట్రో నిర్మాణానికి ముందు ఓల్డ్ సిటిలో రోడ్లు విస్తరించే పనిలో పడింది ప్రభుత్వం. ఇందులో భాగంగా విద్యుత్ లైన్లు, టెలిఫోన్ కేబుళ్లను తొలగించి లైన్ క్లియర్ చేస్తున్నారు. మెట్రో అధికారులతోపాటు పోలీస్, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో పనులు వేగంగా సాగుతున్నాయి. విస్తరణ పూర్తైన వెంటనే కేంద్రం అనుమతి తీసుకుని మెట్రో నిర్మాణ పనులు మరింత వేగవంతం చేస్తారు. ఓల్డ్‌సిటీలో మైనార్టీ, హిందూ మతాలు సెంటిమెంట్‌కు ముడిపడిన ప్రార్థనాస్థలాలు, ఆస్తులు కీలకంగా మారాయి. చారిత్రాత్మక కట్టడాలకు మతపరమైన స్థలాలకు ఇబ్బందిలేకుండా విస్తరణ పనులు చేయడమనేది మెట్రో సిబ్బందికి పెను సవాలుగా మారింది. విస్తరణలో భాగంగా అడ్డుగా ఉన్న నిర్మాణాలు తొలిగించడంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే మెట్రో సిబ్బందికి ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. మెట్రో మార్గం విస్తరణలో భాగంగా 1100 ఆస్తులను తొలిగించాల్సి ఉంది. వీటిలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అధికారులకు సహకరించే వాళ్లు చాలా తక్కువ మంది ఉన్నారు. మిగతావారిని ఒప్పించి ,రోడ్ల విస్తరణ చేయడం ప్రభుత్వానికి ఎదురయ్యే మరో ఛాలెంజ్. ఇవన్నీ సమస్యాత్మక ప్రాంతాలు కావడం మరో సమస్య. అందుకే ఆచితూచి అడుగులు వేయాల్సి వస్తోంది. స్వచ్ఛంధంగా ఆస్తులను మెట్రో నిర్మాణానికి ఇచ్చేందుకు ముందుకు రావాలంటూ ప్రభుత్వం స్థానికులను కోరుతోంది. అవగాహన కల్పిస్తోంది. ఇలా భూసేకరణ సవాళ్లు అధిగమించి, మెట్రో రైలును ఓల్డ్ సిటీలో పట్టాలెక్కించడమే ఇప్పుడు అధికారుల ముందు ఉన్న బిగ్ ఛాలెంజ్. మెట్రో నిర్మాణానికి భూసేకరణ అడ్డంకులు తొలగి, సాధ్యమైనంత వేగంగా మెట్రో నిర్మాణం పూర్తైతే ఓల్డ్ సిటీ రూపురేఖలు మారిపోతాయి. ఆర్థిక అభివృద్ధితోపాటు రియల్ ఎస్టేట్ పీక్స్‌కు చేరుకుంటుంది. కొత్తగా నిర్మించబోతున్న ఎంజీబిఎస్ టూ చంద్రయాణగుట్ట మెట్రో మార్గంలో మొత్తం నాలుగు మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయబోతున్నారు. ఎంజీబీఎస్ నుంచి మొదలైన మెట్రో రైలు సాలర్జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్ నూమా స్టేషన్ల మీదుగా చంద్రాయణగుట్ట చేరుకుంటుంది. మెట్రో అందుబాటులోకి వస్తే ఓల్డ్ సిటీవాసులకు చుక్కలు చూపిస్తున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టినట్లే. పర్యాటకుల తాకిడి పెరిగి టూరిజం మరింతగా అభివృద్ధి చెందుతుంది.

# అంచనాలు పెంచి దోచేస్తున్నారు


(మొదటి పేజీ తరువాయి..)
పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. 36 వేల కోట్ల పనులను ఇప్పుడు 77 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు.. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకు వచ్చారు. ఇంత దోపిడీని గతంలో ఎప్పుడూ చూడలేదని వైఎస్ జగన్ అన్నారు. గతంలో మనం చేసినట్టుగా ఎందుకు బటన్‌లు నొక్కడంలేదని అడిగాను. బటన్‌లు నొక్కితే చంద్రబాబు లాంటివారికి ఏమీ రాదు. ప్రజల ఖాతాలకే నేరుగా వెళ్తోంది. అందుకనే చంద్రబాబు బటన్‌లు నొక్కడంలేదు అంటూ ఎద్దేవా చేశార.. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తగ్గిపోతున్నాయి.. దేశ వ్యాప్తంగా ఆదాయాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబునాయుడు డైవర్ట్ చేస్తున్నాడు. ఏమీలేకపోతే.. జగన్ మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేస్తున్నాడు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదు. గత ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారని ప్రశ్నించారు.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎత్తివేశారు. 3500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారు.. ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వడంలేదు. ప్రతి క్వార్టర్‌కు 700 కోట్లు- ఇవ్వాలి. ఫీజు రియింబర్స్ మెంట్, వసతీ దీవెన కింద 3900 కోట్లు- బకాయి గత ఏడాది పెట్టారు. ఇప్పుడు ఈ ఏడాది ప్రారంభమైంది. మళ్లీ ఈ ఏడాది ఫీజు రియింబర్స్‌మెంట్ కలుపుకుంటే 7 వేల కోట్లకు గాను 700 కోట్లు- ఇచ్చాడు. ఏ రైతుకు గిట్టు-బాటు- ధరలేదు. పెట్టు-బడి సహాయం లేదు. ఉచిత పంటల బీమా లేదు.. వ్యవస్థల్లో పారదర్శకత లేదు. పెన్షన్లు నాలుగు లక్షలు తగ్గించాడు. కొత్తగా ఒక్క పెన్షన్ ఇచ్చింది లేదు. ఎక్కడ చూసినా రెడ్‌బుక్ పాలనే కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆఈ గణనీయమైన పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. వైసీపీ యుద్ధ వాతావరణంలోనే పుట్టిన పార్టీ.. అంతేకాదు పార్టీ పుట్టిన తర్వాత పదేళ్లపాటు మనం యుద్ధ వాతావరణంలోనే ఉన్నామని గుర్తుచేశారు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. పీఏసీ సమావేశంలో నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పొలిటికల్ అడ్వైజరీ కమిటీ- పార్టీలో అత్యున్నతమైనది. ఇందులో తీసుకునే నిర్ణయాలు పార్టీ దశ, దిశను నిర్ణయిస్తాయి. ప్రతి అంశం మీద పార్టీకి దిశా నిర్దేశర చేస్తుంది. వివిధ అంశాల మీద సమగ్రంగా చర్చిస్తూ, పార్టీకి సూచనలు చేస్తుంది. పార్టీ ఏం చేయాలన్న దానిపైన కూడా తగిన ఆలోచనలు చేస్తుంది.. సలహాలు ఇస్తుందన్నారు.. ఇప్పుడు పార్టీని పునర్ నిర్మించే కార్యక్రమంలో భాగంగా వివిధ బాడీలను నిర్మిస్తూ వస్తున్నాం. జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు- నియోజకవర్గాలకు అబ్జర్వర్లు, పీఏసీ ఏర్పాటు- ఇలా అన్నిరకాలుగా పార్టీ నిర్మాణం అవుతోంది.. గ్రామస్థాయికి కూడా పార్టీ వెళ్లాలి.. బూత్ లెవల్ కమిటీలు కూడా ఏర్పాటుచేసుకోవాలి.. వచ్చే ఆరు నెలల్లో మొత్తం నిర్మాణం పూర్తికావాలని ఆదేశించారు. ప్రజల తరఫున మనం పోరాటాలు ఇప్పటికే మొదలుపెట్టాం. పోరాటాలు ముమ్మరం చేస్తాం అన్నారు వైఎస్ జగన్.. ప్రజల తరఫున గొంతు విప్పాలి. అందరూ ప్రజల తరఫున మాట్లాడాలన్న ఆయన.. పార్టీ అధికారంలోకి వస్తుంది.. మరింతగా ప్రజలకు సేవలందిస్తుందన్నారు.. పార్టీకి పెద్దగా మీడియా లేదు.. కానీ, టీడీపీకి పత్రికలు, అనేక ఛానళ్లు ఉన్నాయి.. సోషల్ మీడియాలో వారికి ఉన్మాదులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామస్థాయిలో కార్యకర్తను తయారుచేయాలి. అన్యాయాలను ఎదిరించడానికి, ప్రజల ముందు పెట్టడానికి ఫోన్ అనే ఒక బ్రహ్మాండమైన సాధానాన్ని వాడుకోవాలని సూచించారు.. కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వచ్చినప్పుడు మనపై ఇప్పటి మాదిరిగానే తప్పుడు ప్రచారాలు, దుర్మార్గపు ప్రచారాలు చేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడిపై వ్యతిరేకతను మూసేయడానికి ప్రయత్నిస్తున్నారు.. రాష్ట్రాన్ని ఒక భయంలో పెట్టి, పాలన కొనసాగించాలన్న చంద్రబాబు నాయుడి ధోరణిపై కచ్చితంగా ప్రజలు తగిన రీతిలో స్పందిస్తారన్నారు.. చంద్రబాబు పెడుతున్న కేసులకు ఏమవుతుంది..? జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు అన్నారు జగన్.. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితులు లేకుండా చేశారని గుర్తుచేసుకున్నారు.. ఈ ప్రభుత్వం ఎన్నికేసులు పెడితే, ప్రజలు అంతా స్పందిస్తారని తెలిపారు.. ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, పన్నాగాలు తాత్కాలికం.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మన చేసే పోరాటాలు, ప్రజా సమస్యలపట్ల స్పందిస్తున్న తీరును ప్రజలు గుర్తిస్తారు. ఈ మూడు సంవత్సరాలు కూడా ప్రజల్లోకి ఉధృతంగా వెళ్లాలి.. ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నించాలి, పోరాటంచేయాలి.. ఎలాంటి రాజీపడొద్దు అంటూ దిశానిర్దేశర చేశారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..

# హిందువులు లక్ష్యంగా ఉగ్రదాడి

గురిచేసింది. ఈ దాడిని ప్రధాని నరేంద్రమోడీ సహా అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ ఖండించారు. దాడికి పాల్పడినవారిని ఖచ్చితంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని మోడీ ఆదేశాల మేరకు హోం మంత్రి అమిత్ షా ఘటనా స్థలానికి బయలుదేరారు. అయితే, పక్కా ప్లాన్ ప్రకారమే ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు టూరిస్టులపై దగ్గర నుంచి కాల్పులు జరిపారు. పేరు, మతం అడుగుతూ, ఐడెంటిటీ- కార్డులు చెక్ చేస్తూ చంపేశారు. ఈ దాడికి సంబంధించిన భయంకరమైన నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. కర్ణాటకలోని శివమొగ్గకు చెందిన ఒక వ్యక్తిని కాల్చి చంపిన తర్వాత, -టెర్రరిస్టులు అతడి భార్యతో మాట్లాడుతూ.. 'మోడీకి వెళ్లి ఈ విషయం చెప్పు' అని అన్నాడు. ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశాడు. శివమొగ్గకు చెందిన కుటుంబం సెలవుల్లో కాశ్మీర్ విహారయాత్రకు వెళ్లింది. మంజునాథ్ అతడి భార్య పల్లి, కొడుకుతో కాశ్మీర్ లోయకు వెళ్లారు. దాడికి సంబంధించిన విషయాలను పల్లవి వివరించారు. మేము ముగ్గురం - నేను, నా భర్త మరియు మా కొడుకు - కాశ్మీర్‌కు వెళ్ళాము. ఇది మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో జరిగిందని నేను అనుకుంటున్నాను. మేము పహల్గామ్‌లో ఉన్నాము. అతను నా కళ్ళ ముందు అక్కడికక్కడే మరణించాడని కన్నీటి పర్యంతమైంది. ఇది ఇప్పటికీ చెడు కలలా ఉందని అన్నారు. దాడి జరిగిన వెంటను స్థానికులు తమకు సాయం చేయడానికి వచ్చారని పల్లవి చెప్పింది. తనను ముగ్గురు స్థానికులు రక్షించినట్లు- చెప్పారు. దాడిలో హిందువుల్ని లక్ష్యంగా చేసుకున్నారని ఆమె వెల్లడించారు. ముగ్గురు నలుగురు వ్యక్తులు మాపై దాడి చేశారు. నా భర్తను చంపారు, నన్ను కూడా చంపేయాలని టెర్రరిస్టులతో నేను అన్నాను. వారిలో ఒకడు, నేను నిన్ను చంపను, వెళ్లి మోడీకి ఈ విషయం చెప్పండని అన్నాడు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఒక పోస్ట్‌లో దాడిని ఖండించారు. బాధితులకు కర్ణాటక ప్రభుత్వం నుంచి సాయం చేస్తామని, అండగా నిలుస్తామని అన్నారు.

# సిటీలో ఈ సిగిరెట్స్ దందా...

- 'ఎస్ఐడీ' పేరుతో వాట్సాప్ గ్రూప్




**హైదరాబాద్, ఏప్రిల్ 22, ( వెలుతురు)**
హైదరాబాద్ నగరంలో మరో కొత్త దందా ఊపందుకుంది. ఓవైపు హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చేందుకు.. మాదకద్రవ్యాల సరఫరాపై ప్రభుత్వం, పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ.. కేటుగాళ్లు మాత్రం కొత్త కొత్త మార్గాలు వెతుక్కుంటున్నారు. తాజాగా.. నగరంలో పెద్ద ఎత్తున నిషేధిత ఈ-సిగరెట్లను విక్రయిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సాదిక్ అలాని, అనిల్ అలాని అనే ఇద్దరు సోదరులు 'ఎస్ఐడీ' పేరుతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, దాని ద్వారా ఈ దందాను గుట్టుగా సాగిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా ఏకంగా 500 మందికి పైగా సభ్యులను ఈ గ్రూప్‌లో చేర్చి.. గుట్టుచప్పుడు కాకుండా తమ దందాను కొనసాగిస్తున్నట్టు బయటపడింది.గత కొన్ని రోజులుగా.. ఈ ముఠా కార్యకలాపాలపై నిఘా ఉంచిన పోలీసులు.. కొత్త స్టాక్ తెప్పించినప్పుడల్లా వాట్సాప్ గ్రూప్‌లో ప్రకటనలు పెట్టేవారని గుర్తించారు. కొనుగోలుదారులు నేరుగా వారికి కాకుండా.. వారి కుటుంబ సభ్యుల ఖాతాలకు యూపీఐ, వాలెట్, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ల ద్వారా డబ్బులు పంపేవారు. ఈ వ్యవహారంలో న్యూఢిల్లీకి చెందిన అమిత్, ముంబైకి చెందిన వసీం అనే వ్యక్తులు ప్రధాన సరఫరాదారులుగా వ్యవహరిస్తున్నారని తేలింది. పెద్ద మొత్తంలో నగదు లావాదేవీల కోసం హవాలా మార్గాలను కూడా ఉపయోగించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. డెలివరీ కోసం ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ.. ర్యాపిడో, ఉబర్ వంటి రైడ్ షేరింగ్ సర్వీసులతో పాటు డీటీడీసీ కొరియర్ ద్వారా ఈ-సిగరెట్లను సరఫరా చేస్తున్నట్టు తేలింది.ఈ ముఠాకు ఖాతాదారులుగా ఉన్న 13 మంది విద్యార్థులను పోలీసులు గుర్తించగా.. ట్రాన్సాక్షన్ల ఆధారంగా 400 మందికి పైగా వినియోగదారులను గుర్తించే పనిలో పడ్డారు. పోలీసులు దాడి చేసి 7 కాటన్ బాక్సుల్లో ఉన్న 1217 పీస్ల ఈ-సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా.. నిందితుల వద్ద నుంచి భారీగా విదేశీ కరెన్సీని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 18,440,225 అమెరికన్ డాలర్లు, 100 కెనడియన్ డాలర్లు ఉన్నట్టు తెలిపారు.రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ బ్యూరో (టీజీ న్యాబ్)కు ప్రత్యేక అధికారాలు ఇవ్వటంతో పాటు.. అవసరమైన సిబ్బంది, అత్యాధునిక వాహనాలను సమకూర్చింది. దీని ఫలితంగా టీజీ న్యాబ్ అధికారులు నగరంలోకి వివిధ మార్గాల ద్వారా మాదకద్రవ్యాలు ప్రవేశిస్తున్న సమాచారాన్ని ముందే పసిగట్టి, నిందితులను పట్టుకుంటున్నారు.ఈ-సిగరెట్ అనేది సాధారణ సిగరెట్ లేదా పెన్ను ఆకారంలో ఉండే ఒక ఎలక్ట్రానిక్ పరికరం. ఇందులో పొగాకు ఉండదు. అయితే, వివిధ రకాల ఫ్లేవర్లతో కూడిన నికోటిన్ ద్రావకాన్ని ఉపయోగిస్తారు. వైద్య నిపుణులు హెచ్చరిస్తున్న ప్రకారం.. ఈ ద్రావకంలో వినియోగించే రసాయనాలు ఆరోగ్యానికి అత్యంత హానికరం. ఈ-సిగరెట్ తాగే సమయంలో, నికోటిన్ ద్రావకం వేడి చేయబడి పొగ రూపంలో ఊపిరితిత్తుల్లోకి చేరుతుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ప్రకటించిన ప్రకారం.. ఈ-సిగరెట్ల వినియోగం వల్ల క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు రావడంతో పాటు డీఎన్ఏ దెబ్బతినే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, మెదడు పనితీరు మందగించడం, కండరాల సంబంధిత సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, ఈ-సిగరెట్ల వ్యాప్తిని అరికట్టడానికి పోలీసులు మరింత కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

# భర్తలను చంపేస్తున్నారు...

## మహిళలకు ఏమైంది...



**హైదరాబాద్, ఏప్రిల్ 22, ( వెలుతురు)**
ఈ మధ్య తెలుగు రాష్ట్రాలతో పాటు.. దేశవ్యాప్తంగా కొందరు పురుషులు వారి భార్యలకు బలయ్యారు. అయితే భార్యల చేతిలో.. లేకపోతే కాంట్రాక్ట్ కిల్లర్స్ చేతిలో భర్తలు చనిపోయారు. కొందరు ప్రాణాలతో భయటపడి.. పోలీసులను అశ్రయించారు. అయితే.. అసలు భార్యాభర్తలు చంపుకునే వరకు ఎందుకు వెళ్తున్నారు.10 ముఖ్యమైన అంశాలు..అక్రమ సంబంధాలు.. భార్యకు వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడటం, ఆ సంబంధానికి భర్త అడ్డుగా ఉండటంతో అతన్ని చంపడానికి ప్రేరేపించవచ్చు. ఇటీవల వరంగల్‌లో వైద్యుడిపై దాడి, అతను చనిపోవడం ఇందుకు ఉదాహరణ.గృహ హింస.. భర్త నుండి భార్య నిరంతరం శారీరక, మానసిక లేదా లైంగిక హింసను ఎదుర్కొంటుంటే.. విసిగిపోయి ప్రాణాపాయ స్థితిలో ఆమె భర్తను చంపే అవకాశం ఉం.ఆర్థిక సమస్యలు.. తీవ్రమైన ఆర్థికఇబ్బందులు, భర్త బాధ్యతారాహిత్యం లేదా ఇతర ఆర్థిక కారణాల వల్ల భార్య భర్తను చంపడానికి పాల్పడవచ్చు.వంశపారంపర్య వివాదాలు.. కుటుంబ ఆస్తులు లేదా ఇతర వంశపారంపర్య విషయాలలో తలెత్తే ఘర్షణలు హత్యకు దారితీయవచ్చు. ఇందుకు ఉదాహరణ.. కర్ణాటక మాజీ డీజీపీ ఉదంతం.మానసిక సమస్యలు.. భార్య తీవ్రమైన మానసిక రుగ్మతలతో బాధపడుతుంటే.. ఆమె ఏమి చేస్తుందో తెలియని స్థితిలో భర్తను చంపే అవకాశం ఉంది. ఇలాంటి ఘటనలు ఏపీలో కొన్ని జరిగాయి.ఆస్తి, డబ్బు.. భర్త ఆస్తిని లేదా డబ్బును పొందాలనే దురుద్దేశంతో భార్య అతన్ని చంపవచ్చు. గతేడాది హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని అతని భార్య వేరే సాయంతో కర్ణాటకలో హత్య చేసింది. డబ్బులు కోసం చంపినట్టు విచారణలో వెల్లడైంది.దూషణ, వేధింపులు.. భర్త నిరంతరం దూషించడం, అవమానించడం లేదా వేధించడం వంటి కారణాల వల్ల భార్య తీవ్రమైన ఆగ్రహానికి లోనై హత్య చేయవచ్చు.బలవంతపు వివాహం.. ఇష్టంలేని వ్యక్తితో బలవంతంగా వివాహం చేయడం వల్ల ఏర్పడే అసంతృప్తి, ద్వేషం హత్యకు దారితీయవచ్చు. అప్పుడు పెళ్లి చేసుకున్న యువతి లేదా మహిళ.. తన భర్తను చంపేవరకు వెళ్లవచ్చు. ఇలాంటి ఘటనలు కూడా గతంలో జరిగాయి.ఇటీవలి కొన్ని సంఘటనలు ఈ సమస్య యొక్క తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో ఒక మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను చంపి, అతని శరీరాన్ని ముక్కలుగా నరికి ట్రాలీ బ్యాగ్‌లో దాచిపెట్టింది.వివాహం జరిగిన రెండు వారాలకే ఒక మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను చంపడానికి కాంట్రాక్ట్ కిల్లర్‌ను నియమించింది. ఇలాంటి సంఘటనలు భార్యలు భర్తలను చంపడానికి గల సంక్లిష్టమైన కారణాలను వెలుగులోకి తెస్తున్నాయి.

# మంచినీటి ఎద్దడి తట్టుకొనేందుకు తీవ్ర కసరత్తు

**హైదరాబాద్, ఏప్రిల్ 22, ( వెలుతురు)**
హైదరాబాద్ నగరంలో వేసవి కష్టాలు మొదలవుతున్నాయి. మోటార్లతో నల్లా నీటిని తీసుకుంటే జరిమానాలు విధిస్తామని ఇప్పటికే హైదరాబాద్ వాటర్ బోర్డు ప్రకటించింది.కొన్నిచోట్ల భూగర్భ జలాలు తగ్గుతున్నాయి. అలాంటి సమయంలో స్థోమత ఉన్న వాళ్లు వాటర్ ట్యాంకర్లు తెప్పించుకుంటున్నారు.నగరంలో ఇంటింటికీ నీరివ్వడంతో పాటూ, ట్యాంకర్లు కూడా పంపుతోంది హైదరాబాద్ మెట్రోపాలిటిన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు. అంతా ఓకే కానీ, వారికి ఆ నీరు ఎక్కడ నుంచి వస్తుంది?భూగర్భంలో నుంచి అయితే భూ యజమానులు ఇప్పటికే తోడి వాడుకుంటున్నారు, అమ్ముకుంటున్నారు. మరి ఇన్ని లక్షల, కోట్ల లీటర్ల నీటిని హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి ఎక్కడి నుంచి తెస్తోంది?హైదరాబాద్ నగరానికి ప్రధానంగా నీరు అందించేది కృష్ణా నదే. హైదరాబాద్ నగరం కృష్ణా బేసిన్‌లోనే ఉంది. ప్రస్తుతం ఈ నగరానికి వచ్చే నీటిలో సగం వరకూ ఆ నది నుంచే వస్తున్నాయి. ఆ తరువాత స్థానంలో గోదావరి ఉంటుంది.ప్రస్తుతం హైదరాబాద్ నగరానికి నీరు ఎలా వస్తుందో ఈ పట్టిక చూస్తే అర్థమవుతుంది.ఒకప్పుడు హైదరాబాద్ నగరంలో నీటి కోసం ఎక్కువగా జంట జలాశయాలపైనా, తరువాత మంజీరపైనా ఆధారపడే వారు. క్రమంగా ఒక్కో నీటి వనరూ పెరుగుతూ వచ్చింది.స్వాతంత్ర్యానికి ముందే నిజాం కాలంలో నిర్మించిన జంట జలాశయాల నుంచి రోజుకు 40 మిలియన్ గాలన్లు తీసుకోగల సామర్థ్యం ప్రస్తుతం ఉంది. అయితే ప్రస్తుతానికి ఆ నీటిని వాడటం లేదు.తరువాత నిర్మించిన సింగనూరు నుంచి మాత్రం పూర్తి సామర్థ్యంలో నీరు వస్తోంది. అక్కడి నుంచి 75 మిలియన్ గాలన్లు, మంజీర నుంచి 45కి గానూ 30 మిలియన్ గాలన్ల నీరు తీసుకుంటున్నారు వాటర్ బోర్డు అధికారులు.ఇక అక్కంపల్లి నుంచి కృష్ణా నీరు, ఎల్లంపల్లి నుంచి గోదావరి నీరు వస్తూనే ఉంది. వీటిలో జంట జలాశయాల నీరు పూర్తిగా గ్రావిటీతో పారతాయి. సింగనూరు, మంజీర నీటికి కొంచెం గ్రావిటీ, కొంచెం పంపింగ్ అవసరం పడుతుంది. ఇక కృష్ణా, గోదావరి నీరు పూర్తిగా పంపింగ్ మీదనే ఆధారపడి ఉంటాయి.ఆయా మార్గాల్లో నీటిని హైదరాబాద్ శివార్లలోని వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు తీసుకువస్తారు. అక్కడ శుద్ధి చేసిన నీటిని నాలాలు (కుళాయిలు), ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తోంది వాటర్ బోర్డు.ఈ పద్ధతిలో హైదరాబాద్ నగరానికి రోజుకు దాదాపు 1,800 మిలియన్ లీటర్లు లేదా 63.57 మిలియన్ క్యూబిక్ అడుగుల నీరు సరఫరా చేస్తున్నారు. దాదాపు 13 లక్షల కనెక్షన్లకు ఈ నీరు అందిస్తోంది.2025 మార్చి నాటికే కృష్ణా, గోదావరి నదులపై ఉన్న ప్రాజెక్టుల నీటి మట్టాలు తగ్గుముఖం పట్టాయి. కానీ పూర్తిగా అడుగంట లేదు.ఆయా జలాశయాల పూర్తి సామర్థ్యం వరకూ నీరు తీసుకోవచ్చు. ప్రస్తుతం నాగార్జునసాగర్ నుంచి అత్యవసరంగా తోడటానికి కూడా సిద్ధంగా ఏర్పాట్లు చేసుకుంటోంది వాటర్ బోర్డు.సాగర్‌లో 510 అడుగుల దగ్గర కూడా నీరు తీసుకునే ఏర్పాటు ఉంది.ప్రస్తుతానికి హైదరాబాద్ నగరానికి భయంకరమైన తాగునీటి ఎద్దడి వచ్చే అవకాశమైతే కనిపించడం లేదు కానీ, భవిష్యత్తు అవసరాల కోసం గోదావరి నీటిని మరింత తెప్పించేలా ప్రణాళిక వేశాయి ప్రభుత్వాలు.అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైఖరి కంటే కాస్త భిన్నంగా ఉంది కాంగ్రెస్ వైఖరి. గోదావరి నుంచి రెండో విడత నీరు తెచ్చేలా జీడీడబ్ల్యుఎస్ ఫేజ్ 2 ప్రారంభించడానికి 2024 ఆగస్టులో పాలనా అనుమతులు ఇచ్చింది ప్రభుత్వం. ముఖ్యంగా కాళేశ్వరంలో భాగమైన మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీరు తీసుకునేలా ప్రణాళిక వేస్తున్నారు.ముందుగా మల్లన్న సాగర్‌కు వచ్చిన గోదావరి నీటిని, అక్కడి నుంచి ఘనపురం పంప్ హౌస్‌కి తెస్తారు. అక్కడ నుంచి జంట జలాశయాల్లోకి నీరు తేవాలని ప్రస్తుత ప్రభుత్వ ఆలోచన. ఇదే నీటిని తరలించడం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తలపెట్టిన కేశవరాన్ని రద్దు చేసి, ఆ స్థానంలో ఈ ప్రతిపాదన చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.




ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ప్రారంభం అయింది. అది పూర్తయితే, మరో 25 ఏళ్లు హైదరాబాద్ నగర తాగునీటికి ఢోకా ఉండదని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది.మరోవైపు పాతబడిన మంజీర పైపులైన్ కూడా పునరుద్ధరించే యోచనలో ఉంది రాష్ట్ర ప్రభుత్వం.నగరానికి మరీ బెంగళూరు తరహా నీటి కష్టాలు వచ్చే అవకాశం లేకపోయినా, నీటి వృథా చాలా ఎక్కువగా ఉందని ఆందోళన చెందుతున్నారు వాటర్ బోర్డు అధికారులు.మరోవైపు హైదరాబాద్ నగరంలో భూగర్భ జలాలు పెద్ద ఎత్తున పడిపోవడం వల్ల వాటర్ బోర్డుపై డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా భారీ నిర్మాణాలు అధికంగా నీరు వాడటం కూడా ఈ తగ్గుదలకు ఒక కారణంగా కనిపిస్తోంది.

# కాశ్మీర్‌లో పెట్రేగిని ముష్కరులు

- కాల్పుల్లో 27 మంది పర్యాటకలు మృతి
- మరో 20 మంది పరిస్థితి విషమం

**శ్రీనగర్,ఏప్రిల్22( వెలుతురు):**
జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. హిందూ పర్యాటకులు లక్ష్యంగా జరిపిన కాల్పుల్లో 27మంది బలయ్యారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యటకులను అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. అనంతరం విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా.. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమాచారం. తొలుత మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ.. ప్రస్తుతం 27కి చేరినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. కాల్పుల ఘటనతో పహల్గాం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యటకులు సైతం సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడారు. అమిత్ షా ఉన్నతస్థాయి విచారణచేపట్టారు. అనంతరం ఆయన ఘటనా స్థలికి బయలు దేరారు.

## సిఐడి కార్యాలయానికి మాజీ చీఫ్ పిఎస్ఆర్


**విజయవాడ ఏప్రిల్22( వెలుతురు):**
ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులను పోలీసులు విజయవాడలోని సీఐడీ కార్యాలయానికి తీసుకొచ్చారు. ముంబయి నటి జత్వానీ కేసులో మంగళవారం ఉదయం ఆయన్ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. పీఎస్ఆర్ ఆంజనేయులతో పాటు– పలు కీలక పత్రాలను పోలీసులు వెంట తీసుకొచ్చారు. జత్వానీ కేసు వ్యవహారంలో ఆయన్ను లోతుగా విచారించనున్నారు. మరోవైపు పీఎస్ఆర్ ఆంజనేయులపై మరో కేసు నమోదైంది. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఉన్న కేఆర్ సూర్యనారాయణను తుపాకీతో బెదిరించారంటూ గుంటూరు సీఐడీ పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికతో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్22( వెలుతురు):**
హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నగరంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు మంగళవారం ప్రకటించారు. హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో ఏప్రిల్ 23 నుంచి ఏప్రిల్ 25 వరకు ఉదయం 6:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ప్రధానంగా జిహెచ్ఎంసి వైపు వచ్చే రహదారుల్లో ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ డైవర్ట్ చేశారు.

# నిద్రపోతున్న నిఘా

- సెక్రటేరియెట్ లో నకిలీ ఉద్యోగులు




**హైదరాబాద్,ఏప్రిల్22( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నకిలీ ఉద్యోగుల చొరబాటు కలకల సృష్టిస్తోంది. తాజా వెలుగులోకి వచ్చిన నకిలీ ఉద్యోగుల వ్యవహారం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తీవ్రంగా కలవరపెడుతోంది. గతంలోనూ సచివాలయంలో భద్రతా లోపాలపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. ఈ తాజా ఘటన అధికారులను మరింత ఆందోళన కలిగిస్తోంది. దీంతో.. సచివాలయం యొక్క సమగ్ర భద్రతా వ్యవస్థపై ప్రభుత్వం లోతుగా దృష్టి సారించింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో నిఘా ఏర్పాట్లపై సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) అత్యంత నిశితంగా పరిశీలించింది.గతంలో గుర్తు తెలియని వ్యక్తులు సచివాలయంలోకి చొరబడటం, కీలకమైన సమాచారం లీక్ కావడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి తరచూ రాకపోకలు సాగించే కీలకమైన మార్గాల్లో సీసీ కెమెరాలు లేకపోవడం జీఏడీ అధికారుల ఆగ్రహానికి కారణమైంది. భద్రతా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రత్యేక రక్షణ దళం (ఎస్పీఎఫ్) యొక్క నిర్లక్ష్యంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుతం సచివాలయంలో 246 సీసీ కెమెరాలు పనిచేస్తుండగా.. భద్రతా లోపాలను పూడ్చేందుకు మరో 30 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.ముఖ్యమంత్రి రాకపోకల మార్గాలతో పాటు, అత్యంత కీలకమైన ఆరో అంతస్తులో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో నిర్ణయం తీసుకుంది. ఇకపై, సాధారణ ప్రజలు లోపలికి అనుమతించబడే సౌత్ ఈస్ట్ గేటుతో పాటు, అంతర్గత ప్రవేశ ద్వారాల వద్ద కూడా మరింత కఠినమైన, సమగ్రమైన తనిఖీలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం సచివాలయంలో ఎస్పీఎఫ్ రెండు-అంచెల భద్రతా వలయాన్ని పర్యవేక్షిస్తున్నప్పటికీ.. నకిలీ ఉద్యోగుల చొరబాటు, గతంలో జరిగిన భద్రతా ఉల్లంఘనల నేపథ్యంలో ఈ భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.ఈ మేరకు త్వరలోనే ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు వెలువడే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి యొక్క భద్రతా విషయంలో ఎలాంటి చిన్నపాటి అలసత్వాన్ని కూడా సహించేది లేదని ప్రభుత్వం స్పష్టమైన సంకేతాలు పంపుతోంది. ఈ పరిణామాలు సచివాలయంలో సమూలమైన భద్రతా పునర్వ్యవస్థీకరణకు దారితీసే అవకాశం ఉంది. గతంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందిఫిబ్రవరిలోనూ ఒక వ్యక్తి తహసీల్దార్ నకిలీ ఐడీ కార్డుతో సెక్రటేరియట్‌లోకి ప్రవేశించి పట్టుబడ్డాడు. అంతకు కొద్ది రోజుల ముందే మరొక వ్యక్తి రెవెన్యూ శాఖ ఉద్యోగిగా నకిలీ ఐడీతో లోపలికి వెళ్లాడు. మరోవైపు... సెక్రటేరియట్ పైభాగంలో డ్రోన్ ఎగురవేస్తున్న ఇద్దరు వ్యక్తులను భద్రతా సిబ్బంది పట్టుకున్నారు. తాజాగా.. ఒక వ్యక్తి తన వ్యక్తిగత వాహనంపై ప్రభుత్వ వాహన స్టిక్కర్‌ను ఉపయోగించి సెక్రటేరియట్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తూ పట్టుబడ్డాడు. అతనికి సచివాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి సహాయం చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

## కొంప ముంచిన ఆకాల వర్షాలు

**హైదరాబాద్, ఏప్రిల్22( వెలుతురు):**
ఆరుగాలం కష్టమంతా వృధా అయింది. రాత్రింబవళ్లు పడిన శ్రమంతా నీటిపాలైంది. అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది. వరణుడి ప్రకోపం.. రైతులకు తీరని శోకాన్ని కలిగించింది. తెలుగు రాష్ట్రాల్లో ఓవైపు భానుడి భగభగలతో ప్రజలు ఉక్కపోతకు గురవుతుంటే.. మరోవైపు ఈదురుగాలతో కూడిన వడగళ్ల వర్షాలు రైతుల్ని దెబ్బతీస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట పనికి రాకుండా పోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.నాగర్ కర్నూల్ జిల్లాలో మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. అచ్చంపేట మండలం లింగోటంలో మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. మరోవైపు కోతకు వచ్చిన వరి నేలవాలగా, కల్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. అప్పులు చేసి పంటకు పెట్టుబడిగా పెడితే.. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతన్నలు వాపోతున్నారు.వరంగల్, ములుగు, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ జిల్లాల్లో అకాల వర్ష బీభత్సంతో ఊహించని నష్టం వాటిల్లింది. పంట మొత్తం వర్షార్పణమైంది. వరి, మామిడి, మొక్కజొన్న, మిర్చి పంటలు నీటిపాలయ్యాయి. కళ్లెదుటే ధాన్యం నీళ్లలో కొట్టుకుపోవడంతో కర్షకులు కన్నీటిపర్యంతమయ్యారు. సుమారు 21 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాలు చేశారు. ఆరబోసిన ధాన్యం తడవడంతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.వికారాబాద్ జిల్లా పరిగిలో ఈదురు గాలులతో వర్షం బీభత్సం సృష్టించింది. పలు చోట్ల భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో జనాలు భయాందోళనకు గురయ్యారు. ఈదురు గాలుల ధాటికి పలు చోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపడ్డాయి.కర్నూలు జిల్లాలో పిడుగుపాట్లూ కలకలం రేపాయి. ముగ్గురు మృతి చెందారు. వేరువేరు చోట్ల జరిగిన ఈ ప్రమాదాల్లో స్థానికంగా విషాదం నెలకొంది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇద్దరు.., ఆలూరు నియోజకవర్గంలో మరొకరు మృతి చెందారు.

# పట్టువదలని విక్రమార్కుడు సాయిచైతన్య

- ఆరేళ్ల కష్టానికి ఫలితం దక్కించిన ఆదిలాబాద్ బిడ్డ
- వరంగల్ సాయిశివాణికి 20 వ ర్యాంక్







**ఆదిలాబాద్, ఏప్రిల్22( వెలుతురు):**
జీవితంలో సక్సెస్ అనేది ఊహించినంత ఈజీగా రాదు. ఊరికే ఎవరూ సక్సెస్ అయిపోరు. గోల్ ఎంత పెద్దదైనా దానికి తగిన ప్లానింగ్, ఇంప్లిమెంటేషన్, ఎగ్జిక్యూషన్ ఉంటేనే విజయం సొంతం అవుతుంది. లక్ష్యం కోసం ఒకటి రెండు సార్లు ప్రయత్నించి ఇక మనతో కాదులే అని ట్రాక్ మారేవాళ్లే ఎక్కువగా ఉంటారు. కానీ ఎంచుకున్న లక్ష్యంపైనే గురిపెట్టి చావో రేవో తేల్చుకునేలా పోరాటం చేసేవారినే విజయం వరిస్తుంది. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సాయి చైతన్యది కూడా ఇదే స్టోరీ. తండ్రి కానిస్టేబుల్. తల్లి టీచర్. తల్లిదండ్రుల నుంచి వచ్చిన ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. పోరాడి చివరికి ఆల్ ఇండియా స్థాయిలో సత్తా చాటాడు. హా.. ఏముందిలే.. తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగులు.. డబ్బు, సౌకర్యాలు ఉంటాయి.. జాబ్ కొట్టడం పెద్ద కష్టమేం కాదు అనేవాళ్లు ఉండవచ్చు. కానీ అదెంత కష్టమో ఒక్కో ర్యాంకర్‌ను కదిపితే తెలుస్తుంది. ఎక్కడా డైవర్ట్ కాకుండా.. క్రమపద్ధతిలో హార్డ్ వర్క్, స్మార్ట్ వర్క్ చేయడంలోనే ఉంది సక్సెస్. అదే చేసి చూపించాడు సాయి చైతన్య. సివిల్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా 68వ ర్యాంక్ సాధించిన సాయి చైతన్య ఆదర్శంగా నిలిచాడు. సివిల్స్ లో 68వ ర్యాంకు రావడం నా ఆరేళ్ల కష్టానికి దక్కిన ఫలితం. ఎంతో కష్టపడి చదివాను.. ఐదుసార్లు విఫలమయ్యాను. ఎక్కడా నిరుత్సాహపడలేదు. పట్టు వదలలేదు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల ఆశీస్సులతో ఈ విజయం సాధ్యమైంది. అదిలాబాద్ గిరిజన ప్రాంతం నుంచి వచ్చిన నాకు క్లిష్ట పరిస్థితులు తెలుసు. మాది ఉట్నూర్ దగ్గర చిన్న ఏజెన్సీ ప్రాంతం. ఫెయిల్ అయ్యానని నిరుత్సాహ పడకుండా కృషి చేశా. విజయం సాధించా. 68 ర్యాంక్ వస్తుందని నేను అనుకోలేదు. రిజల్ట్ రావడం చాలా హ్యాపీగా ఉంది. పేదల కోసం గవర్నెన్స్ లో భాగం అవుతా. మా తండ్రి కానిస్టేబులు.. అమ్మ గవర్నమెంట్ టీచర్. వారి ప్రోత్సాహంతో ఈ విజయం సాధించానని సాయి చైతన్య తెలిపాడు. యూపీఎస్సీ నిర్వహించిన సివిల్స్ పరీక్షల ఫలితాలల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. కానిస్టేబుల్ కొడుకు కలెక్టర్ ఉద్యోగానికి ఎంపిక కావడంపట్ల రాష్ట్రవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.సివిల్స్ ఫలితాల్లో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కానిస్టేబుల్ కొడుకు సివిల్స్ కు ఎంపిక కావడంతో జిల్లా వ్యాప్తంగా సంబరాలు మొదలయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు చెందిన హేడ్ కానిస్టేబుల్ జాదవ్ గోవింద్ కొడుకు చైతన్య జాదవ్ సివిల్స్ లో 68 ర్యాంక్ సాధించాడు. దీంతో ఊట్నూరులో ఆనందోత్సవాలు మొదలయ్యాయి. తండ్రి కానిస్టేబుల్ అయినప్పటికీ కొడుకు కష్టపడి కలెక్టర్ కు ఎంపిక కావడం గర్వకారణంగా ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. సాధారణ కానిస్టేబుల్ కొడుకు కలెక్టర్ కావడం గర్వకారణం అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యూపీఎస్సీ ఫలితాల్లో వరంగల్ కు చెందిన ఇట్టబోయిన సాయిశివాణి జాతీయ స్థాయిలో 11వ ర్యాంక్ తో సత్తా చాటింది. వరంగల్ నగరంలోని ఇట్టబోయిన రాజ్‌కుమార్, – రజితల ప్రథమ పుత్రిక ఇట్టబోయిన సాయిశివాణి జాతీయస్థాయిలో టాప్ 20 ర్యాంకు సాధించి గర్వకారణంగా నిలిచింది. జాతీయ స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్ల శ్రమకు తగిన ఫలితం దక్కిందని, తమ కూతురు కలెక్టర్ కాబోతుందంటూ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీకి మరో కేంద్రమంత్రి పదవి..

**విజయవాడ, ఏప్రిల్22( వెలుతురు):**
అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకు ప్రధాని మోదీ మే 2న శంకుస్థాపన చేయనున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ కానున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జల వనరుల శాఖ మంత్రి, న్యాయశాఖ మంత్రులతో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు, ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు.ఏపీలో రాజకీయంఆసక్తిగా మారుతోంది. కూటమి పార్టీల మధ్య చక్కటి సమన్వయం కొనసాగుతోంది. మూడు పార్టీలు కలిసి నడుస్తూనే.. ఎవరికి వారిగా బలపడాలని చూస్తున్నాయి. మరోవైపు బిజెపి ఏపీ నుంచి జాతీయస్థాయిలో రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోంది. త్వరలో ఏపీ బీజేపీకి కొత్త అధ్యక్షుడిని నియమించనుంది. ఇంతలో ఏపీకి మరో కేంద్రమంత్రి పదవి ఇవ్వాలని భావిస్తోంది. అయితే అది ఆ రెండు పార్టీలకు కాకుండా.. తమ పార్టీ ఎంపీకి ఇచ్చేందుకు పావులు కదుపుతోంది. ఇటువంటి తరుణంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ కానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం సీఎం చంద్రబాబు యూరప్ పర్యటనలో ఉన్నారు. తిరుగు ప్రయాణంలో భాగంగా ఆయన ఢిల్లీ చేరుకొనున్నారు.రాజధాని పునర్నిర్మాణ పనులకు ప్రధాని మోదీ మే 2న శంకుస్థాపన చేయనున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ కానున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జల వనరుల శాఖ మంత్రి, న్యాయశాఖ మంత్రులతో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలు, ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అయితే హోం మంత్రి అమిత్ షా తో భేటీ మాత్రం రాజకీయ అంశాల కోసమేనని చర్చ నడుస్తోంది. కేంద్ర మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు జరుగుతున్న సమయంలో.. దాని గురించి చర్చించేందుకే చంద్రబాబుతో అమిత్ షా భేటీ అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన రాజ్యసభ సీటు భర్తీకి.. ఎన్నిక జరగనున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సీటు బిజెపి పట్టుబడుతున్నట్లు సమాచారం. అయితే ఈ రాజ్యసభ సీటును దక్కించుకొని.. కేంద్ర మంత్రివర్గంలో ఏపీకి ప్రాతినిధ్యం కల్పిస్తారని ప్రచారం సాగుతోంది.అయితే ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ పదవికి విపరీతమైన పోటీ ఉంది. కానీ అనూహ్యంగా తమిళనాడు బీజేపీ నేత అన్నామలైకు అవకాశం ఇస్తారని బిజెపి వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. అన్నామలైను ఏపీ నుంచి రాజ్యసభకు నామినేట్ చేసి కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తారని తెలుస్తోంది. ఇప్పుడు చంద్రబాబు పర్యటన వేళ ఏపీ నుంచి రాజ్యసభ అభ్యర్థితో పాటుగా కేంద్రమంత్రిగా అవకాశం ఎవరికీ ఇవ్వాలనే అంశం పైన చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన నేపథ్యంలో రకరకాల చర్చ నడుస్తోంది. అయితే త్వరలో ప్రధాని ఏపీ పర్యటన దృష్ట్యా.. సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో చర్చిస్తారని తెలుస్తోంది.ఇప్పటికే ఏపీ నుంచి కేంద్ర మంత్రివర్గంలోముగ్గురికి చోటు దక్కింది. తెలుగుదేశం పార్టీ నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు.

బిజెపి నుంచి భూపతి రాజు శ్రీనివాస వర్మ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జనసేన నుంచి ఎవరికి చోటు దక్కలేదు. ఇటువంటి పరిస్థితుల్లో జనసేనకు ఒక మంత్రి పదవి ఇస్తారని ఇప్పటివరకు ప్రచారం నడిచింది. అయితే తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలను బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ఇప్పటికే అన్నాడీఎంకేతో పొత్తు ప్రకటన వచ్చింది. ఈ తరుణంలో అన్నామలైకు కేంద్ర మంత్రివర్గంలో చోటు ఇచ్చి.. రాజకీయంగా మరింత ప్రోత్సాహం అందించే అవకాశం ఉంది. మరి ఇంకా ఏం జరుగుతుందో? ఎలాంటి నిర్ణయాలు వస్తాయో? చూడాలి మరి.





# ట్రంప్ ఎఫెక్ట్... అమెరికాలో ఉద్యోగాలు ఫట్...

**న్యూయార్క్, ఏప్రిల్22( వెలుతురు):**
ఎవరు తవ్వుకున్న గోతిలో వారు పడతారు అనేది ఓ సామెత. కానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌చేపట్టిన చర్యలు చూస్తుంటే.. ఈ సామెత ఆ దేశానికి సరిగ్గా సరిపోయేలా ఉంది. ప్రపంచంలో అమెరికాను నంబర్ వన్‌గా నిలపాలనే ప్రయత్నంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఆ దేశంలోని ప్రజలు, ఉద్యోగులు, కంపెనీలకే ముప్పుగా మారుతున్నాయి.అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలు ప్రపంచ వాణిజ్య వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఆటోమోటివ్, భారీ వాహన తయారీ రంగాలను అనిశ్చితిలోకి నెట్టాయి. ఈ నేపథ్యంలో, స్వీడన్‌కు చెందిన ప్రముఖ వాహన తయారీ సంస్థ వోల్వో గ్రూప్ అమెరికాలోని తన మూడు కర్మాగారాల్లో 550 నుంచి 800 ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. మార్కెట్ అనిశ్చితి, ట్రక్కుల డిమాండ్ తగ్గుదల, మరియు సుంకాల వల్ల పెరిగిన ఉత్పత్తి ఖర్చులు ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు.వోల్వో గ్రూప్ ఈ ఉద్యోగ కోతలు అమెరికాలోని మూడు కీలక కర్మాగారాలను ప్రభావితం చేయనున్నాయి.
పెన్సిల్వేనియా, మకుంగీ: మాక్ ట్రక్స్ ప్లాంట్‌లో ఉద్యోగులు.
వర్జీనియా, డబ్లిన్: వోల్వో సంస్థ యొక్క తయారీ యూనిట్.
మేరీల్యాండ్, హేగర్స్టౌన్: వోల్వో యొక్క మరో తయారీ సైట్.
ఈ కర్మాగారాలు భారీ%-%డ్యూటీ ట్రక్కులు మరియు సంబంధిత ఆటోమోటివ్ ఉత్పత్తుల తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, సుంకాల వల్ల పెరిగిన ముడి పదార్థాల ధరలు మరియు తగ్గిన ఫ్రైట్ డిమాండ్ ఈ యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.ట్రంప్ పరిపాలన విధించిన సుంకాలు ప్రపంచ సరఫరా గొలుసులను అస్తవ్యస్తం చేశాయి. ఉక్కు, అల్యూమినియం వంటి ముడి పదార్థాలపై అధిక సుంకాలు వోల్వో వంటి సంస్థలకు తయారీ ఖర్చులను పెంచాయి. అదనంగా, సరుకు రవాణా రంగంలో డిమాండ్ తగ్గడం, ఆర్థిక అనిశ్చితి, సంభావ్య నియంత్రణ మార్పులు కంపెనీలను కఠిన నిర్ణయాలు తీసుకునేలా ఒత్తిడి చేస్తున్నాయి. వోల్వో గ్రూప్ ప్రతినిధి ఒకరు, 'ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉత్పత్తిని సర్దుబాటు చేయడం, దీర్ఘకాల పోటీతత్వాన్ని కాపాడుకోవడం కోసం ఈ చర్యలు అవసరం' అని వెల్లడించారు.అమెరికా ట్రక్కింగ్ పరిశ్రమఇటీవలి సంవత్సరాల్లో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఫ్రైట్ రేట్లలో అస్థిరత, డిమాండ్ తగ్గుదల, సుంకాలతో పెరిగిన ఖర్చులు ఈ రంగంలోని సంస్థలను ఒత్తిడిలోకి నెట్టాయి. వోల్వో వంటి కంపెనీలు, ఉత్తర అమెరికాలో సుమారు 20 వేల మంది కార్మికులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. కానీ మార్కెట్ బలహీనత వల్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిశ్రమ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సుంకాలు దీర్ఘకాలంలో ఆటోమోటివ్ రంగంలో ఆవిష్కరణలను, పెట్టుబడులను కూడా ప్రభావితం చేయవచ్చు.వోల్వో గ్రూప్ ఉద్యోగ కోతలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇంకా వెల్లడించనప్పటికీ, ప్రభావిత కార్మికులకు సెవరెన్స్ ప్యాకేజీలు, ఇతర ఆర్థిక సహాయం అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

కంపెనీ ఈ కఠిన నిర్ణయాన్ని కార్మికులపై ప్రభావాన్ని తగ్గించే విధంగా అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. అయినప్పటికీ, ఈ తొలగింపులు స్థానిక ఆర్థిక వ్యవస్థలపై, ముఖ్యంగా పెన్సిల్వేనియా, వర్జీనియా, మరియు మేరీల్యాండ్‌లోని సమాజాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ట్రంప్ సుంకాలు కేవలం వోల్వో గ్రూప్‌ను మాత్రమే కాకుండా, ఇతర అంతర్జాతీయ సంస్థలను కూడా ఒత్తిడిలోకి నెట్టాయి. ఈ సుంకాలు ప్రపంచ వాణిజ్యంలో అస్థిరతను పెంచడంతో పాటు, సరఫరా గొలుసులను దెబ్బతీశాయి. ఈ పరిస్థితి కొనసాగితే, ఇతర తయారీ సంస్థలు కూడా ఉత్పత్తి తగ్గింపు లేదా ఉద్యోగ కోతల వంటి చర్యలకు పాల్పడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు



# ఆస్కార్ నిబంధనల్లో మార్పులు ఎఐ చిత్రాలకుకూడా అవార్డుల్లో చోటు

సరికొత్త నిబంధనలతో వచ్చేయేడు ఆస్కార్ వేడుక జరగనుంది. చిత్రాల ఎంపికలోనూ మార్పులు, చేర్పులు చోటుచేసుకోబుతున్నాయి. సినీ పరిశ్రమ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక వివరాలు తాజాగా అకాడమీ వెల్లడించింది. 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనున్నట్లు తెలిపింది, అలాగే ఈసారి కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టింది. ఆస్కార్ కోసం పోటీ పడనున్న చిత్రాల జాబితాను 2026 జనవరి 22న ప్రకటించనున్నట్లు- అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెల్లడించింది. కొన్ని కేటగిరీల్లో ఓటింగ్ విధానంలో మార్పులు చేసినట్లు తెలిపింది. నామినేట్ చేసిన ప్రతి చిత్రాన్ని అకాడమీ సభ్యులు కచ్చితంగా వీక్షించాలని పేర్కొంది. అలాగే అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కేటగిరీని ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ కేటగిరీకి రెండు దశల్లో ఓటింగ్ ప్రక్రియ ఉండనున్నట్లు వెల్లడించింది. ఫైనల్ ఓటింగ్ ముందు కాస్టింగ్ డైరెక్టర్లకు కొన్ని రౌండ్ల టెస్టింగ్ ఉంటుందని వెల్లడించింది.

చిత్ర పరిశ్రమలో పెరుగుతోన్న టెక్నాలజీని దృష్టిలోపెట్టుకున్న అకాడమీ.. ఈసారి ఏఐ ఉపయోగించి తీసిన చిత్రాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు వెల్లడించింది. అయితే ఇది ఇతర చిత్రాలపై ప్రభావం చూపదని పేర్కొంది. ఏఐ చిత్రాల కంటే మామూలు వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటు-ందని అకాడమీ తెలిపింది. మానవ మేధస్సుకే తొలిప్రాధాన్యం ఉంటు-ందని వెల్లడించింది. లాస్ ఏంజెలెస్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ 98వ ఆస్కార్ వేడుక జరగనుంది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు విడుదలైన చిత్రాలు పోటీ-పడనున్నాయి. అయితే మ్యూజిక్ కేటగిరీలో మాత్రం తుది గడువు 2025 అక్టోబర్ 15గా నిర్ణయించింది.



# ఎన్టీఆర్, ప్రశాంత్ నీత్ మూవీ డైరెక్టర్‌గా బాగానే డిమాండ్ చేస్తున్న నీల్

దేవర' లాంటి ఒక బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్.. ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఓసినిమా తెరకెక్కుతన్న విషయం తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. ఇక ఎన్టీఆర్ లేకుండానే ప్రశాంత్ నీల్ రామోజీ ఫిల్మ్ సిటీలో ఒక షెడ్యూల్ పూర్తి చేశాడు. ఇప్పుడు తదుపరి షెడ్యూల్‌లో జూనియర్ ఎన్టీఆర్ కూడా జాయిన్ అయ్యాడు. ప్రస్తుతం మంగళూరులో ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ జరుగుతోంది. సినిమాకు అత్యంత కీలకమైన ఈ షెడ్యూల్‌లో ఒక యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేయబోతున్నారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ సినిమాకు ఎన్టీఆర్‌తో పాటు- ప్రశాంత్ నీల్ కూడా భారీ ఎత్తున రెమ్యూనరేషన్ అందుకోబోతున్నారు. హోంబాలే బ్యానర్ నుంచి బయటకు వచ్చి ప్రశాంత్ నీల్ చేస్తున్న మొదటి సినిమా కావడంతో కాస్త గట్టిగానే రెమ్యూనరేషన్ డిమాండ్ చేశాడని టాక్. దానికి మైత్రి మూవీ మేకర్స్ కూడా ఒప్పుకుంది. ఒక పక్క మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తుండగా, హీరో తరఫున ఎన్టీఆర్ ఆర్ట్స్ కూడా సహ-నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తుంది. సరిగ్గా ఇదే సమయంలో ఒక టాప్ బాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ అయిన టీసిరీస్ కూడా ఈ ప్రాజెక్టులో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చింది. బాలీవుడ్ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం మేరకు, ఈ సినిమాలో టీసిరీస్ సంస్థ పెట్టుబడులు పెట్టినందుకు గానూ, నాన్-థియేట్రికల్ రైట్స్ దక్కించుకో బోతున్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాజెక్టుల నుంచి మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు- టీసిరీస్ కలిసి పనిచేస్తుంది. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాలో వైల్డ్ కార్డ్ ఎంట్రీ- ఇచ్చినట్లు- తెలుస్తోంది.



## రావుబహద్దూర్‌గా వస్తోన్న సత్యదేవ్

యంగ్ హీరో సత్యదేవ్ గురించి పరిచయం అక్కర్లేదు. క్యారెక్టర్ అర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చి ప్రజంట్ హీరోగా మంచి మంచి కథలు ఎంచుకుంటున్నారు సత్యదేవ్. 'బ్రోచేవారెవరురా', 'ఇస్మార్ట్ శంకర్' , 'సరిలేరు నీకెవ్వరు' వంటి బ్లాక్ బస్టర్ మూవీస్‌తో గుర్తింపు పొంది.. తర్వాత 'బ్లఫ్ మాస్టర్' మూవీ తో హీరోగా మారిన సత్యదేవ్ 'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య', మూవీ లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేసి ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. తర్వాత 'గుర్తుందా శీతాకాలం', 'తిమ్మరుసు', 'గాడ్సే' వంటి మూవీస్ లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. చివరగా 'జీబ్రా' మూవీతో అలరించిన సత్య ప్రజంట్ మరో ప్రాజెక్ట్ తో రాబోతున్నాడు. కేరాఫ్ కంచరపాలెం', 'ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాతో ఆకట్టుకొన్న దర్శకుడు వెంకటేష్ మహాతో మూవీ చేస్తున్నాడు ఈ యంగ్ హీరో. అయితే తాజాగా మూవీ టీం ఈ ప్రాజెక్ట్‌కి 'రావు బహదూర్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. అయితే ఈ మూవీలో సత్యదేవ్ గెటప్, క్యారెక్టరైజేషన్ మునుపెన్నడు చూడని విధ్ధంగా విచిత్రంగా ఉంటుందని తెలుస్తోంది. దాదాపు రూ.25 కోట్లతో ఈ సినిమా రూపొందిస్తున్నారు. సత్యదేవ్‌పై ఇంత పెట్టుబడి పెట్టడం అంటే చిన్న విషయం కాదు. కథని నమ్మి నిర్మాతలు చేస్తున్న రిస్క్ అనుకోవాలి. సత్యదేవ్ టాలెంటెడ్ యాక్టర్ ఇందులో అనుమానం లేదు. తనకో కమర్షియల్ హిట్ అవసరం.. అందుకే నిర్మాత రిస్క్ చేస్తున్నట్లు-న్నారు.




# మోహన్‌లాల్ తుడరుమ్..తెలుగు ట్రైలర్ విడుదల

ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో విజయం అందుకున్న మలయాళ స్టార్ మోహన్ లాల్ మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్' ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం మలయాళంతో పాటు- తెలుగులో ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మోహన్ లాల్ ఇందులో టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుండగా.. అతడి కారు అనుకోకుండా ఒక సమస్యలో ఇరుక్కుంటుంది. అయితే ఆ సమస్య ఏంటి.. ఆ కారుని వదిలిపెట్టి మోహన్‌లాల్ ఒక్కక్షణం ఎందుకు ఉండలేదు అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. క్రైమ్ కామెడీగా ఈ చిత్రం రాబోతుంది.




# ప్రభాస్‌కు తల్లి కావాలనుంది

## అలనాటినటి జరీనావాహబ్ కోరిక



బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా మారిన ప్రభాస్ ఆ తర్వాత సలార్, కల్కి వంటి సూపర్ హిట్ చిత్రాలతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ది రాజా సాబ్ అనే చిత్రం చేస్తున్నారు. ఈ మూవీలో సీనియర్ నటి జరీనా వహాబ్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జరీనా.. ప్రభాస్ పనితీరు, ఆయన నడవడికపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ ఎంతో మంచి వ్యక్తి అని, సెట్ లో అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడంటూ చెప్పుకొచ్చింది. అంతేకాక వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలనే కోరిక నాకు ఉందని తెలియజేసింది. జరీనా వహాబ్ కు ప్రస్తుతం సూరజ్ పంచోలి అనే కుమారుడు ఉన్నాడు. అతను కూడా బాలీవుడ్ నటుడు. అయితే తనకు మరో జన్మ ఉంటే మాత్రం ఆ జన్మలో సూరజ్ తో పాటు ప్రభాస్ కూడా కొడుకుగా కావాలని ఆమె కోరుకుంటుంది. ప్రభాస్ చాలా అందమైన వ్యక్తి మాత్రమే కాదు ఆయన మనసు వెన్న అంటూ కూడా జరీనా చెప్పడం విశేషం. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ది రాజా సాబ్ చిత్రంలో ప్రభాస్ జరీనా తల్లి కొడుకులుగా కనిపిస్తారు. ఇక ఇదిలా ఉంటే సెట్‌లో ప్రభాస్ ఎలా ఉంటాడో తెలియజేస్తూ జరీనా ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయిన కూడా, షూటింగ్ చేసే సన్నివేశం లేనప్పుడు కూడా ప్రభాస్ సెట్‌లో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతాడని జరీనా వహాబ్ తెలిపింది. విరామ సమయంలో కూడా ప్రభాస్ వానిటీ-వ్యాన్ వద్దకు వెళ్లరని, సెట్ లోనే చుట్టూ తిరుగుతూ తోటి నటు-లతో సరదాగా ఉంటారని చెప్పుకొచ్చింది జరీనా. ఇక సెట్‌లో అందరిని డార్లింగ్ అని పిలుస్తూ, ఎవరి-కై-న ఆకలిగా ఉంటే వెంటనే ఇంటి నుండి ఫుడ్ తెప్పించి స్వయంగా ఆయనే వడ్డిస్తారని కూడా తెలియజేసింది. ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని కూడా జరీనా పేర్కొంది. ఇక మారుతి దర్శకత్వం వహించిన 'ది రాజా సాబ్'లో ప్రభాస్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. ఈ చిత్రం మే నెలలో విడుదల కానుంది.

# సందర్భ శుద్ధి లేని కమల్ వ్యాఖ్యలు

ఎంత పెద్ద నటీనటులు అయినా సరే మాట్లాడే ముందు కాస్త ముందు వెనక చూసుకోవాలి లేదంటే అనూహ్యంగా వివాదాల బారిన పడటం తప్పదు. తాజాగా తమిళ స్టార్ హీరో కమల్ హాసన్ ఇలాగే త్రిషతో మాట్లాడి ఇప్పుడు ఇబ్బందుల పాలయ్యాడు. అసలు విషయం ఏమిటంటే మణిరత్నం డైరెక్ట్ చేసిన 'తగ్ లైఫ్' సినిమా రిలీజ్‌కి రెడీ అవుతోంది. ఈ సినిమాలో కమల్ హాసన్, త్రిషతో పాటు-శింబూ కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమాకి సంబంధించిన ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. సినిమా జూన్‌లోనే రిలీజ్‌కి రెడీ అవుతూ ఉండడంతో ఇప్పటికే ఒక సాంగ్ లాంచ్ చేశారు. తమిళంలో ప్రమోషనల్ ఇంట ర్వ్యూలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒకరు త్రిష ఫేవరెట్ ఫుడ్ గురించి అడిగారు. దానికి ఆమె బాయిల్డ్ బనానా అని చెబుతూ.. దానిని తమిళంలో ఏదో అంటారు, అది నోరు తిరగడం లేదంటూ చెప్పుకొచ్చింది. దానికి వెంటనే కమల్ హాసన్ కల్పించుకొని, పేరెంటో తెలియదు కానీ నోట్లో పెట్టుకోవడం మాత్రం ఇష్టం అంటూ కామెంట్ చేశాడు. అంతేకాకుండా వెంటనే చేత్తో ఆమె తొడ మీద చరిచాడు. ఆ వీడియో చూస్తే మాత్రం కమల్ హాసన్ డబుల్ మీనింగ్‌తోనే మాట్లాడాడేమో అనే ఫీలింగ్ కలుగుతుంది. ఆయనకు అలాంటి ఉద్దేశం లేకపోయినా, త్రిష వంక చూస్తూ ఆ మాటలు మాట్లాడడం, వెంటనే తొడ మీద చరచడం వంటివి దాన్ని తప్పు దోవ పట్టిస్తున్నాయని చెప్పాలి.



# విజయశాంతి గారికి ఫుల్ ఫీవర్.. అయినా బురదగుంట సీన్ చేశారన్న డైరెక్టర్!



క్రితం వారం విడుదలైన 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమాకి పాజిటివ్ టాక్ వచ్చింది. ఈ సినిమాలో విజయశాంతి... కల్యాణ్ రామ్ తల్లీకొడుకులుగా నటించారు. ఈ సినిమాకి దర్శకత్వం వహించిన ప్రదీప్ చిలుకూరి మంచి మార్కులు కొట్టేశాడు. తాజాగా 'సుమన్ టీవీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ సినిమా గురించిన అనేక విషయాలను పంచుకున్నారు."ఈ కథను రాసుకుంటున్నప్పుడే వైజయంతి పాత్రకి విజయశాంతి గారిని అనుకుని రాసుకోవడం జరిగింది. ఒకవేళ ఆమె చేయనంటే ఈ కథను పక్కన పెట్టేయాలని అనుకున్నాం. అదే విషయాన్ని విజయశాంతి గారితో చెప్పాము. తనని ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేయొద్దని ఆమె అనేవారు. సెట్లో విజయశాంతి - కల్యాణ్ రామ్ లను చూస్తే, తల్లీ కొడుకుల మాదిరిగానే అనిపించేవారు. ఆ పాత్రలను గురించి వారు చర్చించుకోవడమే అందుకు కారణమనుకోవచ్చు" అని అన్నారు. "విజయశాంతిగారు డూప్ వద్దన్నారు.. ఫైట్స్ ఆమెనే చేశారు. ఫారెస్టులో కాల్పుల సమయంలో బురదగుంటలో ఆమె పడిపోయే సీన్ ఉంది. ఆమెనే దొర్లుతూ వెళ్లి బురదగుంటలో పడ్డారు. ఆ బురదగుంటలో తడుస్తూ షాట్ పూర్తయ్యేవరకూ అలాగే ఉన్నారు. ఆ షాట్ ను పూర్తి చేయడానికి రెండు గంటలపైన పట్టింది. ఆమెకి మూడు రోజుల నుంచి ఫీవర్ అనే విషయం అప్పుడు చెప్పారు. అందుకే ఆమె లేడీ సూపర్ స్టార్ అయ్యేరనే విషయం అప్పుడు అర్థమైంది నాకు" అని వివరించారు.

# సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ అరెస్ట్





**అమరావతి,ఏప్రిల్22( వెలుతురు):**

ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులను మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఆంజనేయులు పనిచేశారు. ప్రస్తుతం ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారు. ముంబై నటి జత్వాని కేసులో ఆంజనేయులు నిందితుడిగా ఉన్నారు. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుపై థర్డ్ డిగ్రీ కేసులో కూడా ఆంజనేయులు నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. నేటి వరకు బెయిల్‌కు కూడా ఆంజనేయులు న్యాయస్థానంలో పిటీషన్ వేయలేదు. ఆంజనేయులను విజయవాడకు ఏపీ పోలీసులు తీసుకురానున్నారు. జగన్ ప్రభుత్వంలో నటి జత్వానీపై వైసీపీ నేత విద్యాసాగర్ ఆమెను తీవ్ర వేధింపులకు గురిచేశాడు. ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముంబై వెళ్లి జత్వానీతో సహా ఆమె కుటుంబాన్ని అరెస్ట్ చేసిన సంఘటన ఆ సమయంలో చర్చనీయాంశంగా మారింది. ఓ ప్రముఖ వ్యాపారవేత్తపై జత్వాని కేసు వేయడంతోనే పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఈ కేసును వాపస్ తీసుకోవాలని జత్వానీపై తీవ్ర ఒత్తిడికి గురిచేశారు. ఈ విషయంలో పీఎస్ఆర్ ఆంజనేయులు, సీపీ కాంతిరాణాటాటా, విశాల్ గున్నిల పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ కేసును సీరియస్‌గా విచారణ చేపట్టింది.

## కార్పోరేట్ కాలేజీల ప్రకటనల్లో స్టార్లు

- అల్లు అర్జున్, శ్రీలీలలపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

**విజయవాడ,ఏప్రిల్22( వెలుతురు):**

ఇటీవల ఐఐటి ,జేఈఈ ఫలితాలు వచ్చాయి. ఈ సందర్భంగా కార్పొరేట్ కాలేజీలు స్టార్స్ తో ప్రకటనలను గుప్పించడంపై వామపక్ష విద్యార్థి విభాగం ఎ.ఐ.ఎస్.ఎఫ్. మండిపడింది. అయ్యింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ హీరోయిన్ శ్రీలీలపై ఫైర్ అయ్యింది. ఎందుకంటే వీరిద్దరూ కార్పొరేట్ కాలేజీలకు బ్రాండ్ అంబాసిడర్స్ వ్యవహరిస్తున్నారు. అయితే... వారు ఏ కాలేజీలను ప్రమోట్ చేస్తున్నారో... ఆ యా విద్యాసంస్థలు తప్పుడు ప్రకటనలు చేస్తున్నాయని ఎ.ఐ.ఎస్.ఎఫ్. ఆరోపించింది. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన నటీనటులపై కేసులు పెట్టినట్టుగానే వీరిపైన కూడా క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేసింది. కాలేజీలు, వాటి యాజమాన్యం చేసే దారుణాలను పట్టించుకోకుండా కేవలం కోట్ల పారితోషికానికి ఆశపడి ఇలాంటి ప్రకటనలు చేయడం తగదని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ విజయవాడ సిటీ కౌన్సిల్ తెలిపింది. సహజంగా స్టార్స్ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రమోట్ చేస్తే... అక్కడ విద్యా, వసతి సౌకర్యాలు బాగుంటాయని విద్యార్థులు భావిస్తారని, కానీ కాలేజీలో చేరిన విద్యార్థుల జీవితాలతో ఆ యా సంస్థలు ఆడుకుంటున్నాయని వాపోయింది. వీరు నటించే యాడ్స్ కారణంగా విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అల్లు అర్జున్, శ్రీలీలపై చర్యలు తీసుకోవాలని ఎ.ఐ.ఎస్.ఎఫ్. డిమాండ్ చేసింది. కార్పొరేట్ కాలేజీలు ప్రభుత్వ నిబంధనలకు నీళ్ళు వదిలి, లక్షలు ఆర్జించడమే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, లక్షలాది మంది విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారి నిర్వహిస్తున్న హాస్టల్స్ లో కనీస వసతులు కూడా ఉండకపోవడంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఎ.ఐ.ఎస్.ఎఫ్. పేర్కొంది. ఇలాంటి కార్పొరేట్ కళాశాల అకృత్యాలను వాటి బ్రాండ్ అంబాసిడర్స్ గా వ్యవహరించే నటీనటులు గమనించాలని, చాలా కాలేజీలు ఎక్కడో నార్త్ లో వచ్చిన ర్యాంకులను తమ విద్యా సంస్థలకు వచ్చినట్టుగా చూపిస్తున్నారని, వీటి నిజానిజాల నిగ్గు తేల్చాల్సి ఉందని వారు డిమాండ్ చేశారు.

## శిక్షణ విమానం కుప్పకూలి పైలట్ మృతి




**గాంధీనగర్,ఏప్రిల్22( వెలుతురు):**

ఓ శిక్షణా విమానం కుప్పకూలడంతో అందులో ఉన్న ట్రైనీ పైలట్ మృతి చెందాడు. ఈ ఘటన గుజరాత్‌లోని అమ్రేలీ జిల్లాలో జరిగింది. అమ్రేలి పట్టణంలోని గిరియా రోడ్ ప్రాంతంలోని నివాస ప్రాంతంలో మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో విమానం కూలిపోయిందని అమ్రేలి పోలీసు సూపరింటెండెంట్ సంజయ్ ఖరత్ అన్నారు. అధికారుల వివరాల ప్రకారం.. అమ్రేలి విమానాశ్రయం నుండి బయలుదేరిందన ఓ ప్రైవేటు- సంస్థకు చెందిన శిక్షణ విమానం కాసేపటికే కూలిపోయింది. శాస్త్రి నగర్ ప్రాంతం సమీపంలో కూలిపోయిన విమానంలో మంటలు చెలరేగి దగ్ధమైంది. దీంతో అందులో ఉన్న ట్రైనీ పైలట్ చనిపోయాడు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని ఎస్పీ తెలిపారు.

## సిఐని బెదిరించిన బోరుగడ్డ అనిల్ కేసు

- విచారణను 30కి వాయిదా వేసిన అనంత కోర్టు

**అనంతపురం,ఏప్రిల్22( వెలుతురు):**

సీఐని బెదిరించారన్న కేసులో రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌ను అనంతపురం జిల్లా జైలులోనే ఉంచాలని మొబైల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. చర్చి భూమికి సంబంధించిన కేసులో అప్పటి మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ మురళీ కృష్ణను బెదిరించారనే ఆరోపణతో బోరుగడ్డ అనిల్‌పై గతంలో కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి మంగళవారం వాయిదా ఉండటంతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉంటున్న అనిల్‌ని పోలీసులు పీటీ వారెంట్‌పై అనంతపురం తీసుకొచ్చారు. ఈ కేసుపై విచారణ చేపట్టిన మొబైల్ కోర్టు న్యాయమూర్తి.. విచారణను ఏప్రిల్ 30కి వాయిదా వేశారు. తదుపరి వాయిదా దగ్గర్లోనే ఉండటంతో రాజమహేంద్రవరం జైలుకు కాకుండా అనంతపురం జిల్లా జైలులోనే అనిల్‌ను ఉంచాలని న్యాయమూర్తి ఆదేశించారు.

# తప్పుచేసిన వారిపై చట్టప్రకారమే విచారణ

- సాక్ష్యాధారాలు లేకుండా కేసులు పెట్టడం లేదు
- టిడిపిపై కేసులు పెట్టేందుకు సిఐడి దుర్వినియోగం
- పిఎస్ఆర్ అరెస్ట్పై హోంమంత్రి అనిత




**విజయవాడ,ఏప్రిల్22( వెలుతురు):**

తప్పు చేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తమ ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకు వెళ్లట్లేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా.. గత జగన్ ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే చర్యలు తీసుకుంటు-న్నామని హోంమంత్రి అనిత చెప్పారు. తెదేపా హయాంలో ఏ అధికారీ ఇబ్బంది పడలేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తప్పుడు పనులు చేయడం వల్లే అధికారులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. మేం చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నాం. అప్పుడు మాపై కేసులు నమోదయ్యాయి. మా వల్ల ఏ అధికారీ ఇబ్బంది పడిన పరిస్థితి లేదు. గత వైకాపా పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు. మా పార్టీ నేతలందరిపైనా తప్పుడు కేసులు పెట్టారు. తెదేపా కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. మహిళలు అని చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. తెదేపా నాయకులను వేధించడానికి సీఐడీని వినియోగించిన వ్యక్తి జగన్. కూటమి ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా, గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే వెళ్తున్నాం. వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ ఆత్మవిమర్శ చేసుకోవాలని అనిత అన్నారు. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మి లాంటి అధికారులు జైలుకు కూడా వెళ్లారని అనిత అన్నారు. జగన్ 4 గోడల మధ్య కాకుండా ప్రజల్లోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే, ప్రజలే సరైన సమాధానం చెప్తారన్నారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నా ఏనాడూ టీడీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు ఇబ్బంది పడలేదని అన్నారు. అక్రమ కేసులతో నాయకులు బలయ్యారే కానీ తమ వల్ల అధికారుల అరెస్టు జరగలేదని తేల్చిచెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం తప్పుచేయలేదనటానికి ఇదే నిదర్శనమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో శభాష్ అనిపించుకోవటానికి ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తించిన అధికారులు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇలాంటి వారంతా న్యాయస్థానాన్ని ఎదుర్కోవాల్సిందేనని ఏపీ హోంమంత్రి అనిత వెల్లడించారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకే డోర్ డెలివరీ హత్య కేసు పునర్ విచారణ జరుగుతోందని అనిత తెలిపారు.

### వడదెబ్బ మృతులకు4 లక్షల పరిహారం

వడ దెబ్బతో మృతి చెందినవారి కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్టుహోంశాఖ మంత్రి వంగలపూడి అనిత... తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు.. వడగాల్పులు, రాబోయే వర్షాకాలానికి సంసిద్ధతపై చర్చించారు.. ఈ సమీక్షలో హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి

## వడదెబ్బ మృతులకు4 లక్షల పరిహారం

### విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

### విపత్తు నిర్వహణ సమీక్షలో మంత్రి అనిత

అనిత.. వాతావరణ మార్పులకు తగ్గట్లు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని తెలిపారు.. ప్రణాళికతో సమయం నిర్దేశిరచుకుని ముందుకెళ్లాలి.. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడగాల్పులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.. గతేడాది నంద్యాలలోని గోస్పాడులో అత్యధికంగా 47.7డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది.. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి.. 2025 ఏప్రిల్‌లో పల్నాడు జిల్లా నరసరావుపేటలో 43.7 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయ్యిందని తెలిపారు.. 2014, 15, 16 సంవత్సరాల్లో అత్యధికంగా 49.1, 50.3, 48.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యిందన్నారు. ఇక, తాగునీటి అవసరాలపై హోంమంత్రి అనిత ఆరా తీశారు.. పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉన్నట్లు- సీడీఎంఏ డైరెక్టర్ సంపత్ వెల్లడించారు.. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళుతున్నట్లు తెలిపారు సీడీఎంఏ డైరెక్టర సంపత్.. రాబోయే రోజుల్లో వడగాల్పులకు గల అవకాశాలపై హోంమంత్రి ఆరా తీయగా.. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వ చేసినట్లు- తెలిపిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు.. 92 మండలాలను ముందస్తుగా గుర్తించి ఆ ప్రాంత ప్రజలకు నీటి కష్టాలు లేకుండా ఏర్పాట్లు- చేసినట్లు- వెల్లడించారు.. పాఠశాలల్లో నీటితో పాటు-, ఎన్జీవో, విరాళాల ద్వారా మజ్జిగ పంపిణీ చేయాలని స్పష్టం చేశారు.. వడగాల్పుల ద్వారా వడదెబ్బ బారిన పడిన వారి చికిత్స కోసం 5,145 పడకలను, 768 అంబులెన్సులు, సిద్ధం చేయడమే కాకుండా వైద్యులకు తగు శిక్షణనిచ్చి అప్రమత్తంగా ఉంచినట్లు- పేర్కొన్నారు వైద్యశాఖ అధికారి.. వడదెబ్బ మరణాలు లేకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి అనిత.. ఎండలు, వడగాల్పులపై అవగాహన పెంచాలన్న విపత్తు నిర్వహణ శాఖ మంత్రి.. సచివాలయం, వార్డు సచివాలయం, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను అప్రమత్తం చేసినట్లు- విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్.. రాష్ట్రవ్యాప్తంగా 20 నగరాలలో వడగాల్పుల అప్రమత్తత దిశగా యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు.. ఇక, వడాల్పులతో మృతి చెందిన వారికి రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించినట్టు వెల్లడించారు.

# ఓలా ఊబర్‌లను నిషేధించాలి

- సామాన్య కార్మికుల పొట్టకొడుతున్న సంస్థలు
- విజయవాడలో ఆటోవాలాల భారీ నిరసన ప్రదర్శన




**విజయవాడ,ఏప్రిల్22( వెలుతురు):**

ఓలా, ఉబర్, రాపిడో తదితర బడా కంపెనీల మోసపూరిత చర్యలపై ఆటో కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కార్మికుల గొంతు కోస్తూ బడా సంస్థలకు మద్దతు తెలపటం పట్ల విజయవాడలో భారీ నిరసన తెలిపారు. మంగళవారం విజయవాడ బిఆర్టిఎస్ రోడ్ లో సిఐటియు అనుబంధ సంస్థ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు భారీ ఆందోళన, ర్యాలీ చేపట్టారు. వందలాది ఆటోలను నిలిపివేసి నిరసన తెలిపారు. భాను నగర్ నుండి ఫుడ్ జంక్షన్ వరకు ప్రదర్శన జరిపారు. అనంతరం ఫుడ్ జంక్షన్ వద్ద సభ నిర్వహించారు. ఈ ఆందోళనలో సిఐటియు, యూనియన్ గౌరవాధ్యక్షులు డి. కాశీనాథ్, కార్యదర్శి కార్యదర్శి కే. దుర్గారావు తదితరులు మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు ఆటో కార్మికుల ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బాబురావు, కాశీనాథ్, దుర్గారావు మాట్లాడుతూ... ఓలా, ఉబర్, రాపిడో తదితర బడా సంస్థలు యాప్ ల పేరుతో ఒకవైపున ప్రయాణికులను, మరోవైపున ఆటో కార్మికులను దోచుకుంటున్నాయన్నారు. పెట్రోలు, డీజిల్, సిఎన్జి గ్యాస్ రేట్లు-, ఇన్సూరెన్స్ ఇతర ఖర్చులు, భారీ పెనాల్టీలు పెరిగిపోయాయని, ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బడా సంస్థలు పోటీ- పడుతూ ప్రయాణికులను ఆకర్షించడానికి మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎ÷-లాట్ ఫారం ఫీజు, కమీషన్ల పేరుతో ఆటో కార్మికుల శ్రమను దోచుకుంటు-న్నాయని, ఇష్టారాజ్యంగా కార్మికుల ఆదాయంలో కోత పెడుతున్నాయని తెలిపారు. ప్రయాణికులకు రాయితీలు ఇస్తున్నట్లు- మోసపూరిత ప్రకటనలు ఇస్తూ, మార్కెట్ మొత్తాన్ని కబళించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. తొలుత రాయితీలు ఇస్తున్నట్లు కనపడినా, భవిష్యత్తులో అటు- ప్రయాణికులను ఇటు కార్మికులను దోచుకుని బడా కంపెనీలు తమ ఖజానా నింపుకోవడానికి కుట్రలు పన్నుతున్నాయని ధ్వజమెత్తారు. ఎలాంటి చట్టాలు, నిబంధనలు పాటించకుండా ఈ సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా, ప్రభుత్వాలు, వివిధ ప్రభుత్వ శాఖలు ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయన్నారు. పైపెచ్చు బ్యాంకులు, ప్రభుత్వ ఆర్థిక సంస్థలు, ప్రభుత్వాలు ఈ బడా సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయన్నారు. ఆటో కార్మికులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఉపాధి పేరుతో ఈ బడా కంపెనీలతో (రాపిడో) ఒప్పందాలు చేసుకోవటం శోచనీయమన్నారు. ప్రైవేటు కంపెనీలకు లాభాల కోసం ప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకోవడం అధికార దుర్వినియోగం అవుతుందని అన్నారు. తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడా సంస్థల యాప్ లను నిషేధించాలని కోరారు. గతంలో ప్రకటించినట్లు- కేంద్ర ప్రభుత్వం ఉచిత యాప్ ప్రవేశపెట్టాలన్నారు. రవాణా బడా సంస్థల అక్రమ చర్యలను నియంత్రించాలని, ప్రభుత్వం తగు చట్టాలు రూపొందించాలని అన్నారు. ప్రయాణికులకు, కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు. ఆటో, టాక్సీ, బైక్ టాక్సీ తదితర బడా సంస్థల యాప్ ల ద్వారా పనిచేస్తున్న కార్మికులకు ఎటు-వంటి రక్షణ లేదనీ, ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదనీ, వారి శ్రమను దోచుకుంటు-న్నాయని తెలిపారు. మరోవైపు ఈ సంస్థల యాప్ లో లేని ఆటో కార్మికులకు కిరాయిలు లేకుండా చేస్తున్నాయని, దీనితో యాప్ లలో ఉన్న కార్మికులు, లేని కార్మికులు, మరోవైపు ప్రయాణికులు అందరూ దోపిడీకి గురవుతున్నారని వివరించారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఈ యాప్ ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, కార్మికులకు, ప్రయాణికులకు అండగా నిలవాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న బడా సంస్థలను ప్రోత్సహిస్తూ, ఆటో కార్మికులపై భారీ పెనాల్టీలు విధించడం అన్యాయమన్నారు. 100 రూపాయల ఫైన్ స్థానంలో వెయ్యి రూపాయలకు ఫైన్ పెంచడం దుర్మార్గమని మండిపడ్డారు. జీవో నెంబర్ 21 పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆటోలు, మోటార్ సైకిళ్ళు ,ఇతర వాహనాలపై భారీ పెనాల్టీలు విధించటం అన్యాయమని దుమ్మెత్తిపోశారు. ప్రభుత్వం పెనాల్టీ ల పేరుతో కొట్లాది రూపాయలు వసూలు చేసి ఖజానా నింపుకుంటు-న్నదని నిప్పులు చెరిగారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న బడా కంపెనీలకు వత్తాసు ఇస్తూ, ప్రోత్సాహలిస్తున్నారనీ, వారితో ఒప్పందాలు చేసుకుంటు-న్నారని మరోసారి ఆరోపించారు. ఆటో కార్మికులందరికీ వాహన మిత్ర పథకం ద్వారా 10 వేల రూ.. కాకుండా 15 వేలకు సంక్షేమం పెంచుతామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, పది నెలలు గడిచినా నోరు మెదపటం లేదని అడిగారు. సంక్షేమ పథకం ద్వారా ఆర్థిక సహాయం చేయకపోగా పెనాల్టీలు, ఇతర రూపాల్లో కార్మికుల నుండే ప్రభుత్వం భారీగా వసూలు చేయటం గర్హనీయమన్నారు. తక్షణమే ఆటో కార్మికులందరికీ హామీ ఇచ్చిన విధంగా 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. 21 నెంబర్ జీవో రద్దు చేయాలనీ, పెనాల్టీలు ఆపాలని డిమాండ్ చేశారు.

## అసోం హైకోర్టుకు బాంబు బెదిరింపు

- ఉత్తిదే అని తేల్చిన పోలీసులు

**గౌహతి,ఏప్రిల్22( వెలుతురు):**

అస్సాం హైకోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. మంగళవారం మధ్యాహ్నం గౌహతి హైకోర్టు ప్రాంగణాన్ని పేల్చివేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్స్ పంపించారు. బెదిరింపులు రావడంతో కోర్టు కార్యకలాలు కొద్ది సమయం పాటు- నిలిచిపోయాయి. రిజిస్ట్రార్ వ్యక్తిగత జీమెయిల్ ఖాతాకు వచ్చిన ఈ ఆందోళనకరమైన ఇమెయిల్ ను వెంటనే భద్రతా సంస్థలకు సమాచారం అందించింది. బెదిరింపు సమాచారం అందిన కొద్దిసేపటికే పోలీసు బృందాలు, బాంబు స్క్వాడ్స్ , స్నిఫర్ డాగ్స్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కోర్టు ప్రాంగణం అంతటా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే అనుమానస్పద పేలుడు పదార్థాలు ఏమీ లభించలేదని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంకుర్ జైన్ తెలిపారు. ఈమెయిల్ లోని విషయాలు, పంపిన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ముందు జాగ్రత్తగా హైకోర్టు లోపల, బయట చుట్టు- పక్కల భద్రత మరింత కట్టు-దిట్టం చేశారు. ఈ ఏడాదిలో గౌహతిలో ఇది రెండో బాంబు బెదిరింపు ఘటన. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలో పలుచోట్లు- పేలుడు పదార్థాలు ఉన్నాయని ఫేక్ బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంతరాయం కలిగింది. ఆ బెదిరింపు కూడా తరువాత ఫేక్ అని తేలింది.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com